

# జగనాసుర వధ

## ఎందుకు?

రాష్ట్ర పాలన సవ్యంగా సాగాలంటే.. చట్టాలు చేసే రాజకీయం ఎంత ముఖ్యమో, చట్టాలను అమలు చేసే యంత్రాంగమూ అతే ముఖ్యం. కాని, ఏపీలో కీలకమైన కార్యనిర్వాహక యంత్రాంగానికి కనీస గౌరవం లేదు. ఉద్యోగులకు స్వేచ్ఛలేదు. గత ఐదేళ్లలో ఏ ఒక్కరికీ న్యాయం జరగలేదు. జగన్ రాక్షస పాలనలో ఐదేళ్లుగా ఉద్యోగవర్గాలు నరకం చవిచూశాయి. పాలకుడి హామీలు అటకెక్కాయి. చట్టబద్ధంగా సంక్రమించిన హక్కులు ఆవిరయ్యాయి. సీపీఎస్‌పైనా ఉద్యోగులను జగన్ సర్కారు దగా చేసింది. ఫిట్‌మెంట్ ఇవ్వక యాతన పెట్టింది. ఇదిగో అదిగో అంటూ డీఏలను ఎగ్గొట్టింది. పైగా రివర్స్ పీఆర్సీతో ఉద్యోగుల బెనిఫిట్లకు కోత పెట్టింది జగన్ సర్కారు. ఈ ఐదేళ్లలో ఉద్యోగులకు ఏనెలా 1న జీతాలు పడలేదు. పెన్షనర్లకు 1న పింఛను అందలేదు. ఉద్యోగులకు చెల్లించాల్సిన రూ.25 వేల కోట్ల బకాయిలు చెల్లించలేదు. చివరకు పాఠాలు చెప్పాల్సిన టీచర్లు మద్యం షాపుల వద్ద కాపలా కాయాల్సిన దుస్థితి. ఇన్ని దౌర్భాగ్యాలకు కారణం.. జగన్! రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు స్వేచ్ఛగా పని చేయాలన్నా.. 'నేను ప్రభుత్వోద్యోగిని' అని ధైర్యంగా చెప్పుకునే రోజు రావాలన్నా.. ఆత్మగౌరవంతో బతికే పరిస్థితి కావాలన్నా.. జగనాసుర వధ అనివార్యం. దీనికి ముహూర్తం మే 13.

**ఇక మిగిలింది 4 రోజులే!**





# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

## ఒకేరోజు ఐదు సభలు

- నేడు చంద్రబాబు సుడిగాలి ప్రచారం
- ఉండి, ఏలూరు, గన్నవరం, మాచర్ల, ఒంగోలు

అమరావతి (చైతన్యరథం): ఎన్నికల ప్రచారం ముగింపు దశకు చేరుకోగా టీడీపీ అధినేత చంద్రబాబు ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. శుక్రవారం ఒక్కరోజే ఐదు ప్రజా గళం సభల్లో పాల్గొనున్నారు. ఉండి, ఏలూరు, గన్నవరం,మాచర్ల, ఒంగోలు నియోజకవర్గాల్లో ఆయన సుడిగాలి ప్రచారం నిర్వహించనున్నారు. చిత్తూరు జిల్లా పలమనేరులో మార్చి 27న ప్రజాగళం పేరుతో చంద్రబాబు ఎన్నికల ప్రచారం మొదలు పెట్టారు. గురువారంతో చంద్రబాబు చేపట్టిన ప్రజాగళం సభలు 82 పూర్తి చేసుకున్నాయి. ఇక ప్రచారానికి చివరి రోజైన శనివారం చంద్రబాబు మూడు సభల్లో పాల్గొంటారు.

శుక్రవారం ఉదయం 10.15 నుంచి 11 వరకు పశ్చిమగోదావరి జిల్లా ఉండి టౌన్ సెంటర్‌లో, మధ్యాహ్నం 12 నుంచి ఒంటిగంట వరకు ఏలూరు కొత్తపేటలోని 12 పంపుల సెంటర్‌లో, 2 గంటల నుంచి 3 గంటల వరకు కృష్ణాజిల్లా గన్నవరం జంక్షన్‌లో, సాయంత్రం 4.20 నుంచి 5.20 వరకు పల్నాడు జిల్లా మాచర్లలోని వెంకటేశ్వరా థియేటర్ సెంటర్‌లో, 6.30 నుంచి రాత్రి 7.30 వరకు ఒంగోలులోని కర్నూలు రోడ్డులో ఎన్టీఆర్ విగ్రహం వద్ద జరిగే ప్రజాగళం సభల్లో చంద్రబాబు పాల్గొంటారు.

## బదిలీ బూమరాంగ్!

- పోలింగ్ ముందురోజు నగదు బదిలీ.. కోడ్ ఉల్లంఘనే
- బదిలీలో నెలల తరబడిన అలస్యంపై సూటి ప్రశ్నలు
- బటన్ నొక్కగానే లబ్దిదారులకు డబ్బెందుకు చేరలేదు?
- 5 నెలల ఆలస్యానికి రేపటిలోగా కారణం చెప్పండి
- సీఎస్‌కు ఎన్నికల సంఘం ఘాటు లేఖ
- ఈసీ బ్రేకుతో కుడితిలో పడిన ఎలుకలా వైసీపీ

### 13లోపు నగదు బదిలీ చేయవద్దంటూ ఈసీ ఆదేశం



జనం డబ్బుతో జనం ఓట్లు కొనేందుకు జగన్ పన్నిన పన్నాగం -ఈసీ ఆదేశాలతో బట్టబయలైంది. గత జనవరి, మార్చి నెలల్లో వివిధ పథకాలకు సంబంధించి లబ్దిదారులకు ఇవ్వాల్సి మొత్తాలను నాలుగు నెలలు మురగబెట్టి -పోలింగ్‌కు ముందురోజు ఖాతాలకు బదిలీ వేద్దామనుకున్న కపట ఆలోచన బెడిసికొట్టింది. అప్పుడే డబ్బులు ఇచ్చేస్తున్నట్టు అట్టహాసంగా ప్రకటించి పాలక మహాశయుడు బటన్ నొక్కేసినా -డబ్బు ఖాతాలకు జమకాలేదు. పోలింగ్‌కు ముందురోజు లబ్ది చేకూరిస్తే.. ఓటు రూపంలో తమకు లబ్ది చేకూరుస్తారన్న అత్యాసకు ఈసీ బ్రేకేసింది. నగదు బదిలీ జరిగితే -'నిశ్శబ్ద కాలం' (సైలెన్స్ పీరియడ్)లో పాటించాల్సిన నియమాల ఉల్లంఘన అవుతుందంటూ కొర్రీ వేయడం -వైసీపీకి ఎదురు దెబ్బ!

3

## రాక్షసపాలనలో అమరావతి సర్వనాశనం

-విరుచుకుపడ్డ కూటమి నేతలు

11

## బాబు ఘనత.. ఇదిగో జగన్!

- వివరాలు I, II లో..

## ఓడిపోయే వైసీపీకి ఓటేసి వృథా చేసుకోవద్దు

-ముస్లిం సమాజానికి మండలి మాజీ చైర్మన్ షరీఫ్ పిలుపు

12

గద్దెనెక్కిన 24 గంటల్లో భూ హక్కు చట్టం రద్దు చేస్తా. ప్రభుత్వ రాజముద్రతో భూమి పత్రాలను ప్రజలకు అందిస్తాం. జగన్‌రెడ్డి ఇచ్చిన చిత్తు కాగితాల ను చింపి చెత్తబుట్టలో వేయండి. ప్రజల భూములు కొట్టేయాలని సైకో కాపు కాచుకుని ఉన్నాడు. జగన్‌రెడ్డి కొత్తగా తెచ్చింది ల్యాండ్ టైటిలింగ్ యాక్టు కాదు, జగన్‌రెడ్డి ల్యాండ్ గ్రాబింగ్ యాక్టు.

విశాఖపట్నం అంటే నాకు చాలా ఇష్టం. అదెప్పుడూ నా గుండెల్లో ఉంటుంది. ఇక్కడి ప్రజల సహకారంతో హుద్‌హుద్‌నే అధిగమించాం. విశాఖ ఐటీ క్యాపిటల్‌గా, నాలెడ్జ్ అకాడమీగా, టూరిజం హబ్‌గా తయారు చేయాలన్న సంకల్పం నాది. కూటమి గెలుపు ఖాయమైంది. మన కలలు సాకారం చేసుకుందాం.

-విశాఖ ప్రజాగళంలో నారా చంద్రబాబు నాయుడు

## గద్దెనెక్కగానే.. భూహక్కు చట్టం రద్దు

- 24 గంటల్లో దస్త్రంపై సంతకం చేస్తా
- జగన్‌కు ఓటేస్తే సర్వం నష్టపోతాం
- డ్రామా ఆర్టిస్టుని తన్ని తరిమేయండి
- అతనొస్తే అమరావతి, పోలవరానికి ప్రమాదం
- రాష్ట్రం కోసమే మూడు పార్టీల పొత్తు
- ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తా
- అన్నివర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం
- విశాఖను నా గుండెల్లో పెట్టుకుంటా..
- ప్రజాగళం ఎన్నికల సభలో చంద్రబాబు ఉద్వేగం

4



## కుప్పంతో పోటీపడి మంగళగిరిని అభివృద్ధి చేస్తా!

- నా మెజారిటీ తగ్గించేందుకు రూ.300 కోట్ల దోపిడీ సొమ్ము పంపారు
- అధికారంలోకి వచ్చిన వెంటనే అమరావతి పనులు ప్రారంభిస్తాం
- ఎన్నికల ప్రచారంలో యువనేత నారా లోకేష్



5

## రాక్షస ప్రభుత్వాన్ని పారదోలండి!

- అరాచక సర్కారును సాగనంపి ప్రజాప్రభుత్వాన్ని తెచ్చుకోండి
- కురగల్లు రచ్చబండ సభలో భువనేశ్వరి పిలుపు



- వివరాలు 6 పేజీలో.

అసలైన లౌకికవాది చంద్రబాబును

## ముస్లింలు గెలిపించుకోవాలి

- జమాత్ ఉలమ ఏ హింద్ అధ్యక్షుడు ఖాసిమి పిలుపు

9

## బరితెగిస్తున్న వైసీపీ రౌడీ మూకలు

-మండిపడ్డ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

3

## మైనారిటీలకు అండగా ఉంటాం

- విజయవాడలో పవన్ భరోసా



7



# ఓటేస్తే.. కాటేస్తాడు!



కురుపాం, చీపురుపల్లి (చైతన్యరథం): ఓటు వేసిన గిరిజనులనే జగన్మోహన్‌రెడ్డి కాటేశాడని తెలుగుదేశం జాతీయాధ్యక్షులు చంద్రబాబునాయుడు అన్నారు. తాము బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ తీసుకొస్తే వాటిని రద్దు చేసిన దుర్మార్గుడు జగన్ అన్నారు. మన్యం జిల్లా కురుపాం, విజయనగరం జిల్లా చీపురుపల్లిలో గురు వారం నిర్వహించిన ప్రజాగళం బహిరంగ సభల్లో చంద్రబాబు మాట్లాడారు. 'జగన్ దళిత, గిరిజనుల ద్రోహి. ఐదేళ్లలో ఆయా వర్గాల అభ్యున్నతికి జగన్ ఏం చేశాడు' అని మండిపడ్డారు. రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన వర్గమైన గిరిజనుల కోసం టీడీపీ 16పథకాలు తీసుకొస్తే, వాటినీ రద్దుచేసిన దుర్మార్గుడని దుయ్యబట్టారు. 'ఉత్తరాంధ్ర తేదేపాకు కంచుకోట. పంద సంక్షేమ కార్యక్రమాలు ఇచ్చిన పార్టీ టీడీపీ. ఉత్తరాంధ్ర అభివృద్ధికి మరింత కృషి చేస్తాం. రేపటి కురుక్షేత్ర యుద్ధంలో ధర్మం గెలవాలి. మీ జీవితాలు, మీ పిల్లల జీవితాలు మార్చే ఆయుధం ఓటు. కూటమి అభ్యర్థులను గెలిపించాలి' అని చంద్రబాబు పిలుపునిచ్చారు.

- జగన్ ప్రమాదకారి, తరిమికొట్టండి
- గిరిజన పథకాలు రద్దు చేసిన దుర్మార్గుడు
- మోదీపై మాట్లాడాల్సింది బొత్స కాదు, జగన్
- జీవో నెం.3తో గిరిజనులకు ఉద్యోగాలు కల్పిస్తా
- అరకు కాఫీ బ్రాండ్‌తో మరింత విస్తరిద్దాం
- ఉత్తరాంధ్రను అభివృద్ధి చేసే బాధ్యత నాది
- కురుపాం, చీపురుపల్లి ప్రజాగళంలో చంద్రబాబు



## గిరిజన సంక్షేమం ఘనత టీడీపీదే

టీడీపీ హయాంలో ఎన్టీఆర్ విద్యోన్నతి పథకం ద్వారా గిరిజన బిడ్డలందరినీ ప్రపంచంలో ఏ యూనివర్సిటీకి కావాలంటే అక్కడకు పంపించి చదివించాం. గిరిజనుల కోసం బెస్ట్ అవెయిలబుల్ స్కూల్స్ ఏర్పాటు చేశాం. 60శాతం సబ్సిడీతో ట్రైకార్ రుణాలిచ్చాం. అత్యంత పేదల కోసం 'గిరి గోరుముద్ద' పథకం కింద బాలింతలకు, పిల్లలకు పౌష్టికాహారం అందించాం. కేంద్రం మంజూరు చేసిన 'ఏకలవ్య మోడల్ స్కూల్స్'ని ఏర్పాటు చేశాం. 'జగజ్జీవన్ రావ్ జ్యోతి' పథకం పెట్టి 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇచ్చాం. గిరిజనుల ఆరోగ్యం కోసం మొబైల్ అంబులెన్సులు, ఫీడర్ అంబులెన్సులు ఏర్పాటు చేశాం. 'గిరి నెట్' తెచ్చాను. అల్లూరి సీతారామరాజు మ్యూజియం, రూ.500కోట్లతో సెవెన్ డే టెక్నాలజీ తెచ్చాను. గిరిజనుల కోసం ఇన్ని తెస్తే.. గిరిజన వ్యతిరేకి జగన్ వీటన్నిటినీ రద్దుచేసి అన్యాయం చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి అధికారంలోకి రాగానే ఈ పథకాలన్నీ పునరుద్ధరిస్తామని, జీవో నెం.3 కోసం పోరాటం చేసి స్థానిక ఉద్యోగాలు కల్పించే బాధ్యత తీసుకుంటాన న్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలకూ జగన్ అన్యాయం చేశాడని, మన ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, లకు 50 సంవత్సరాలకే పించన్లు ఇస్తానని చంద్రబాబు ప్రకటించారు.

## కూటమి ప్రభుత్వంలో అందరికీ సంక్షేమం

కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాలకూ సిసలైన సంక్షేమం అందుతుందని చంద్రబాబు హామీ ఇచ్చారు. కేంద్రం ప్రకటించిన మేనిఫెస్టో, కూటమి మేనిఫెస్టోతో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని, అందరి జీవితాల్లో వెలుగులు పూస్తాయన్నారు. సూపర్ సిక్స్ పథకాల ప్రాధాన్యతను వివరిస్తూ..మహిళలు, యువత, రైతాంగం, ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాల జీవన ప్రమాణాలు పెంచేలా సంక్షేమాన్ని అమలు చేస్తామన్నారు. రాష్ట్ర యువతను జగన్‌రెడ్డి నిర్వీర్యం చేశాడని, అన్ని విధాలుగా మహిళలను దగా చేశాడన్నారు. అన్ని వర్గాలను, వ్యవస్థలను నాశనంచేసి రాష్ట్రాన్ని దోచుకున్న జగన్‌రెడ్డి పార్టీని భూస్థాపితం చేయాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.

## మీ భూముల మీద జగన్ అనుమతులు కావాలా?

సాగు చేసుకున్న భూములపై గిరిజనులకు హక్కు కల్పించాం. పండించే కాఫీని అరకు కాఫీగా నామకరణం చేశా. కానీ, జగన్ మీ భూమి పత్రాలపై ఫొటో వేసుకుని 'జగనన్న భూహక్కు పథకం' అంటున్నాడు. ఈరోజు మీ భూమికి పట్టాదారు పాసు పుస్తకం ఉంది. మళ్లీ జగన్ వస్తే అదీ ఉండదు. మీ వారసత్వ భూములను ఏం చేయాలన్నా జగన్ అనుమతి తీసుకోవాల్సిన చట్టం తెస్తున్నారు. ఇది మీకు సమ్మతమా? అని చంద్రబాబు ప్రశ్నించారు. ప్రమాదకరమైన చట్టాలతో భూములు కొట్టేయడానికి ప్రణాళిక వేస్తున్న జగన్‌ను ఇంటికి తరమాలన్నారు. కూటమి అధికారంలోకి రాగానే.. ముఖ్యమంత్రిగా తొలి సంతకం డీఎస్సీపైనా, మలి సంతకం భూహక్కు చట్టం రద్దు దస్త్రంపైనే పెడతానని చంద్రబాబు స్పష్టం చేశారు.

## మోదీపై మాట్లాడాల్సింది జగన్

ఉత్తరాంధ్ర ఆత్మగౌరవాన్ని బొత్స సత్యనారాయణ తాకట్టు పెట్టారని,పదవులన్నీ ఆయన కుటుంబానికేనని చంద్రబాబు విమర్శించారు. మోదీ గురించి బొత్స కాదు.. దమ్ముంటే జగన్ మాట్లాడాలని డిమాండ్ చేశారు. తోటపల్లి రిజర్వాయర్ పూర్తి చేసి నెలలోగా నీరిచ్చే బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. బకాయిలతో కలిపి జులైలో రూ.7వేలు పించను ఇస్తామని ప్రకటించారు. వైకాపాను ఓడిస్తే తప్ప ప్రజల భూములకు భద్రత ఉండదు.

సంక్షేమ కార్యక్రమాలు ఏమీ నిలిచి పోవు. మరింత పెంచుతాం. వచ్చే ఐదేళ్లు అద్భుతంగా పనిచేసి ప్రజల రుణంతీర్చుకుంటా. చీపురుపల్లిలో పరి శ్రమలు ఏర్పాటుచేసే బాధ్యత నాది. ఎప్పుడూ రైతు సంక్షేమాన్ని పట్టించుకునే పార్టీ మాది. సంపద సృష్టిం చి పేదలకు పంచడం నా పని అని చంద్రబాబు పేర్కొన్నారు.

## కురుపాం నియోజకవర్గానికి చంద్రబాబు వరాలు

ఏనుగుల వల్ల పంటలు నాశనమవుతున్నాయి. దానికి పరిష్కారం చూపిస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు. తోటపల్లి బ్యారేజ్ పాత ప్రధాన కాల్వకు మిగులు జలాలను లిఫ్ట్ ద్వారా అందిస్తానన్నారు. కోమరాడ, గరుకుపల్లి మండలాలకు నీరిస్తామని, పూర్ణపాడు-లాబేసు మధ్య బ్రిడ్జి ఏర్పాటు చేస్తామని, కురుపాం, కొమరాడ, గుమ్మలక్ష్మీపురం మండలాలకు సాగునీరు అందించడానికి గుమ్మిడి గడ్డపై మినీ రిజర్వాయర్ నిర్మాణం చేస్తామని ప్రకటించారు. గుమ్మలక్ష్మీపురం మండలంలో జీడి పరిశ్రమ ఏర్పాటుచేసి రైతులకు గిట్టుబాటు ఇప్పిస్తామన్నారు. తోటపల్లి దగ్గర కొత్త వంతెన కట్టిస్తానని, డ్రిప్ ఇరిగేషన్ పెడతా, పోలీసులకు శని, ఆదివారాలు సెలవులు ఇప్పిస్తానని, పామాయిలు రైతును ఆదుకుంటానని చంద్రబాబు వరాలు కురిపించారు. ఎంపీ గీతకు కమలం పువ్వు, ఎమ్మెల్యే అభ్యర్థి జగదీశ్వరి సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించే బాధ్యత ప్రజలు తీసుకోవాలని చంద్రబాబు కోరారు.







# బదిలీ బూమరాంగ్!

## 13లోపు నగదు బదిలీ చేయవద్దంటూ ఈసీ ఆదేశం

- పోలింగ్ ముందురోజు నగదు బదిలీ.. కోడ్ ఉల్లంఘనే
- బదిలీలో నెలల తరబడిన ఆలస్యంపై సూటి ప్రశ్నలు
- బటన్ నొక్కగానే లబ్ధిదారులకు డబ్బెందుకు చేరలేదు?
- 5 నెలల ఆలస్యానికి రేపటిలోగా కారణం చెప్పండి
- సీఎస్‌కు ఎన్నికల సంఘం ఘాటు లేఖ
- ఈసీ బ్రేకుతో కుడితిలో పడిన ఎలుకలా వైసీపీ

అమరావతి (చైతన్య రథం): స్వయంకృతాపరాధాలకు అలవాటుపడిన జగన్‌రెడ్డి సర్కార్ మరో చిక్కు సమస్యలో ఇరుక్కుంది. ఈ ఏడాది జనవరి, మార్చి నెలల మధ్య బటన్ నొక్కిన పథకాల మొత్తాలను.. పోలింగ్ తేదీ మే 13కు ముందు రోజు లబ్ధిదారులకు అందేలా చేయాలనుకున్న రాష్ట్ర ప్రభుత్వ కుట్రకు కేంద్ర ఎన్నికల సంఘం బ్రేకులేసింది. ఓటింగ్ పూర్తిఅయిన తరువాతే నగదు బదిలీకి తగు చర్యలు చేపట్టాలని స్పష్టంగా ఆదేశించింది. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి గురువారం కేంద్ర ఎన్నికల సంఘం మూడు పేజీల లేఖరాసింది.

### సమస్య నేపథ్యం

ఈ ఏడాది జనవరి 23, మార్చి 14 మధ్య ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి 6 సంక్షేమ పథకాల నగదు బదిలీకి బటన్ నొక్కారు. రూ.14,165 కోట్ల మొత్తాన్ని ఆయా పథకాల లబ్ధిదారులకు బదిలీ చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వమూ ప్రకటించింది. ఇదంతా ఎన్నికల కోడ్ (ఏప్రిల్ 16) అమల్లోకి రావడానికి ముందు జరిగింది. అయితే ఇప్పటి వరకు ఆ డబ్బు లబ్ధిదారుల అకౌంటుకు చేరలేదు. ఈ నేపథ్యంలో నిధులను పోలింగ్ రోజుకు ముందు ఆదివారం బ్యాంకుల ద్వారా లబ్ధిదారుల అకౌంట్లకు బదిలీ చేయటానికి ప్రయత్నం చేస్తున్నట్లు కథనాలొచ్చాయి. ఈ కథనాలు, వివిధ మార్గాల ద్వారా సమాచారం అందుకున్న కేంద్ర ఎన్నికల సంఘం ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్నట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి రాసిన లేఖలో స్పష్టం చేసింది.

### ఎన్నికల సంఘం ఘాటు వ్యాఖ్యలు, సూటి ప్రశ్నలు

ప్రత్యక్ష నగదు బదిలీ(డీబీటీ) పథకం కింద ప్రభుత్వం అందించే ఆర్థిక సాయం.. లబ్ధిదారులకు 24 గంటలు లేదా గరిష్ఠంగా 48 గంటల్లో బదిలీ అవుతుంది. ఈ కేసులో అలా ఎందుకు జరగలేదు? మాకందిన సమాచారం ప్రకారం.. 6 పథకాల కింద నిధులు విడుదల చేసినట్లు ఆయా తేదీల్లో ప్రభుత్వం ప్రకటించినా వాస్తవంలో అలా జరగలేదని.. పైగా పోలింగ్‌కి ఒకటి రెండు రోజులు ముందు నగదు బదిలీ చేయటానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది. అలా చేయటం ప్రజా ప్రాతినిధ్య చట్టం, 1951లో ప్రతిపాదించిన 'నిశ్శబ్ద కాలం' (సైలెన్స్ పీరియడ్)లో పాటించాల్సిన నియమాల ఉల్లంఘన అవుతుంది. అంటే.. పోలింగ్ తేదీకి ముందు అలాంటి నగదు బదిలీలు జరగరాదు. అలా చేస్తే రాష్ట్ర ప్రభుత్వం తన అధికారాన్ని ఎన్నికల ప్రచారం కోసం దుర్వినియోగం చేసినట్లు అవుతుందని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.

ఎన్నికల ప్రవర్తనా నియమావళిలోని 7వ పేరా ప్రకారం.. 'కేంద్రంలోగానీ, రాష్ట్రాల్లోగానీ అధికారంలో ఉన్న పార్టీలు తమకు సంక్రమించిన అధికారాన్ని ఎన్నికల ప్రచార నిమిత్తం దుర్వినియోగం చేసినట్టు ఎవరూ ఫిర్యాదు చేసే అవకాశాన్ని ఇవ్వకూడదు' అని కేంద్ర ఎన్నికల సంఘం వివరించింది. ఎన్నికలను ప్రకటించిన తేదీనుంచి మంత్రులుగానీ, ఇతర అధికారులుగానీ ఎటువంటి ఆర్థిక సహాయాన్నిగాని, ఇతర హామీలనుగానీ ఇవ్వకూడదని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.

### వ్యూహాత్మక తప్పిదం..

పోలింగ్ దగ్గరపడిన తరుణంలో.. అధికారపక్షానికి గెలుపు అవకాశాలు పూర్తిగా సన్నగిల్లాయన్న సమాచారంతో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డిలో కలరవరం మొదలైంది. ఓటర్లను ప్రలోభపెట్టి ఎన్నికల వాతావరణాన్ని అనుకూలం చేసుకునే ఉద్దేశంతో ఇప్పటి వరకూ పాలకపక్షం ప్రయోగించిన అనేక రకాల కుతంత్రాలూ బెడిసికొట్టాయి. పార్టీ నిఘా విభాగాలన్నీ ప్రతికూల పరిస్థితినే రిపోర్ట్ చేయడంతో -పతాకస్థాయిలో సాగుతున్న ఎన్నికల ప్రచారాన్ని బుధవారంనాటి పరిణామాల్లో అర్థంతరంగా ఆపేశాడు వైసీపీ అగ్రనేత జగన్. తాడేపల్లి ప్యాలెస్‌లో పార్టీ వ్యూహకర్తలు, ఆంతరంగికులతో అత్యవసర సమీక్ష నిర్వహించారు. వైసీపీ మేనిఫెస్టోపై ప్రజల పెదవి విరుపు, అదే ప్రజల్లోకి కూటమి మేనిఫెస్టో దూసుకుపోయిన నేపథ్యంలో.. ప్రజా వ్యతిరేకత గండంనుంచి గట్టెక్కడానికి ఏదోక ప్రలోభ పాచిక విసరాలని నిర్ణయించినట్టు సమాచారం. పోలింగ్‌కు ముందురోజు లబ్ధిదారుల అకౌంట్లలో డబ్బులు జమ అయితే.. పరిస్థితి కొంతమేర సానుకూలం కావొచ్చన్న నిర్ణయానికి వచ్చారని అంటున్నారు. అలా ఐదు నెలల క్రితం నొక్కిన బటన్ మొత్తం ఇప్పుడు అకౌంట్లలో వేయడానికి రంగం సిద్ధమైంది. అందులో భాగంగా రాష్ట్రస్థాయి బ్యాంకింగ్ కమిటీకి.. రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి లేఖ రాస్తూ.. మే 12 ఆదివారం (పోలింగ్‌కు ముందురోజు) మద్యం విక్రయ మొత్తాలు బ్యాంకుల్లో జమ చేయటానికి వీలుగా బ్యాంకు శాఖలు పనిచేసేలా చూడాలని ఎస్బీఐని కోరారు. రహస్య సమాచారం బయటకు పొక్కడంతో, జగన్‌రెడ్డి ప్రభుత్వం ఏదో కుట్రలకు ప్రణాళిక సిద్ధం చేసిందన్న గుసగుసలు మొదలయ్యాయి. ఈ వృత్తాంతాన్ని కేంద్ర ఎన్నికల సంఘం గురువారం జగన్ సర్కారుకు రాసిన లేఖలో సూచించి వీటిపైనా రాష్ట్ర ప్రభుత్వం నుంచి సమాధానం కోరడం విశేషం.

### రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నం ఎన్నికల నియమావళి ఉల్లంఘనే

ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిన మార్చి 16కు ముందే లబ్ధిదారులకు చేరాల్సిన నగదును పోలింగ్ తేదీకి సమీపంలో బదిలీ చేయాలనుకోవటం నియమావళి ఉల్లంఘనేనని స్పష్టం చేస్తూ.. అలా చేయటం 'ఎన్నికల్లో పోటీ చేసే అన్ని పార్టీలకు సమాన అవకాశాలు' అన్న స్ఫూర్తిని ఉల్లంఘించి అధికార పార్టీకి ప్రయోజనం చేకూర్చే విధంగా ఉంటుందని వివరించింది. తమకందిన సమాచారం నిజమైతే వివిధ పథకాల కింద బటన్ నొక్కినా నిధుల బదిలీలో దాదాపు 5 నెలల ఆలస్యం జరిగిందని ఎన్నికల సంఘం ఎత్తిచూపింది. అన్ని పార్టీలకు సమాన అవకాశాలను కల్పించే బాధ్యత కేంద్ర ఎన్నికల సంఘానికి ఉందని తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఈ క్రింది ఆదేశాలు జారీ చేసింది:

1.లబ్ధిదారులకు నగదు బదిలీలో జరిగిన ఆలస్యానికి కారణాలను శనివారం మధ్యాహ్నం 2 గంటలలోపు ఎన్నికల సంఘానికి తెలియజేయాలి. 2. ఆయా పథకాల కింద లబ్ధిదారులకు నగదు బదిలీ చేసే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం నిధులను బ్యాంకులకు అందించే విషయంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉండే జూన్ 6 వరకు జాప్యం జరగకుండా చూడటానికి, అదే సమయంలో వివిధ రాజకీయ పార్టీలకు ఎన్నికల్లో సమానావకాశాలు కల్పించే లక్ష్యం దృష్ట్యా, రాష్ట్ర ప్రభుత్వం నిధులను బ్యాంకులకు మే 13 తర్వాతనే బదిలీ చేయాలి. కేంద్ర ఎన్నికల సంఘం తమ ఆదేశాల ప్రతిని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికీ పంపింది.

---

### అధికారం కోల్పోతున్నామన్న అక్కసుతో..

## బరితెగిస్తున్న వైసీపీ రౌడీ మూకలు

- పోలింగ్ ముగిసిన సాయంత్రానికే జగన్ లండన్ పారిపోతాడు
- జగన్ అండతో రెచ్చిపోతున్న వైసీపీ గూండాల పరిస్థితి ఏమిటి?
- మండిపడ్డ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు



అమరావతి(చైతన్యరథం): అధికారం కోల్పోతున్నామన్న అక్కసుతో వైసీపీ రౌడీ మూకలు బరితెగిస్తున్నారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు మండిపడ్డారు. అనంతపురం జిల్లా కళ్యాణ దుర్గం ఈనాడు కంట్రిబ్యూటర్ రమేష్‌పై దాడిని అచ్చెన్నాయుడు తీవ్రంగా ఖండించారు. జగన్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుంచి అధికారం నుంచి దిగిపోయే వరకు గత ఐదేళ్లుగా వైసీపీ రౌడీ మూకలు.. ప్రజలు, మీడియాపై దాడులు, దౌర్జన్యాలకు పాల్పడుతూనే ఉన్నారు. రమేష్‌పై దాడి చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలి. జర్నలిస్టుల పై దాడులు చేసిన వారిని వదలే ప్రసక్తే లేదు. పోలింగ్ ముగిసిన సాయంత్రానికే జగన్ లండన్ పారిపోతాడు. జగన్ అండతో రెచ్చిపోతున్న వైసీపీ గూండాల పరిస్థితి ఏంటో ఆలోచించుకోండి. కూటమి అధికారంలోకి వచ్చాక జర్నలిస్టుల భద్రతకు చర్యలు తీసుకుంటామని అచ్చెన్నాయుడు భరోసా ఇచ్చారు.

### ఓటమి భయంతో ఫ్యాక్షన్ దాడులు: లోకేష్

అమరావతి(చైతన్యరథం): వైసీపీ నేతలు ఓటమి భయంతో ఫ్యాక్షన్ దాడులకు దిగుతున్నారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం ఈనాడు కంట్రిబ్యూటర్ రమేష్‌పై వైసీపీ గూండాల దాడిని లోకేష్ తీవ్రంగా ఖండించారు. ఓటమి తప్పదని అర్థమైన జగన్ రెడ్డి.. మీడియా ప్రతినిధులపై ఫ్యాక్షన్ దాడులకు బరితెగిస్తున్నాడని దుయ్యబట్టారు. మీడియా ప్రతినిధులకు భద్రత కల్పించాలని లోకేష్ డిమాండ్ చేశారు.

## ఈనాడు కంట్రిబ్యూటర్‌పై దాడి

### చితకబాది ఫోన్ లాక్కెళ్లిన వైసీపీ మూకలు

అనంతపురం: సీఎం జగన్ రోడ్‌షో లో వైసీపీ మూకలు రెచ్చి పోయాయి. అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో ఈనాడు కంట్రిబ్యూటర్ రమేష్‌పై వైసీపీ గూండాలు దాడిచేసి విచక్షణారహితంగా చితకబాదాయి. కళ్యాణదుర్గంలో జగన్ రోడ్ షో తర్వాత, రమేష్ పట్టణంలోని వాల్మీకి కూడలి నుంచి వెళ్తుండగా అకస్మాత్తుగా వైసీపీ మూకలు దాడి చేసి విపరీతంగా కొట్టారు. అంతటితో ఆగకుండా రమేష్ ఫోన్ లాక్కెళ్లారు. పేలవంగా సాగిన జగన్ రోడ్‌షో దృశ్యాలను రమేష్ ఫోన్‌లో చిత్రీకరించాడు. జగన్ రోడ్‌షోకి జనం తక్కువగా రావటాన్ని జీర్ణించుకోలేని అక్కసుతో రమేష్ పై వైసీపీ శ్రేణులు దాడిచేసి ఫోన్ లాక్కెళ్లారు.

## చిరంజీవికి చంద్రబాబు అభినందనలు

అమరావతి: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా పద్మ విభూషణ్ పురస్కారం అందుకున్న మెగాస్టార్ చిరంజీవికి ఎక్స్ వేదికగా టీడీపీ అధినేత చంద్రబాబు అభినందనలు తెలియజేశారు. లక్ష్యాల పట్ల గట్టి సంకల్పంతో, క్రమశిక్షణతో కృషి చేస్తే ఎంత ఎత్తుకైనా ఎదగవచ్చని నిరూపించిన చిరంజీవిని యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.

N Chandrababu Naidu
@ncbn
రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గారి చేతుల మీదుగా భారతదేశ రెండో అత్యున్నత పురస్కారం పద్మవిభూషణ్ అందుకున్న మెగాస్టార్ @KChiruTweets గారికి శుభాకాంక్షలు. లక్ష్యాల పట్ల గట్టి సంకల్పంతో, క్రమశిక్షణతో కృషిచేస్తే ఎంత ఎత్తుకైనా ఎదగవచ్చని నిరూపించిన చిరంజీవి గారిని యువత స్ఫూర్తిగా తీసుకోవాలి.
Translate post





# గద్దెనెక్కగానే.. భూహక్కు చట్టం రద్దు

విశాఖపట్నం (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 24 గంటల్లో భూహక్కు చట్టం రద్దు చేస్తామని తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రభుత్వ రాజముద్రతో మీ భూమి పత్రాలు మీకిస్తా. జగన్‌రెడ్డి ఇచ్చిన చిత్తు కాగితాలను చింపి చెత్తబుట్టలో వేద్దాం. ఈ విషయాన్ని ప్రతీ ఇంటికి మీరే చేర్చాలి. మన భూములను సైకో కొట్టేయాలని చూస్తున్నాడు. జగన్‌రెడ్డి కొత్తగా తెచ్చింది ల్యాండ్ టైటిలింగ్ యాక్టు కాదు, జగన్‌రెడ్డి ల్యాండ్ గ్రాబింగ్ యాక్టు అని బాబు దుయ్యబట్టారు. పట్టాదారు పాసు పుస్తకాలపై జగన్ బొమ్మేంటి? అని ప్రశ్నించారు. గురువారం రాత్రి విశాఖ సీతంపేటలో నిర్వహించిన ప్రజాగళం బహిరంగ సభలో చంద్రబాబు ప్రసంగించారు. తాను అభిమానించే ప్రాంతం విశాఖ అంటూ, విశాఖ ఎప్పుడూ తన గుండెల్లో ఉంటుందన్నారు. జగన్‌కు ఓటేస్తే రాజధాని, పోలవరం నిర్మాణాలు ఆగిపోతాయని ఆనాడే చెప్పానని, విశాఖ ప్రజలు విజ్ఞతతో విన్నారన్నారు. ఆ టైంలో రాష్ట్ర ప్రజలు జగన్‌నే నమ్మారంటే, నేను అర్థమయ్యేరీతిలో చెప్పలేకపోయానేమో అని చంద్రబాబు అన్నారు.

- 24 గంటల్లో దస్త్రంపై సంతకం చేస్తా
- జగన్‌కు ఓటేస్తే సర్వం నష్టపోతాం
- డ్రామా ఆర్టిస్టుని తన్ని తరిమేయండి
- అతనొస్తే అమరావతి, పోలవరానికి ప్రమాదం
- రాష్ట్రం కోసమే మూడు పార్టీల పొత్తు
- ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తా
- అన్నివర్గాల సంక్షేమానికీ కట్టుబడి ఉన్నాం
- విశాఖను నా గుండెల్లో పెట్టుకుంటా..
- ప్రజాగళం ఎన్నికల సభలో చంద్రబాబు ఉద్వేగం



## హుద్ హుద్ తుఫాన్ సమయంలో అండగావున్నా

వైసీపీకి విశాఖ అభివృద్ధికంటే ఇక్కడి ఆస్తులపైనే ఎక్కువ ప్రేముందని, అందుకే మెడపై కత్తిపెట్టి ప్రజల ఆస్తులు రాయించుకుంటున్నారని చంద్రబాబు ధ్వజమెత్తారు. ప్రభుత్వ తప్పులను ఎత్తిచూపితే బుల్డోజర్లతో ఆస్తులను ధ్వంసం చేసే స్థితికి జగన్ వచ్చాడన్నారు. ఎంవీవీఎస్ మూర్తి స్థాపించిన గీతం యూనివర్సిటీ లాభాల కోసం నిర్మించిన సంస్థ కాదు, ఎన్జీవో ఆర్గనైజేషన్. అలాంటి గీతం ప్రహరీ గోడలు పగలకొట్టే పరిస్థితికి వచ్చారంటే జగన్ ఎంత దుర్మార్గుడో ఆలోచించాలన్నారు. విశాఖను హుద్‌హుద్ తుఫాన్ ముంచెత్తినపుడు, పది రోజుల ఇక్కడే ఉండి ప్రజలను ఆదుకున్నానన్నారు. అత్యవసర పరిస్థితిలో విశాఖ వాసులు ఇచ్చిన సహకారం, చూపించిన క్రమశిక్షణ ఎప్పటికీ మరువలేనన్నారు. విశాఖను మరింత తీర్చిదిద్దేందుకు కూటమిని గెలిపించాలని చంద్రబాబు కోరారు.

## ఐటీ రాజధానిగా విశాఖ

విశాఖ ఐటీ క్యాపిటల్‌గా, నాలెడ్జ్ అకానమీగా, టూరిజం హబ్‌గా తయారు చేయాలన్న సంకల్పం ఉందన్నారు. విశాఖలో ఐటెక్ సిటీకి సమానంగా మిలీనియం టవర్ నిర్మించి ప్రమోట్ చేసిన పార్టీ టీడీపీ అన్నారు. డేటా సెంటర్ విశాఖకు వచ్చివుంటే లక్ష మందికి ఉద్యోగాలు వచ్చుండేవని, అలాంటి విశాఖనుంచి పరిశ్రమలు మొత్తం తరిమేసి ఈప్రాంత వాసులకు జగన్‌రెడ్డి తీరని ద్రోహం చేశాడని దుయ్యబట్టారు. విశాఖలో వైసీపీ పాలనలో ఒక్క పరిశ్రమ అయినా వచ్చిందా? గంజాయి, డ్రగ్స్ విచ్చలవిడిగా లభిస్తోంది. వైసీపీ పాలనలో నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి. చెత్త పన్ను, ఆస్తి పన్ను, పెట్రోల్, డీజిల్ ధరల పెంపుతో సామాన్యులు, పేదల బతుకులు భారంగా మారాయన్నారు. అసమర్థ విధానాలతో జగన్‌రెడ్డి రాష్ట్ర ప్రజల నడ్డి విరిచాడని దుమ్మెత్తిపోశారు. ఏ ఒక్క కుటుంబానికైనా మంచి జరిగిందా? అని ప్రశ్నించారు. పరిపాలన అంటే ప్రజల ఆదాయం పెరగాలి. ఖర్చులు తగ్గాలి. జీవన ప్రమాణాలు పెరగాలి. శాంతిభద్రతలు కాపాడి మీ భవిష్యత్తుకు భరోసా ఇవ్వాలి. జగన్‌రెడ్డి ఇచ్చాడా? అని నిలదీశారు.



## ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తా

కూటమి అధికారంలోకి రాగానే ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తామని చంద్రబాబు ప్రకటించారు. సమస్యల పరిష్కారం కోసం అసోసియేషన్లతో సమావేశాలు నిర్వహించే వాళ్లమని గుర్తు చేసుకుంటూ, లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ తెలంగాణతో సమానంగా 43శాతం ఫిట్‌మెంట్ ఇచ్చామని గుర్తు చేశారు. వైసీపీ పాలనలో డిమాండ్ల సాధనకు ఉద్యోగస్తులు రోడ్లపైకి వచ్చి నిరసన తెలపలేని పరిస్థితి నెలకొందన్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపిస్తున్నారని, వేధిస్తున్నారని అన్నారు. పోస్టల్ బ్యాలెట్‌లో కూటమికి భారీగా సహకరించిన ఉద్యోగులకు అభినందనలు తెలుపుతూ.. 70 నుంచి 80 శాతం కూటమికే ఓట్లు వచ్చాయన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణమే లక్ష్యంగా మూడు పార్టీలు కూటమి కట్టాయని, రాష్ట్రాభివృద్ధికి కూటమి పునరంకితమవుతుందని అన్నారు. మా పోరాటానికి ప్రజల అండ అవసరమని అంటూనే, కూటమి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## డ్రామా ఆర్టిస్టును తన్ని తరమండి

తోబుట్టువు చీర రంగు గురించి మాట్లాడే అన్నయ్య ఎవరైనా ఉంటారా? అని జగన్‌ను ఉద్దేశించి చంద్రబాబు అన్నారు. గత ఎన్నికల్లో కోడికత్తి డ్రామాతో లబ్దిపొందిన జగన్.. ఈ సారి గులకరాయి డ్రామాను తెరమీదికి తెచ్చారని మండిపడ్డారు. డ్రామాల రాయుడి నాటకాలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని ఎద్దేవా చేశారు. "నా జీవితంలో ఎప్పుడూ తప్పు చేయలేదు. అందుకే భయపడను.

జైల్లో ఉన్నప్పుడు నన్ను చంపేందుకు ప్రయత్నించారు. అయినా, భయపడలేదు. అక్కడ కూడా ప్రజల కోసమే ఆలోచించా. వైకాపాకు ఎదురు తిరిగారన్న కారణంతో ఎంపీ రఘురామ కృష్ణరాజును హింసించారు. సమైక్య రాష్ట్రంలో ముఠా రాజకీయాలను తిప్పికొట్టి.. రౌడీయిజంపై ఉక్కుపాదం మోపాం. అలాంటిది ఈ తాటాకు చప్పుళ్లకు భయపడతానా? వైకాపా అరాచకాలను అంతం చేయాలంటే ప్రతి ఒక్కరూ ఓటు వేసేందుకు ముందుకు రావాలి. కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తేవాలి. మీ ఓటు పిల్లల భవిష్యత్ కోసమని గుర్తు పెట్టుకోవాలి అని చంద్రబాబు పిలుపునిచ్చారు.

## అమరావతి, పోలవరానికి ప్రమాదం

జగన్ అధికారంలోకి వస్తే అమరావతి, పోలవరం నిర్మాణాలు ఆగిపోతాయి. గ్రామానికో రౌడీ పుట్టుకొస్తాడు. ఈ ఐదేళ్లు ఎవరైనా బాగుపడ్డారా? ప్రజల ఆదాయం పెరగాలి. ధరలు తగ్గాలి. కానీ, రాష్ట్రంలో భిన్న పరిస్థితులు తలెత్తాయి. ఎనిమిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారు. మద్య నిషేధం అంటూ అధికారంలోకి వచ్చిన జగన్.. విపరీతంగా ధరలు పెంచేశారు. కలుషిత మద్యానికి దాదాపు 31 వేల మంది బలయ్యారు.

విశాఖ నగరం గంజాయి, డ్రగ్స్‌కు హబ్‌గా మారిపోయింది. ఒకే మాటను పదేపదే చెబితే నిజమైపోతుందని జగన్ అనుకుంటున్నారు. రుషి కొండకు బోడిగుండు కొట్టేశారు. అక్కడ రూ.500 కోట్లు ఖర్చు పెట్టి ప్యాలెస్ కట్టేశాడు. అక్కడికి ఎవరినీ రానివ్వడం లేదు. ఈ చర్యలు చూస్తుంటే జగన్ అహంకారం అర్థమవుతోంది.

కేంద్రంలో నరేంద్ర మోదీ మూడోసారి ప్రధాని అవుతారు. కేంద్రంలో మోదీ గ్యారంటీలు.. ఇక్కడ సూపర్ సిక్స్ ఉన్నాయి. డ్వాక్రా మహిళలకు రూ. 10 లక్షల వరకు వడ్డీలేని రుణాలు ఇచ్చి.. వారిని లక్షాధికారులను చేస్తా" అని చంద్రబాబు హామీ ఇచ్చారు.

చైతన్యరథం

# కుప్పంతో పోటీపడి మంగళగిరిని అభివృద్ధి చేస్తా!





- నా మెజారిటీ తగ్గించేందుకు రూ.300 కోట్ల దోపిడీ సొమ్ము పంపారు
- అధికారంలోకి వచ్చిన వెంటనే అమరావతి పనులు ప్రారంభిస్తాం
- కురగల్లు రచ్చబండ కార్యక్రమంలో యువనేత నారా లోకేష్

మంగళగిరి(చైతన్యరథం): రాబోయే ఎన్నికల్లో ప్రజలందరి ఆశీస్సులతో తాను మంగళగిరి శాసన సభ్యుడిగా ఎన్నికయ్యాక కుప్పం నియోజకవర్గంతో పోటీపడి మంగళగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని యువనేత నారా లోకేష్ చెప్పారు. గత పదిరోజులుగా రాష్ట్రవ్యాప్తంగా యువగళం సభల్లో పాల్గొంటూ నియోజకవర్గానికి దూరంగా ఉన్న లోకేష్... గురువారం తల్లి భువనేశ్వరితో కలిసి కురగల్లు రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ ఇప్పుడు కుప్పం, హిందూపూర్, మంగళగిరి నియోజకవర్గాల నడుమ పోటీ నడుస్తోంది.. ఎక్కువ మెజారిటీ ఎక్కడ వస్తుందనే విషయంలోనే మా మధ్య ప్రధాన పోటీ నెలకొందని చమత్కరించారు. ఇక్కడ చేపట్టిన 29 అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కుప్పంలో కూడా అమలుచేయాలని అమ్మ కోరుతున్నారు. ఐదేళ్లుగా సొంత కుటుంబసభ్యుడిలా నియోజకవర్గ ప్రజలకు వెన్నంటి నిలచి సేవలందించాను. పాతికేళ్లు అధికారం అనుభవించిన మురుగుడు హనుమంతరావు కుటుంబం, ఆళ్ల రామకృష్ణారెడ్డి నేను చేసిన సేవా కార్యక్రమాల్లో 10శాతమైనా చేశారా? కురగల్లు ప్రజలు ఆర్కేకు మెజారిటీ ఇచ్చి గెలిపిస్తే ఇక్కడి ప్రజల ఇళ్లపైకి పొక్లయినర్లు పంపాడు. ఆ సమయంలో నేను కోర్టుకువెళ్లి స్టేతెచ్చి ప్రజలకు అండగా నిలిచాను. ఎమ్మెల్యే ఆర్కే ఐదేళ్లుగా నియోజకవర్గాన్ని గాలికొదిలేశారని లోకేష్ విమర్శించారు.






## మూడుముక్కలాటతో అమరావతి నాశనం

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మూడుముక్కలాటతో అమరావతిని సర్వనాశనం చేశారు. రాష్ట్రం కోసం భూములిచ్చిన రైతులకు కనీసం కౌలు డబ్బు కూడా అందించకుండా ఇబ్బంది పెట్టారు. అధికారంలోకి వచ్చిన వెంటనే యుద్ధ ప్రాతిపదికన రాజధాని పనులు ప్రారంభిస్తాం, మంగళగిరి బిడ్డలకు స్థానికంగానే ఉద్యోగాలు కల్పిస్తాం. గత ప్రభుత్వ హయాంలో ఆటోనగర్ లో నేను ఏర్పాటు చేసిన పై కేర్ సాఫ్ట్వేర్ కంపెనీలో 580 మంది పనిచేస్తున్నారు. నన్ను మంగళగిరి ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఎంత అభివృద్ధి చేస్తానో ఆలోచించండి. పేదరికం లేని మంగళగిరి నా లక్ష్యం. కుప్పంతో పోటీపడి మంగళగిరిని అభివృద్ధికి కేరాఫ్ గా మారుస్తానని లోకేష్ చెప్పారు.

## ఓటుకు 10వేలు ఇస్తారట... అదంతా మీడబ్బే

మంగళగిరిలో నా మెజారిటీ తగ్గించేందుకు జగన్ రూ.300 కోట్ల దోపిడీ సొమ్ము పంపారు, ఓటుకు 10వేలు ఇస్తారట, తీసుకోండి... అదంతా మీ డబ్బే. విద్యుత్ ఛార్జీలు, ఆర్టీసీ చార్జీలు, ఇసుక, మద్యం, పెట్రోలు, డీజిల్, ఇంటిపన్ను, చెత్తపన్ను.. ఇలా రకరకాల పేర్లతో ఒక్కో కుటుంబం నుంచి జగన్ రెండున్నర లక్షలు కొట్టేశారు. అందులో పదిశాతం దోపిడీ సొమ్ము ఇప్పుడు ఎన్నికల్లో ఖర్చుచేస్తున్నారు. బిడ్డల భవిష్యత్ మీ ఓటుపైనే ఆధారపడి ఉంది. మరోమారు మాయమాటలు నమ్మి మోసపోవద్దు. పనిచేయడానికి, ప్రజలకు సేవ చేయడానికే వచ్చా. ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకుంటా. మరో 40ఏళ్లు రాజకీయాల్లో ఉండాలని వచ్చా. ఐదేళ్ల తర్వాత మీతో శభాష్ అన్పించుకుంటా, రాబోయే ఎన్నికల్లో తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని లోకేష్ కోరారు.

## బిడ్డల భవిష్యత్తుకు లోకేష్‌ను గెలిపించండి: సుహాసిని

ఇక్కడి పరిస్థితులు చూశాక ఐదేళ్లుగా ప్రజలు ఎంత ఇబ్బంది పడుతున్నారో అర్థమవుతోందని నందమూరి సుహాసిని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో చంద్రబాబునాయుడు ఈ ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి చేస్తే, వైసీపీ ప్రభుత్వం వచ్చాక నాశనం చేసింది. రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారు. ఇక్కడ చదువు కున్న పిల్లలు ఉద్యోగాల్లేక ఇబ్బందులు పడుతు న్నారు. మీ పిల్లల భవిష్యత్తు కోసం యువనేత లోకేష్‌ను ఎన్నికల్లో ఆశీర్వదించండి. రాబోయే మూడు రోజులే కీలకం, మంగళగిరిలో పసుపుజెండా ఎగరాలి. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తో ప్రజల భూములు కొట్టేయడానికి వైసీపీ పెద్దలు ప్రయత్నిస్తున్నారు. ఈసారి తేడా జరిగితే ఆంధ్రప్రదేశ్‌కు భవిష్యత్తు ఉండదు. చంద్రబాబు మాదిరే లోకేష్ కూడా విజన్ ఉన్న వ్యక్తి. ఆయనను గెలిపిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తారని సుహాసిని అన్నారు.

## యువనేత దృష్టికి కురగల్లు వాసుల సమస్యలు

ఈ సందర్భంగా కురగల్లు రైతులు పలుసమస్యలను యువనేత లోకేష్ దృష్టికి తెచ్చారు. రాజధాని రైతులకు క్యాపిటల్ గెయిన్స్ అందించాలి, దీర్ఘకాలంగా పెండింగ్‌లో పెట్టిన కౌలు బకాయిలు ఇప్పించాలి. శ్మశాన వాటిక లేక ఇబ్బంది పడుతున్నాం. చనిపోయిన వారికి గౌరవప్రదంగా అంతిమసంస్కారాలు నిర్వహించలేక పోతున్నాం. స్కూలు భవనం శిథిలావస్థకు చేరుకుంది. విద్యార్థులు దేవాలయంలో చదువుకుంటున్నారు. టిడ్కో ఇళ్లను సకాలంలో అందించకపోవడంతో వడ్డీలకు చక్ర వడ్డీలు పెరిగి అధిక భారంపడుతోంది, విముక్తి కల్పించాలి. గ్రామంలో ఎన్టీఆర్ హయాంలో ఇచ్చిన ఇళ్లకు వెళ్లే రోడ్డు మాయమైంది. సరైన రోడ్డు లేక తీవ్ర ఇబ్బంది పడుతున్నామని చెప్పారు. యువనేత లోకేష్ స్పందిస్తూ... అధికారంలోకి వచ్చిన వందరోజుల్లో రాజ ధాని రైతులకు కౌలు బకాయిలు చెల్లిస్తామన్నారు. భూసేకరణ చేసి దామాషా ప్రకారం శ్మశానానికి స్థలం కేటాయిస్తాం. గ్రామంలో నూతన స్కూలు భవనాన్ని నిర్మిస్తాం. కబ్జాకు గురైన రోడ్డును తిరిగి ఏర్పాటు చేస్తాం. అధికారులతో మాట్లాడి టిడ్కో లబ్ధిదారుల సమస్య పరిష్కరిస్తాం. ఎసైన్డ్, కొండ పోరంబోకు ప్రాంతాల్లో దశాబ్దాలుగా నివసిస్తున్న వారికి శాశ్వత పట్టాలిస్తాం. అండర్ గ్రౌండ్ భూగర్భ డ్రైనేజి, ఇంటింటికీ తాగునీటి కుళాయి అందజేస్తాం. రాబోయే ఎన్నిక ల్లో తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని యువనేత లోకేష్ కోరారు.

## లోకేష్ దృష్టికి నిడమర్రు ప్రజల సమస్యలు

నిడమర్రులో జరిగిన రచ్చబండలో స్థానికులు పలు సమస్యలను లోకేష్ దృష్టికి తెచ్చారు. కరెంటు బిల్లు ఎక్కువ వచ్చిందని వితంతు పెన్షన్ కట్ చేశారు. కురగల్లు, నిడమర్రు రైతులకు జరీబు రైతులకు మాదిరి ప్యాకేజి ఇవ్వాలి. మంగళగిరికి ఐటి కంపెనీలు తీసుకురావాలి. పసువుల హాస్పటల్‌కు డాక్టర్‌ను నియమించాలి. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వాసుపత్రిని 10పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని విన్నవించారు. యువనేత లోకేష్ స్పందిస్తూ... కొర్రీలతో నిలిపివేసిన పెన్షన్లను తిరిగి అందజేస్తాం. 3వేల పెన్షన్‌ను 4వేలకు పెంచుతాం. రాజధానికి భూములిచ్చిన రైతులకు న్యాయం చేస్తాం. మంగళగిరికి ఐటి కంపెనీలు తెచ్చి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. పశువుల హాస్పటల్, ప్రభుత్వాసుపత్రి విస్తరణ అంశాన్ని పరిశీలిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.



# రాక్షస ప్రభుత్వాన్ని పారదోలండి!

- అరాచక సర్కారును సాగనంపి ప్రజాప్రభుత్వాన్ని తెచ్చుకోండి
- కురగల్లు రచ్చబండ సభలో భువనేశ్వరి పిలుపు



మంగళగిరి(చైతన్యరథం):భయపడుతూ బతకవద్దు, గత ఐదేళ్లుగా వేధించిన వైసీపీ రాక్షస ప్రభుత్వానికి ఈనెల 13వ జరిగే ఎన్నికల్లో ఓటుతో బుద్ధిచెప్పాలని ప్రజలకునారా భువనేశ్వరి పిలుపునిచ్చారు. మంగళగిరి నియోజకవర్గం కురగల్లులో తనయుడు లోకేష్‌తో కలసి గురువారం రచ్చబండ సభలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ.... టీడీపీ అధినేత చంద్రబాబునాయుడుని 53రోజులు జైలులో పెట్టినపుడు మహిళలంతా తనకు అండగా నిలిచార న్నారు. వారి స్ఫూర్తితోనే రాష్ట్రవ్యాప్తంగా నిజం గెల వాలి కార్యక్రమాన్ని నిర్వహించాను. గత ఐదేళ్లుగా అరాచక ప్రభుత్వం ప్రజలను ఎన్నో అవస్థలు పెట్టింది. స్వేచ్ఛ,స్వాతంత్యాలు ఓటుతోనే వస్తాయి, అందరూ కలిసి రాబోయే ఎన్నికల్లో అరాచక ప్రభుత్వాన్ని సాగనంపి ప్రజాప్రభుత్వాన్ని తెచ్చుకోవాలి. గత ఐదేళ్లుగా ఎంతోమంది కార్యకర్తలు తమ జీవితాన్ని త్యాగం చేశారు. ప్రాణాలను పణంగా పెట్టి పోరాడారు. కొందరు నాయకులు వెళ్లిపోయినా కేడర్ వెన్నంటి మమ్మల్ని ముందుకు నడిపించారు, వారి కష్టాన్ని మర్చిపోం, వారందరినీ కన్నబిడ్డల్లా చూసుకునే బాధ్యత నాది. ముఖ్యమంత్రి అంటే కేవలం బటన్ నొక్కడమే కాదు, కష్టాల్లో ఉన్న ప్రజలకు అండగా నిలవాలి. రాష్ట్రవిభజన తర్వాత ప్రజలు కష్టాల్లో ఉన్నపుడు చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని నిలబెట్టేందుకు అహర్నిశలు శ్రమించారు. ఇప్పటి పరిస్థితుల్లో కుటుంబానికి తండ్రిలా రాష్ట్రాన్ని ముందుకు నడిపించే నాయకుడు కావాలి. మీ ఓటుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం, రాబోయే ఎన్నికల్లో మంగళగిరిలో పోటీచేస్తున్న లోకేష్‌ను స్థానిక ప్రజలు ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని భువనేశ్వరి కోరారు.

# ఎన్నికల వేళ మంగళగిరిలో వైసీపీకి భారీ షాక్!

**లోకేష్ సమక్షంలో టీడీపీలోకి 260 కుటుంబాలు - ఇసుక, గ్రావెల్‌లో దోచిన సొమ్ముతో ఓటర్లను ప్రలోభ పెడుతున్నారన్న యువనేత**









ఉండవల్లి(చైతన్యరథం): ఎన్నికల ముంగిట మంగళగిరి నియోజకవర్గంలో వైసీపీకి భారీ షాక్ తగిలింది. నియోజకవర్గ అభివృద్ధికి కలిసి రావాలన్న నారా లోకేష్ పిలుపుతో వైసీపీ నుంచి 260 కుటుంబాలు టీడీపీలో చేరాయి. మంగళగిరి పట్టణం 21వ వార్డుకు చెందిన గుంటి ప్రతాప్, మునగాల రమేష్, వంగర హనుమంతరావు ఆధ్వర్యంలో 200 చేనేత కుటుంబాలు, మంగళగిరి పట్టణంలో వకుళాదేవి ఆధ్వర్యంలో 30 కుటుంబాలు, బాపనయ్య నగర్ 28వ వార్డుకు చెందిన దిడ్ల సత్యానందం అధ్వర్యంలో 30 కుటుంబాలు, మంగళగిరి రూరల్ మండలం నీరుకొండ గ్రామం నుంచి తోట చంద్రశేఖర్ ఆధ్వర్యంలో 15 మంది టీడీపీలో చేరారు. ఉండవల్లి నివాసంలో గురువారం జరిగిన కార్యక్రమంలో యువనేత లోకేష్ పసుపు కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ.. మంగళగిరి నియోజకవర్గంలో తనను ఓడించాలని వైసీపీ నేతలు రూ.300 కోట్లు ఖర్చుపెడుతున్నారన్నారు. ఈ డబ్బు ఎన్నికలకు ముందు ఖర్చుపెట్టి ఉంటే పేదలకు ఇళ్లు, తాగునీరు అందేవి. ఇసుక, గ్రావెల్‌లో దోచుకున్న ప్రజాధనంలో పది శాతం ఖర్చుపెట్టి ఓట్లు కొనుగోలు చేస్తున్నారు. అదంతా మన డబ్బే. ఎక్కడున్నా నా మనసంతా మంగళగిరిపైనే ఉంటుంది. ప్రధాని వచ్చినప్పుడు కూడా మంగళగిరి చేనేత శాలువాతో సత్కరించా. ఎయిమ్స్ నీటి సమస్యను ప్రధాని దృష్టికి తీసుకెళ్లా. దశాబ్దాలుగా ఉన్నవారు సమస్యలు పరిష్కరించలేదు. దొడ్డి దారిలో డబ్బులు సంపాదించి ఓట్లు కొనుగోలు చేసేందుకు నేను రాలేదు. 40 ఏళ్లు రాజకీయాల్లో ఉంటా. నీతి, నిజాయతీలతో పనిచేస్తా. 53,500ఓట్ల భారీ మెజార్టీతో గెలిపిస్తే ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటానని లోకేష్ చెప్పారు.

## ఓటమి భయంతో జగన్

*-దేశం విడిచి వెళ్లేందుకు జగన్ ప్రయత్నాలు*

*-టిడిపి మీడియా కోఆర్డినేటర్ బోళ్ల సతీష్‌బాబు ధ్వజం*

రాజోలు (చైతన్యరథం): ఎన్నికలలో ఓటమి భయంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దేశం విడిచి పారిపోయేందుకు ప్రయత్నాలు చేసుకుంటున్నారని తెలుగుదేశం పార్టీ మీడియా కోఆర్డినేటర్ బోళ్ళ సతీష్‌బాబు ఆరోపించారు. జగన్ దేశం విడిచిపోకుండా సీబీఐ, ఈడి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజోలు అసెంబ్లీ నియోజకవర్గ జనసేన అభ్యర్థి దేవ వరప్రసాద్‌తో కలిసి టీడీపీ-జనసేన కూటమి అభ్యర్థుల విజయం కోసం గురువారం రాజోలు, శివకోటి గ్రామాలలో నిర్వహించిన రోడ్ షోలో సతీష్‌బాబు పాల్గొన్నారు. శివకోటిలో సతీష్‌బాబు మీడియాతో మాట్లాడుతూ టీడీపీ-జనసేన-బిజెపి కూటమి ఏపీ రాజకీయాలలో సరికొత్త ప్రభంజనం సృష్టిస్తోందన్నారు. ప్రతీ ఎన్నికలలో సానుభూతి రాజకీయాలతో లబ్ధిపొందాలని జగన్ ప్రయత్నిస్తున్నారని ఆయన విమర్శించారు. రాజశేఖరరెడ్డి మరణాన్ని రాజకీయం చేసి 2014



ఎన్నికలలో లబ్ది పొందాలని చూసిన జగన్‌రెడ్డికి విభజన అనంతర పరిణామాలతో రాష్ట్ర ప్రజలు చెక్ పెట్టారని గుర్తు చేశారు. 2019 ఎన్నికలలో కోడికత్తి డ్రామాతో పాటు, బాబాయ్ వివేకానంద రెడ్డి హత్యను టీడీపీకి అంటగట్టి జగన్ లబ్ది పొందారని సతీష్‌బాబు ధ్వజమెత్తారు. ఈ ఎన్నికలలోనూ సానుభూతి డ్రామా కోసం జగన్ ప్రణాళికలు రచించారని, అది గమనించే ఆయన తల్లి విజయమ్మ ప్రాణభయంతో విదేశాలకు వెళ్లిపోయారని ఎద్దేవా చేశారు. చివరికి సానుభూతి కోసం గులకరాయి డ్రామా ఆడి జగన్ అభాసుపాలయ్యారన్నారు. ఈ ఎన్నికలలో సానుభూతి కోసం జగన్‌రెడ్డి చేసిన అన్ని ప్రయత్నాలూ విఫలమయ్యాయన్నారు. మోదీ గ్యారంటీ.. చంద్రబాబుపై నమ్మకం.. పవన్ కళ్యాణ్ త్యాగం.. కలగలసి ఏపీలో ఎన్డీయే విజయఢంకా మోగించడం ఖాయమైందన్నారు. ఇక ఓటమి ఖాయమని గుర్తించిన జగన్ పలాయనానికి ప్రయత్నాలు చేసుకుంటున్నారని ఆయన ఆరోపించారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్మోహన రెడ్డికి ఇదే ఆఖరి ఛాన్స్ అని, ఏపీ ప్రజలు మరో ఛాన్స్ ఇవ్వబోరని చెప్పారు.

# జగన్‌రెడ్డినే పెద్ద పెత్తందారు

## ఐదేళ్ల పాలనలో విద్యా వ్యవస్థ సర్వనాశనం

## సగం ఇళ్లు కూడా పూర్తికాని పరిస్థితి ◆ ముస్లీమ్‌లను రెచ్చగొట్టే ప్రయత్నం

అమరావతి, చైతన్యరథం: తనకున్న అవలక్షణాలను ఎదుటివారికి అంటగట్టి తానేదో పెద్ద పునీతుడ్ని అని చెప్పుకోవడం జగన్‌రెడ్డికి అలవాటు. లక్షల కోట్ల రూపాయల దోచి తన బొక్కసాన్ని నింపుకొని, అవినీతి ఆరోపణలపై కేసులను ఎదుర్కొంటూ చంద్రబాబు వద్ద దోచుకున్న సొమ్ము ఉందంటూ నిసిగ్గుగా ప్రచారం చేస్తుంటాడు. అలాంటిదే గురువారం రాజంపేటలో నిర్వహించిన ఎన్నికల సభలోనూ అబద్దాన్ని వల్లె వేశాడు. చంద్రబాబుది, ఆయన కూటమిది పెత్తందార్ల కూటమి అట. వాస్తవానికి జగన్‌రెడ్డినే పెద్ద పెత్తం దారు. ఆయన మానసిక తత్వమే అటువంటి ఆలోచన లో నిండి ఉంది. ఈ ఐదేళ్ల కాలంలో అది పదే పదే చాలా సందర్భాల్లో రుజువయ్యింది. ఆయన, ఆయన చుట్టూ ఉన్న నాయకులంతా పెత్తందారీ పోకడలతో ఉన్నవారే. పేరుకు బీసీలకు, ఎస్సిలకు మంత్రి పదవు లు ఇచ్చినా.. వారిని స్వతంత్రంగా పని చేయనిచ్చింది లేదు. వారిపైన తన సామాజిక వర్గానికి చెందన పెద్ద రెడ్లను పెత్తనం చేయడానికి పెట్టాడు. రాష్ట్రంలోని ఒక్కో ప్రాంతాన్ని ఒక్కో రెడ్డికి అప్పజెప్పాడు. ఉత్తరాంధ్ర ఎస్వి సుబ్బారెడ్డి, ఉభయగోదావరి జిల్లాలు మిథున్ రెడ్డి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలను అయోధ్య రామిరెడ్డి, నెల్లూరును విజయసాయిరెడ్డి, రాయలసీమ ను పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి అప్పజెప్పారు. రాష్ట్ర మంతా వీరిదే పెత్తనం... ఏ మంత్రికి, ఏ ఎమ్మెల్యేకు ఎటువంటి అధికారాలు లేవు. ఇదే విషయమై ఉత్త రాంధ్రలో రాయలసీమ రెడ్ల పెత్తనమేంటని మంత్రి ధర్మాన ప్రసాదరావు బహిరంగంగానే ప్రశ్నించారు. తమకు గౌరవం లేదని, తాము పెత్తందారీ పోకడల కింద నలిగిపోతున్నామని వైసీపీకి చెందిన ఎస్సీ ఎమ్మె ల్యేలు చాలా మంది రాజీనామా చేసి బయటకు వచ్చా రు. వారు ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ ఆ నియోజకవర్గంలో ఉన్న రెడ్డి నాయకుడిదే పెత్తనమంతా అని, అతని కింద గులాంగిరి చేయాల్సి వచ్చిందని చెప్పారు. అలాగే గుంటూరు జిల్లా పార్టీ అధ్యక్షుడిగా దళితుడైన డొక్కా మాణిక్య వరప్రసాద్‌ను నియమించారు. కానీ నిర్ణయాలన్నీ అతనికి చెప్పకుండానే జరిగిపోయేవి. ఉత్సవ విగ్రహంలా పార్టీ పదవిలో ఉండడం తప్పితే తనకు ఎటువంటి అధికారాలు లేవని వాపోయిన డొక్కా మాణిక్యవరప్రసాద్ చివరకు వైసీపీకి రాజీనామా చేశాడు. ఒక ప్రభుత్వ కార్యక్రమంలో జగన్‌రెడ్డినే స్వ యంగా దళిత మంత్రి ఆదిమూలం సురేష్‌ను స్టేజీ నుండి దించేసి తన సామాజిక వర్గ నేత అయిన సుబ్బారెడ్డిని కూర్చొబెట్టాడు. నీతిఆయోగ్ సమావేశానికి వెళ్లేప్పుడు కేవలం తన సామాజిక వర్గ ఎంపీలను మాత్రమే వెంటపెట్టుకొని వెళ్లి ఎస్సి,బీసీ,ఎస్‌టీ ఎంపీ లను గేట్ దగ్గరే నిల్చొబెట్టి అవమానించాడు. జగన్‌రెడ్డి పాలనలో బలహీన వర్గాలపై దాడులు కూడా పెరిగి పోయాయి. మనుషులను చంపేసి ఇంటికి పార్సిళ్లు పంపే పరిస్థితి. మాస్క్ అడిగిన పాపానికి దళిత డాక్టర్ సుధాకర్‌ను పిచ్చివాణ్ని చేసి చివరకు చంపేశారు. దాదాపు 700 మంది బీసీలను పొట్టనపెట్టుకున్నారు. బలహీన వర్గాల పట్ల ఇన్ని అరాచాకాలకు ఒడిగడు తున్న నిజమైన పెత్తం దారు జగన్‌రెడ్డి.

### విద్యావ్యవస్థ సర్వనాశనం

ఈ ఐదేళ్లలో విద్యా వ్యవస్థలో గొప్ప సంస్కరణలు తీసుకొచ్చినట్లు జగన్‌రెడ్డి గొప్పలు చెప్పుకుంటున్నాడు. వాస్తవానికి కొత్త కొత్త ప్రయోగాలతో విద్యా వ్యవస్థను నాశనం చేశారు. సింగిల్ స్కూళ్లను తీసేశారు. అసంబద్ధంగా స్కూళ్ల విలీనం చేపట్టారు. దీంతో పాఠశాల్లో చేరే పిల్లల సంఖ్య గత చంద్రబాబు పాలనతో పోల్చుకుంటే దాదాపు 4 లక్షల మంది తగ్గిపోయారు. ఒకసారి బైజూస్ కంటెంట్ అని, మరోవైపు సిబిఎస్ఇ అని, ఈలోపే ఐబి సిలబస్‌ను ప్రవేశపెట్టి విద్యార్థులను గందరగోళానికి గురి చేశారు. కేంద్ర సంస్థలు చేసిన సర్వేల్లో రాష్ట్రంలోని విద్యార్థులు బేసిక్స్‌లో చాలా వెనకుబడి ఉన్నారు. అంకెలు, ఇంగ్లీష్ అక్షరాలు కూడా గుర్తుపట్టలేని స్థితిలో ఉన్నారని తేలింది. నాడు నేడు పనులతో కమీషన్లయితే దండుకున్నారు కానీ... నాణ్యతను మాత్రం గాలికొదిలేశారు. అందుకే రెండోఏడాదికే.. చేసిన పనుల్లో నాసిరకం నాణ్యత బయటపడింది.

22 లక్షల ఇళ్లు నిర్మించినట్లు కూడా జగన్‌రెడ్డి అబద్దాలు చెప్తున్నాడు. నిజానికి సగం కూడా ఇప్పటి వరకు పూర్తవ్వలేదు. అదే కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చిన గ్రాంట్లన్నీ వాడుకున్నారు. ఇళ్లు మాత్రం కట్టించలేదు. ఇదే విషయాన్ని రాష్ట్ర పర్యటనలో ప్రధాని మోదీ కూడా ప్రస్తావించారు. తామిచ్చిన ఇళ్లు పూర్తి చేయలేదని ప్రధాని ఆరోపించిన సంగతి తెలిసిందే.

ఇక ముస్లీమ్ రిజర్వేషన్లకు సంబంధించి కూడా టీడీపీపై అబద్ధపు ప్రచారాలు చేస్తున్నాడు. టీడీపీ బీజేపీతో పొత్తు పెట్టుకున్నప్పటికీ ముస్లీమ్‌ల ప్రయోజనాలకు ఎప్పుడూ భంగం కల్గించలేదు. పైగా వారికి అన్ని రకాలుగానూ అండగా ఉంది. నాలుగు శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నామని తెలిపింది. తమ ప్రభుత్వ హయంలో ఈ అంశంపై సుప్రీంకోర్టులో కేసు ఉండగా మంచి లాయర్లను పెట్టి వాదించినట్లు తెలిపింది. అయినప్పటికీ జగన్‌రెడ్డి అబద్దాలను ప్రచారం చేస్తున్నారు. కానీ జగన్‌రెడ్డి చెప్తున్న అబద్దాలను ఈసారి ప్రజలు నమ్మేందుకు సిద్ధంగా లేరు.

# దొడ్డిదారిన గెలిచేందుకు జగన్‌రెడ్డి కుట్రలు

- ఓటర్లు అప్రమత్తంగా ఉండాలి
- ప్రయివేట్ ఆస్తులను తనఖా పెట్టేందుకే కొత్త భూ చట్టం
- దిగిపోయే ముందూ భారీగా అప్పులు చేస్తున్న జగన్‌రెడ్డి
- టీడీపీ ఎంపీ కనకమేడల రవీంద్రకుమార్



ఢిల్లీ, చైతన్యరథం: స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి వ్యవస్థలను పనిచేయకుండా చేసి దొడ్డిదారిలో విజయాలు సాధించిన జగన్‌రెడ్డి ఈ ఎన్నికల్లోనూ అదే విధమైన కుట్రకు తెరలేపే అవకాశముందని టీడీపీ ఎంపీ కనకమేడల రవీంద్రకుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం నాడు ఢిల్లీలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ కుట్రను ఓటర్లే అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ఓటర్లు చైతన్య వంతులైన వైసీపీ కుట్రలను తిప్పికొట్టి వీలైనంత త్వరగా వెళ్లి ఓటు వేయాలని కోరారు. ప్రజల్లో మార్పు స్పష్టంగా కనిపిస్తుందని, అయితే ఈ మార్పు ద్వారా జగన్‌రెడ్డి లాంటి ముఖ్యమంత్రి మళ్లీ ఉద్భవించకుండా చేయాలని, దీనికి గొడ్డలి ఉపయోగించాల్సిన అవసరం లేదని, ఓటు అనే ఆయుధం ద్వారా ఎన్డీయేకు తిరుగులేని విజయాన్ని అందించాలని అన్నారు. ఆదివారం కూడా బ్యాంకులు ఓపెన్ చేసి ఉండాలన్న జగన్‌రెడ్డి విజ్ఞప్తుల వెనుకు కుట్ర దాగి ఉందన్నారు. ఆరోజున ప్రభుత్వ పథకాలకు సంబంధించిన డబ్బులను అకౌంట్లలో వేసి ప్రభుత్వ డబ్బుతో ఓట్లను కొనుగోలు చేయాలనే ప్రయత్నం ఉందన్నారు. దిగిపోయే ముందు కూడా జగన్‌రెడ్డి విపరీతంగా అప్పులు చేస్తున్నారని, నిన్ననే ఆర్‌బీఐ నుండి మూడు వేల కోట్ల రూపాయల అప్పు తెచ్చారని, మరో ఏడు వేల కోట్ల రూపాయల అప్పు తీసుకొచ్చేందుకు కూడా ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచి జగన్‌రెడ్డి దివాళా తీయించాడని అన్నారు. తన పాలనలోని చివరి 31 రోజుల్లో 13 వేల కోట్ల రూపాయల అప్పులు చేశారని తెలిపారు. ప్రభుత్వ ఆస్తులన్నింటినీ తనఖా పెట్టి అప్పులు తెస్తున్నారని, విశాఖలోని ప్రభుత్వ భూములను తనఖా పెట్టి 25 వేల కోట్ల రూపాయల అప్పు తీసుకున్నారని తెలిపారు. ఇక ప్రభుత్వ ఆస్తులు లేక...ప్రజల ఆస్తులను తాకట్టు పెట్టి రుణాలు తెచ్చుకోవాలనే ఆలోచన చేస్తున్నారని, అందుకే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకొచ్చారని విమర్శిం చారు. జగన్‌రెడ్డి అన్ని అబద్దాలే చెబుతున్నారని, రైల్వేజోన్ కార్యాలయానికి భూమినిచ్చామంటూ కూడా అబద్దాలు చెబుతున్నాడని అన్నారు. ఆయన చూపించిన భూమి నీళ్లలో మునిగిపోతుంది..వేరే భూమి ఇవ్వమని అడిగితే సమాధానం చెప్పలేదని చెప్పారు. చెప్పింది చేయకపోవడం..చేసేది చెప్పక పోవడం జగన్‌రెడ్డి నైజమని, మద్యపాన నిషేధం చేస్తానని అమలు చేయలేదని, అమరావతి రాజధాని నిర్మిస్తానని మూడు రాజధానులంటూ నాటకాల డాదని కనకమేడల రవీంద్రకుమార్ విమర్శించారు.

# మైనారిటీలకు అండగా ఉంటాం

## - విజయవాడలో పవన్ భరోసా



విజయవాడ: మైనారిటీల అభ్యున్నతికి కూటమి మ్యానిఫెస్టో తోడ్పడుతుందని, వారికి అండగా ఉంటామని జనసేనాని పవన్ కల్యాణ్ భరోసా ఇచ్చారు. విజయవాడలో కూటమి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులకు మద్దతుగా గురువారం రాత్రి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ... ఐదేళ్లలో వైకాపా ప్రభుత్వం ఎన్ని ఉద్యోగాలు ఇచ్చిందని ప్రశ్నించారు. సీఎం ఇంటికి కూత వేటు దూరంలో యువతిపై అత్యాచారం జరిగితే రెండేళ్లు దాటినా నిందితులను ఇంకా పట్టుకోలేదన్నారు. ఇచ్చిన సీపీఎస్ హామీని నిలబెట్టుకోలేని జగన్.. ముస్లిం రిజర్వేషన్లను కాపాడుతామంటున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో దాదాపు 30వేల మంది మహిళలు అదృశ్యమయ్యారు. వారి గురించి జగన్ ఏమాత్రం పట్టించుకోలేదు. హామీలను నెరవేర్చకుండా జగన్ మాట తప్పారు. కూటమి ప్రభుత్వం వచ్చాక యువతకు ఉపాధి కల్పించేలా పరిశ్రమలు ఏర్పాటు చేస్తాం. యువతలో ఉన్న నైపుణ్యం బయటకు తీయాలి. వారి ఆశలు, ఆకాంక్షలు అసెంబ్లీలో వినిపిస్తా" అని పవన్ తెలిపారు.

వంగవీటి రాధా సొంతగడ్డ విజయవాడలో జరుగుతున్న సభ కావడంతో ఆయన అభిమానులు ఉత్సాహంగా తరలివచ్చారు. దీంతో పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా పిలిచి మరీ రాధాకు మైక్ అందించారు. దాంతో సభకు హాజరైన ప్రజలు పెద్దఎత్తున హర్షధ్వానాలు చేశారు. రాధా తన ప్రసంగాన్ని నేరుగా ముఖ్యమంత్రిని విమర్శించడంతో మొదలుపెట్టారు. జగన్ రెడ్డి మాట్లాడితే బటన్ నొక్కాను అంటున్నారు... అయ్యా మీరెంత నొక్కేశారో కూడా ప్రజలందరికీ చెబితే బాగుంటుంది. తగ్గాను, తగ్గాను అని పవన్ కల్యాణ్ అంటున్నారు. ఎక్కడ తగ్గారని నేనంటున్నాను. జనసేనాని పవన్ ఒక్క పిలుపు ఇస్తే 175 నియోజకవర్గాల్లో జనసైనికులు అండగా నిలిచారు... అదీ ఆయన సత్తా అన్నారు. కాగా, రాధా ప్రసంగిస్తున్నంత సేపు ప్రజలు నినాదాలతో హోరెత్తించారు. ప్రజల్లో కనిపిస్తున్న ఆ ఉత్సాహాన్ని వేదికపై ఉన్న పవన్ కల్యాణ్ కూడా ఆస్వాదించారు. కూటమి ఎంపీ అభ్యర్థి కేశినేని చిన్ని, ఎమ్మెల్యే అభ్యర్థులు గద్దె రామ్మోహన్, సుజనాచౌదరి తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# అందమైన నగరంగా విశాఖ

## కూటమి గెలిస్తే కల నెరవేరుతుంది | అందుకు నేను హామీ: చంద్రబాబు

విశాఖపట్నం (చైతన్యరథం): విశాఖను అత్యంత అందమైన నగరంగా, నివాసయోగ్యమైన నగరంగా తీర్చిదిద్దుతానని చంద్రబాబు హామీ ఇచ్చారు. గురువారం రాత్రి నిర్వహించిన ప్రజాగళం సభలో మాట్లాడుతూ విశాఖ నార్త్‌లో అల్లూరి సీతారామరాజు విగ్రహం నుంచి ఎన్ఎస్టీఎల్ వరకు 60 అడుగుల రోడ్డు నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. తాగునీటి సమస్యను అధిగమించేందుకు ప్రతి ఇంటికి నీటి సరఫరా చేసామని, కొండ ప్రాంతవాసుల కోసం రక్షణగోడ నిర్మాణాలు పూర్తిచేస్తామన్నారు. విశాఖ ఈస్ట్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టి మురుగు సమస్యలు లేకుండా చేస్తామని, హుద్‌హుద్ సమయంలో నిర్మించతలపెట్టిన ఇళ్ల నిర్మాణాలు ఇప్పటికీ పూర్తి కాలేదు.. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే పూర్తి చేసామని హామీ ఇచ్చారు. విశాఖలో ఇంటి పట్టాలులేని వారందరికీ ఇళ్ల పట్టాలిసామని, విశాఖ సౌత్‌లో ఫిషింగ్ హార్బర్ ఆధునీకరించి మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని, పోర్టునుంచి వచ్చే కాలుష్యానికి నివారణ చర్యలు చేపడతామన్నారు. విశాఖను కాలుష్యరహిత నగరంగా తీర్చిదిద్దే బాధ్యత తీసుకుంటానన్నారు.

చెత్త నుంచి విద్యుదుత్పత్తి చేసేందుకు చేపట్టిన కార్యక్రమాలు పూర్తిచేసి విశాఖను సుందరమైన నగరంగా తీర్చిదిద్దుతామన్నారు విశాఖలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం, రోడ్లను ఆధునీకరణ, పరిశ్రమల్లో యువతకు ప్రాధాన్యత, విశాఖ వెస్ట్ నియోజకవర్గ టిడ్కో ఇళ్లలో మౌలిక వసతులు పెంపొందిస్తామని చెప్పారు. విశాఖను ఆదర్శవంతమైన నగరంగా తయారు చేసే బాధ్యత నాది. రూ.500 కోట్ల ప్రజా సొమ్ముతో ప్యాలెస్ కట్టుకున్న దొంగను ఇక్కడకు రానిస్తే మీ ఆస్తులు, మీ భూములకు రక్షణే లేకుండా పోతుంది. మీరందరూ దేశంలో ఎక్కడా వెయ్యని విధంగా 13వ తారీఖున 95 శాతం పోలింగ్ నమోదు చేసి తమ కర్తవ్యాన్ని నెరవేరుస్తామని, తద్వారా బాధ్యత కలిగిన పౌరుడిగా.. ప్రజా ప్రతినిధులకు కూడా బాధ్యత నేర్పిస్తామని మీరందరూ చెప్పాల్సిన అవసరం ఉంది. కమలం పువ్వు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో విష్ణుకుమార్ రాజును, సైకిల్ గుర్తుకు ఓటేసి ఎంపీ అభ్యర్థి భరత్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ రాష్ట్రంలో పరిస్థితి చూశాక సిట్టింగ్ ఎమ్మెల్సీగా ఉన్నప్పటికీ.. వైసీపీ కారణంగా లాభం లేదని ఎమ్మెల్సీకి రాజీనామా చేసి జనసేనలో చేరిన వ్యక్తి వంశీ. విశాఖ సౌత్లో గాజు గ్లాసుకు ఓటేసి వంశీకి భారీ మెజార్టీతో గెలిపించాలి. అనుభవజ్ఞుడైన గంటా శ్రీనివాసరావు భీమిలి నుంచి పోటీ చేస్తున్నారని, మంచి మెజార్టీతో గంటా శ్రీనివాసరావును గెలిపించాల్సిందిగా కోరుతున్నానన్నారు. విశాఖ ఈస్ట్‌లో సైకిల్ గుర్తుకు ఓటేసి రామకృష్ణబాబును భారీ మెజార్టీతో గెలిపించాలి. కూటమి అభ్యర్థులను గెలిపిస్తే.. నేను కూడా సుస్థిరమైన పాలన అందిస్తాం. మీ కోరికను నెరవేర్చగలుగుతామని చంద్రబాబు స్పష్టం చేశారు.















# అసలైన లౌకికవాది చంద్రబాబును ముస్లింలు గెలిపించుకోవాలి



- జమాత్ ఉలమ ఏ హింద్ అధ్యక్షుడు ఖాసిమి పిలుపు
- టీడీపీ అధినేతను కలిసి మద్దతు ప్రకటించిన సంస్థ అధ్యక్షుడు, సభ్యులు



అమరావతి: లౌకికవాదం, ప్రజాస్వామ్య విధానాలు పాటించే టీడీపీ అధినేత చంద్రబాబుకు ముస్లింలందరూ మద్దతు తెలియజేయాలని జమాత్ ఉలమ ఏ హింద్ జాతీయ అధ్యక్షుడు మౌలానా సుహైబ్ ఖాసిమి పిలుపు ఇచ్చారు. గతంలో అధికారంలో ఉన్న సమయంలో ముస్లింల అభివృద్ధి, సంక్షేమం కోసం చంద్రబాబు ఎంతగానో కృషి చేశారన్నారు. ఈ మేరకు జమాత్ ఉలమ ఏ హింద్ సంస్థ నాయకులతో కలిసి ఉండవల్లిలోని నివాసంలో గురువారం చంద్రబాబును కలిసి మౌలానా సుహైబ్ ఖాసిమి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా మౌలానా సుహైబ్ ఖాసిమి మాట్లాడుతూ...ఈ ఎన్నికల్లో టీడీపీకి అండగా నిలవాలని జమాత్ ఉలమ ఏ హింద్ సర్వసభ్య సమావేశంలో తీర్మానించామన్నారు. లౌకికవాదం, ప్రజాస్వామ్య విధానాలు పాటించే చంద్రబాబుకు మద్దతు తెలియజేయడం సంతోషకరమన్నారు. అంతే కాకుండా హైదరాబాద్‌ను ఐటీ హబ్‌గా తీర్చిదిద్ది దేశంలోనే ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారన్నారు. ముస్లింల సంక్షేమం, అభివృద్ధి కోసం టీడీపీ ప్రభుత్వం హజ్ హౌస్‌లు, షాదీఖానాలు, ఉర్దూఘర్‌లు నిర్మించారు. అదే విధంగా దుల్హన్ పథకం ద్వారా పేద ముస్లిం మహిళల పెళ్లికి అండగా నిలిచారు. రంజాన్ తోఫాను అందించారు. విదేశీ విద్య ద్వారా వందలాది మంది పేద ముస్లిం విద్యార్థులకు విదేశాల్లో చదువుకునే అవకాశం కల్పించారు. మొదటిసారిగా ఉర్దూని రెండో అధికార భాషగా ప్రకటించింది టీడీపీనే. ఉర్దూ స్పెషల్ డీఎస్సీ ఇవ్వడంతో పాటు అబుల్ కలాం ఆజాద్ నేషనల్ యూనివర్సిటీ కోసం 200 ఎకరాల స్థలాన్ని కేటాయించారు. కర్నూలులో డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీ ఏర్పాటు చేశారు. రాజకీయంగా ముస్లిం సమాజానికి తోడ్పాటును అందించారు. ముస్లింలకు స్వయం ఉపాధి కోసం మొదటి సారిగా మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్‌ని ఏర్పాటు చేసింది కూడా టిడిపినే. భారతరత్న ఏపీజే అబ్దుల్ కలాంని భారత రాష్ట్రపతిని చేయడంతో చంద్రబాబు కీలక పాత్ర పోషించారు. దేశంలోనే మొదటిసారిగా ఇమామ్, మౌజన్‌లకు గౌరవ వేతనాలు ఇచ్చారు. ఇలాంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన టీడీపీకి యావత్ ముస్లిం సమాజం వెన్నుదన్నుగా ఉంటుంది. అందుకే చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క ముస్లిం సోదరుడిపై ఉందని పిలుపునిస్తున్నాను. చంద్రబాబు సీఎం అయితేనే ప్రజలకు, రాష్ట్రానికి మేలు జరుగుతుంది. రాష్ట్ర భవిష్యత్‌ను తీర్చిదిద్దే శక్తి సామర్థ్యాలు చంద్రబాబుకు ఆ అల్లా మీకు ప్రసాదించాలని మనస్ఫూర్తిగా ప్రార్థన చేస్తున్నానన్నారు.

---

భిన్నత్వంలో ఏకత్వ స్ఫూర్తిని

## నిలబెట్టాలి

- శ్యామ్ పిట్రోడా వ్యాఖ్యలు సిగ్గుచేటన్న చంద్రబాబు
- దక్షిణాది వారికి ప్రత్యేక సంస్కృతి, గుర్తింపు ఉన్నాయని స్పష్టీకరణ

అమరావతి: భారత్‌లో తూర్పు ప్రాంతం వారు చూడ్డానికి చైనా వారిలా, దక్షిణాది వారు ఆఫ్రికా వారిలా ఉంటారని కాంగ్రెస్‌పార్టీ నేత శ్యామ్ పిట్రో డా చేసిన వ్యాఖ్యలను టీడీపీ అధినేత చంద్రబాబు తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు సామాజిక మాధ్య మం ఎక్స్ వేదికగా గురువారం చంద్రబాబు స్పం దించారు. భారత రాజకీయాలలో ఉన్నవారు, వాటిని ప్రభావితం చేసేవారంతా భారతదేశ అంత: సూత్ర మైన భిన్నత్వంలో ఏకత్వం అనే స్ఫూర్తిని నిలబెట్టా లని కోరారు. దక్షిణాది వారికి ఓ ప్రత్యేకమైన సంస్కృతి, గుర్తింపు ఉన్నాయన్నారు. అదేవిధంగా ఆఫ్రికా వారికి కూడా తమదైన సొంత గుర్తింపు ఉందని చెప్పారు. మనం దేశంలో వివిధ రాష్ట్రాలకు చెందినవారమైనప్పటికీ ముందు మనమంతా భారతీ యులమేనని చంద్రబాబు పునరుద్ఘాటించారు. వ్యక్తుల గుర్తింపును వారి వేషధారణ, రూపం, చర్మపు రంగు వంటి వాటితో కుదించి పోల్చడం నిజంగా సిగ్గు చేటని విమర్శించారు. ఇటువంటి తిరోగమన, జాత్యహంకార వ్యాఖ్యలు సమర్థనీయం కాదని, శ్యామ్ పిట్రోడా చేసిన విభజన వాద, జాత్యహం కార వ్యాఖ్యలకు నాగరిక సమాజంలో తావులేదని చంద్రబాబు స్పష్టం చేశారు.

---

# భారీ మెజార్టీతో గెలుస్తా

- ఎక్కడికి వెళ్లినా మంగళగిరికి ఏం చేయాలనే ఆలోచిస్తా
- చంద్రబాబు నేర్పింది.. సేవ చేసే గుణం, అహర్నిశలు కష్టపడటం
- మంగళగిరి 8,9 వార్డుల రచ్చబండ కార్యక్రమంలో నారా లోకేష్



మంగళగిరి(చైతన్యరథం): చంద్రబాబునాయుడి నియోజకవర్గం కుప్పం, మామయ్య బాలకృష్ణ నియోజకవర్గం హిందూపూర్ తరహాలో మంగళగిరిలో అత్యధిక మెజార్టీతో గెలుస్తానని నారా లోకేష్ ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరి పట్టణంలోని 8,9 వార్డుల్లో గురువారం నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో యువనేత పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.. ప్రజలు గుండెపై చేయి వేసుకుని ఆలోచించాలి. మంగళగిరిలో నేను చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పది శాతం కూడా ఆళ్ల రామకృష్ణారెడ్డి, మురుగుడు హనుమంతరావు కుటుంబాలు చేయలేదు. నేను ఎక్కడికి వెళ్లినా మంగళగిరికి ఏం చేయాలనే ఆలోచిస్తా. ప్రతిపక్షంలో ఉండి 29 సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. రేపు అధికారంలోకి వచ్చిన తర్వాత భూగర్భ డ్రైనేజీ నిర్మాణంతో పాటు ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షితమైన తాగునీరు అందిస్తాం. నేను గెలిచిన తర్వాత చేసే మొదటి పని దశాబ్దాలుగా ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న వారికి శాశ్వత పట్టాలు అందించడం. నిరుపేదలకు సొంత ఇంటి కల నెరవేరుస్తా. నియోజకవర్గంలో 20వేల ఇళ్లు నిర్మిస్తాం. 2019లో గెలిచిన ఆళ్ల రామకృష్ణారెడ్డి వ్యాపారులు, స్వర్ణకారులను వేధించారు.

జీఎస్టీ దాడులు చేయించి భయభ్రాంతులకు గురిచేశారు. గత ఐదేళ్లుగా నేను ఎవరినీ ఇబ్బంది పెట్టలేదు. చంద్రబాబునాయుడు ఒక్కటే నేర్పారు.. సేవ చేసే గుణం, అహర్నిశలు కష్టపడటం. మీ తరఫున పోరాడుతున్న నాపై 29 కేసులు పెట్టారు. మంగళగిరిలో 53,500 ఓట్ల భారీ మెజార్టీతో తనను గెలిపించాలని ప్రజలను కోరారు.







# మంగళగిరి ప్రజల మద్దతు లోకేష్‌కే



- భారీ మెజార్టీతో గెలుపు ఖాయం
- నియోజకవర్గ రూపురేఖలు మార్చి అభివృద్ధి పథం వైపు నడిపిస్తారు
- విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబునాయుడు
- భవిష్యత్ తరాలు బాగుండాలంటే తిరిగి ముఖ్యమంత్రి కావాలి
- ఎన్నికల ప్రచారంలో లోకేష్ కుటుంబసభ్యులు

మంగళగిరి టౌన్(చైతన్యరథం): మంగళగిరి నియోజకవర్గంలో ప్రజా మద్దతు యువనేత నారా లోకేష్‌కే ఉందని, అత్యంత భారీ మెజార్టీతో గెలుపు ఖాయమని ఆయన కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. లోకేష్‌కు మద్దతుగా మంగళగిరి పట్టణం 16,18 వార్డుల్లో గురువారం కుటుంబసభ్యులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు, మహిళలు వారికి ఘనస్వాగతం పలికారు. ఇంటింటికి తిరుగుతూ కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ, సూపర్-6 కార్యక్రమాలను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. చిరువ్యాపారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల్లో నారా లోకేష్, గుంటూరు ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్‌తో పాటు కూటమి విజయం ఆవశ్యకతను ప్రజలకు వివరించారు.

### భవిష్యత్ కోసం బాబు: నందమూరి సుహాసిని

ఈ సందర్భంగా నందమూరి సుహాసిని మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబునాయుడును తిరిగి ముఖ్యమంత్రిని చేసుకునేందుకు ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ప్రతి ఓటు అమూల్యమైనదన్నారు. ప్రజల భవిష్యత్‌తో పాటు వారి పిల్లల భవిష్యత్ బాగుండాలంటే కూటమి ప్రభుత్వం విజయం సాధించాలన్నారు. చంద్రబాబునాయుడు విజన్ అందరికీ తెలుసుని, సైబరాబాద్‌ను నిర్మించిన ఘనత ఆయనకే దక్కుతుందున్నారు. నేడు ప్రపంచ పటంలో హైదరాబాద్ నిలిచిందంటే చంద్రబాబు నాయుడు ముందుచూపే కారణమన్నారు. రాష్ట్రంలో మాత్రం అభివృద్ధి నిలిచిపోయిందని, ప్రజలు విజ్ఞతతో ఆలోచించి కూటమి ప్రభుత్వాన్ని గెలిపించాలని కోరారు. అప్పుడే యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలతో పాటు ప్రజలకు మెరుగైన సంక్షేమం, అభివృద్ధి ఫలాలు అందుతాయన్నారు. మంగళగిరిలో కూటమి అభ్యర్థి నారా లోకేష్, గుంటూరు ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్‌ను గెలిపించాలని ప్రజలను సుహాసిని కోరారు.

### కూటమి ప్రభుత్వంతోనే మహిళా సంక్షేమం

రాష్ట్రంలో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ప్రభు త్వం ద్వారానే మహిళా సంక్షేమం సాధ్యమని సుహాసిని పేర్కొన్నారు. 18నుంచి 59 ఏళ్ల మహిళలకు నెలకు రూ.1500 అందించడంతో పాటు తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా ఒక్కొక్కరికి రూ.15 వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఏడాదికి ఉచి తంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించనున్నట్లు వెల్లడించారు. చంద్రబాబునాయుడు డ్వాక్రా సంఘాలను స్థాపించి మహిళలను శక్తివంతంగా తయారుచేశారని, కూటమి ప్రభుత్వంలోనూ మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తారని సుహాసిని తెలిపారు.

### భారీ మెజారిటీ ఖాయం: గారపాటి శ్రీనివాస్

ఎన్టీఆర్ మనవడు గారపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ.. మంగళగిరి నియోజకవర్గంలో నారా లోకేష్‌కు మద్దతుగా కుటుంబ సభ్యులందరం మూడు రోజులుగా ఎన్నికల ప్రచారం చేస్తున్నామన్నారు. కచ్చితంగా ప్రజల స్పందన లోకేష్ వైపే ఉందని..మంగళగిరి నియోజకవర్గం నుంచి అత్యంత భారీ మెజార్టీతో గెలుస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. గత ఐదేళ్లుగా అధికారంలో లేకపోయినా లోకేష్ ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని... వైద్య, విద్య, ఇతర కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లారన్నారు. మంగళగిరి నియోజకవర్గ రూపురేఖలు మార్చి, అభివృద్ధి పథంవైపు తీసుకెళ్లాలంటే ఎమ్మెల్యే అభ్యర్థి నారా లోకేష్, పార్లమెంట్ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రజలు తమ రెండు ఓట్లు సైకిల్ గుర్తుపై వేసి చంద్రబాబు నాయకత్వాన్ని బల పర్చాలని విజ్ఞప్తి చేశారు. చంద్రబాబునాయుడు తిరిగి ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళతారన్నారు.

ఈ కార్యక్రమంలో గారపాటి లోకేశ్వరి, నందమూరి మాధవి మణి, కంఠమనేని శ్రీనివాస్ ప్రసాద్, డి.కవిత ప్రసాద్, డి ప్రసాద్, గొరినేని చంద్ర, గొరినేని శాంతి, వల్లూరిపల్లి దుర్గాప్రసాద్, వల్లూరిపల్లి శారద, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.















చైతన్యరథం

# రాక్షసపాలనలో అమరావతి సర్వనాశనం

## - విరుచుకుపడ్డ కూటమి నేతలు -

- మూడు ముక్కలాటతో రాష్ట్రాన్ని ముంచేసిన జగన్ రెడ్డి
- అమరావతి నిర్మాణం జరిగి ఉంటే లక్షల కోట్ల ఆదాయం, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు
- అభివృద్ధి వికేంద్రీకరణ పేరుతో ప్రజలను మోసం చేసిన జగన్ రెడ్డి
- భూములను దోచుకునేందుకు విశాఖలో రాజధాని అంటూ ప్రకటన
- రాజధాని కోసం 33 వేల ఎకరాల భూములిచ్చిన రైతులు
- మిగులు భూములతో రాష్ట్రానికి రూ.3 లక్షల కోట్ల ఆదాయం
- అమరావతే రాజధాని అని స్పష్టం చేసిన కేంద్రం
- కూటమి ప్రభుత్వంలో శరవేగంగా అమరావతి నిర్మాణం

*అమరావతి(చైతన్యరథం): జగన్ రెడ్డి రాక్షస మనస్తత్వంతో రాజధాని అమరావతిని విధ్వంసం చేశాడని.. అభివృద్ధి వికేంద్రీకరణ పేరుతో మూడు ముక్కలాట ఆడి.. మూడు ప్రాంతాల ప్రజలను మోసం చేశాడని.. కూటమి నేతలు మండిపడ్డారు. భూములు దోచుకునేందుకు విశాఖ రాజధాని అంటూ ఋషులు నడియాడిన రుషి కొండకు గుండు కొట్టాదన్నారు. ప్రజలకు జగన్ మోసం అర్థమయిందని.. వచ్చే ఎన్నికల్లో జగన్ రెడ్డికి బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. జగన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసేది విశాఖలో కాదని సెంట్రల్ జైల్లో అని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక అమరావతి నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. మంగళగిరి టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో కూటమి నేతలు గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ చేసిన విధ్వంసంపై విరుచుపడ్డారు.*

### రాక్షసపాలనలో అమరావతి సర్వనాశనం: వర్ల



టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య మాట్లాడుతూ అసత్యపు మాటలు, అబద్ధాలతో ఒక్క ఛాన్స్ అని రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టి జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాడన్నారు. దేవతల రాజధాని అమరావతిలా అన్ని సౌకర్యాలతో కూడిన రాజధానిని నిర్మించేందుకు మేధావులు, అన్నివర్గాలతో సంప్రదించి అమరావతి నిర్మాణానికి చంద్రబాబు పూనుకున్నారు. నాడు పవిత్ర గంగా జలం, పవిత్ర మట్టిని తీసుకు వచ్చి ప్రధాని మోదీ ఆశీర్వదించారు. ఢిల్లీని తలదన్నేలా రాజధాని అమరావతి ఉంటుందన్నారు. నాడు మోదీ తెలిపారు. చంద్రబాబు మీద విశ్వాసంతో అమరావతి రైతులు 33 వేల ఎకరాల భూములు ఇచ్చారు. నేడు రాక్షస మనస్తత్వంతో ఉన్న వ్యక్తి ముఖ్యమంత్రి కావడంతో రాజధాని అమరావతిని సర్వనాశనం చేశాడు. ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో ఒక్కసారి కూడా అమరావతి అనే మాట ఆయన నోట రాలేదు. మూడు రాజధానుల పేరుతో కుప్పిగంతులు వేశాడు. నియంతలాగా తాను చెపిందే జరగాలన్నట్లుగా ప్రవర్తించాడు. కాని ఇది ప్రజాస్వామ్య రాజ్యం అని హైకోర్టులో మొట్టికాయలు వేశాక జగన్ రెడ్డికి తెలిసింది. కేంద్రం అమవరావతే రాజధాని అని చెప్పకపోతే చట్టంలో శాశ్వతంగా అమరావతి పేరు లేకుండా చేసేవాడని వర్ల దుయ్యబట్టారు.

### రాష్ట్రాభివృద్ధికి చోదకశక్తి అమరావతి: గురజాల మాల్యాద్రి



టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి మాల్యాద్రి మాట్లాడుతూ అమరావతి అంటే 26 జిల్లాల యువతకు ఉద్యోగాలు ఉపాధి కల్పించే కేంద్రం అన్నారు. ప్రజా రాజధాని అమరావతి అంటే 16 వేల పంచాయతీలకు, రాష్ట్రంలోని 125కు పైగా ఉన్న పట్టణాల అభివృద్ధికి నిధులు సమకూర్చగలిగే కేంద్రం. అమరావతిలో 3 లక్షల కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూములు ఉన్నాయి. ఈ మూడు లక్షల కోట్ల నిధులతో రాష్ట్రాభివృద్ధి సాధ్యం. అదే ఇతర ప్రాంతాల్లో రాజధాని నిర్మాణం చేపట్టాలంటే ప్రభుత్వమే మరో 50 వేల కోట్లు ఖర్చు పెట్టాలి. ఇలా రాజధాని నిర్మాణానికి ప్రభుత్వ నిధులు ఖర్చుపెడితే ఇక రాష్ట్రంలో సంక్షేమం ఉండదు, సాగునీటి ప్రాజెక్టులు ఉండవు. రాష్ట్రంలో అభివృద్ధి ఉండదు. ప్రభుత్వ నిధులు అవసరం లేకుండా.. కేవలం అమవరావతిలో ఉన్న మిగులు భూముల ద్వారా వచ్చే నిధులతో, కేంద్రం నుండి వచ్చే నిధులతో అమరావతి నిర్మాణం జరుగుతుంది. అమరావతి నిర్మాణం అయితే అభివృద్ధి వికేంద్రీకరణ జరుగుతుంది. రాష్ట్రంలో యువతకు ఉపాధి ఉద్యోగాలను ప్రజా రాజధాని అమరావతి కల్పించగలుగుతుంది. నాడు చంద్రబాబు సైబరాబాద్‌ను నిర్మించడం వలన నేడు 30 లక్షల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు సైబరాబాద్ కల్పిస్తోంది. సైబరాబాద్ నుండి ప్రభుత్వానికి వేలాది కోట్ల రూపాయల ఆదాయం వస్తోంది. ప్రజారాజధాని ఏ ఒక్క ప్రాంతానికి చెందినది కాదని.. అమరావతి అనేది రాష్ట్ర అభివృద్ధికి నిధులు సమకూర్చగలిగిన కేంద్రం అని ప్రజలు గ్రహించారు. అమరావతిపై దాడి చేయడం, విధ్వంసం చేయడమంటే.. ఎస్సీ, ఎస్టీలపై దాడి చేడమే. అమరావతిలో 40% మంది ఎస్సీ, ఎస్టీలు ఉన్నారు. అమరావతి దళిత రాజధాని. అమరావతి పరిధిలో ఆరు ఎస్సీ నియోజకవర్గాలు ఉన్నాయి. అమరావతి చుట్టూ 100 కిలోమీటర్ల పరిధిలో దాదాపు 20 ఎస్సీ , ఎస్టీ అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. అమరావతికి సింహద్వారంగా ఉండే మంగళగిరి బీసీలకు కేంద్రం. అమరావతి అభివృద్ధి కావడమంటే మంగళగిరి బీసీల సౌభాగ్యం పెరగడం. అమరావతిని విధ్వంసం చేయడమంటే బీసీలను విధ్వంసం చేయడమే. అమరావతి చుట్టూ 9 లక్షల మంది మైనార్టీలు ఉన్నారు. అమరావతిపై దాడి చేయడమంటే క్రిస్టియన్లు, ముస్లింలపై దాడిచేయడమే అవుతుంది. అమరావతిపై దాడిచేయడమంటే విజయవాడ పరిసరాల్లో ఉండే కాపులు, వైశ్యులు, బ్రాహ్మణులపై దాడిచేయడమే. విశాఖలో భూములు కబ్జా చేసే కుట్రలతో ఇన్ని వర్గాలకు అన్యాయం చేయడం సమాజిక న్యాయం గొంతు కోయడమే. జగన్ దీనిని కమ్మరావతి అంటున్నాడు.. ఇది రెడ్డిరావతి కూడా. కమ్మల కంటే రెడ్లే ఎక్కువగా ఉన్నారు రెడ్లకే ఎక్కువ లబ్ధి జరుగుతుంది. కమ్మలకోసం అయితే గన్నవరంలో రాజధానిని పెట్టేవారు. చంద్రబాబు కులాలు, వర్గాలు చూడకుండా అందరి ఆమోదంతో రాష్ట్రం నడిబొడ్డున అమరావతి నిర్మాణం చేపట్టారు. మూడు ముక్కలాటతో రాజధానిని జగన్ రెడ్డి నాశనం జేశాడు. ప్రజలు ఇది గమనించి వచ్చే ఎన్నికల్లో రాక్షస పాలనకు బుద్ధి చెప్పాలని మాల్యాద్రి పిలుపు ఇచ్చారు.

### దోపిడీ కోసమే మూడు ముక్కలాట: లంకా దినకర్



బీజేపీ అధికార ప్రతినిధి లంకా దినకర్ మాట్లాడుతూ జగన్ రెడ్డి ఐదేళ్లపాలనలో ఆంధ్రుల కలల రాజధాని అమరావతి నిర్వీర్యమయిందని విమర్శించారు. మూడు ముక్కలాటతో మూడు ప్రాంతాల ప్రజలను మోసం చేశాడు. జగన్ రెడ్డి పాలనలో అభివృద్ధి శూన్యం. అవినీతి, అరాచకాలే రాజ్యమేలాయి. పెట్టుబడుల ఆకర్షణలో వెనుకబడి, అస్మదీయులకు భూములు కట్టబెట్టడంలో మాత్రం రాష్ట్రం ముందువరసలో ఉందన్నారు. దోపిడీలు, అవినీతి కోసం మాత్రమే మూడు రాజధానుల వాదనను జగన్ తీసుకువచ్చాడు. అమరావతిని నిర్వీర్యం చేసి రాష్ట్ర పురోగతిని అడ్డుకున్నాడు. అమరావతే రాజధాని అని బీజేపీ స్పష్టంగా చెప్పింది. ఉత్తరాంధ్ర అభివృదిపై జగన్‌రెడ్డికి చిత్తశుద్ధి లేదు. కమీషన్‌ల కోసం భోగాపురం ఎయిర్‌పోర్టు నిర్మాణాన్ని జగన్ రెడ్డి ఆలస్యం చేశారు. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే భోగాపురం ఎయిర్ పోర్టును పూర్తి చేసి ఉత్తరాంధ్రలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తాం. రాయలసీమను పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తాం. జగన్ రెడ్డి చర్యలతో ఏపీలో పెట్టుబడి పెట్టడానికి ఎవరూ ముందుకురావడంలేదు. అస్తవ్యస్త విధానాలతో రాష్ట్రంలో పారిశ్రామిక పురోగతిని జగన్ అడ్డుకున్నాడు. కేంద్రం మంజూరు చేసిన సంస్థలకూ దిక్కులేకుండా పోయింది. విశాఖ- చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్, బెంగుళూరు -చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్, బెంగుళూరు -హైదరాబాద్ ఇండస్ట్రియల్ కారిడార్ లకు సంబంధించి పారిశ్రామిక వాడలను అప్రూవ్ చేస్తే ఒక్క దానికి కూడా జగన్ రెడ్డి భూమి ఇవ్వలేదు. వెనుక బడిన ప్రకాశం కనిగిరి, చిత్తూరు ఏర్పేడులో రెండు నిమ్జ్ లకు అనుమతి ఇస్తే వాటి ఏర్పాటుకు జగన్ రెడ్డి భూమి కేటాయించలేదు. రాష్ట్ర ప్రగతిని జగన్‌రెడ్డి నిర్వీర్యం చేశాడని దినకర్ మండిపడ్డారు.

### మూడు రాజధానుల పేరిట మోసం: టీ శివశంకర్



జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ శివశంకర్ మాట్లాడుతూ.. రాజధాని చుట్టూ జగన్ రెడ్డి రాజకీయాలను తిప్పాడని విమర్శించారు. జగన్ రెడ్డి విశాఖలోనే ప్రమాణస్వీకారం చేస్తానని మేకపోతు గాంభీర్యంతో మాట్లాడుతు న్నాడు. అసెంబ్లీ, కౌన్సిల్‌లో ఏకగ్రీవంగా ఆమోదించిన రాజధాని అమరావతి. చట్టసభల్లో ఆమోదించాక వెనక్కి వెళ్లే హక్కు ఏ ప్రభుత్వానికి ఉండదు. జగన్ రెడ్డికి అభివృద్ధి వికేంద్రీకరణకు పాలనా వికేంద్రీకరణకు తేడా తెలియడంలేదు. మూడు రాజధానులతో అభివృద్ధి వికేంద్రీకరణ అంటూ జనాన్ని మోసం చేస్తున్నాడు. కార్యనిర్వాహక రాజధాని పేరుతో విశాఖలో వైసీపీ నేతలు యథేచ్ఛగా భూములు దోచుకున్నారు. రాష్ట్రాన్ని రాజధానిలేని రాష్ట్రంగా చేసిన జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని తక్షణమే ప్రజలు గద్దె దించాలి. జగన్ రెడ్డి నాటకాలను ప్రజలను గమనించి రాష్ట్ర భవిష్యత్ కోసం, యువత భవిష్యత్ కోసం కూటమిని గెలపించి రాక్షస పాలనను తరిమి కొట్టాలని శివశంకర్ పిలుపు ఇచ్చారు.

### అమరావతిపై విషం చిమ్మిన జగన్‌రెడ్డి: యామినిశర్మ



బీజేపీ అధికార ప్రతినిధి యామిని శర్మ మాట్లాడుతూ అమరావతి కోసం మహిళా రైతులు 1600 రోజుల నుండి ఆందోళన చేస్తుంటే పట్టించుకోని రాతి గుండె జగన్ రెడ్డిదని విమర్శించారు. జగన్‌రెడ్డి ఐదేళ్లపాలనలో అమరావతిపై విషం చిమ్మాడు. పాలనపై జగన్ రెడ్డికి అవగాహనలేదు. అమరావతి అభివృద్ధి కావడం జగన్ రెడ్డికి ఇష్టం లేదు. అభివృద్ధి వికేంద్రీకరణ అంటూ అమరావతిని నాశనం చేశాడు. రాష్ట్రానికి రావాల్సిన పెట్టుబడులు రాకుండా పోయాయి. రాజధాని నిర్మాణం పూర్తయి ఉంటే లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చేవి. యువతకు ఉద్యోగాలు వచ్చేవి. జగన్ రెడ్డి అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్రం పూర్తిగా నష్టపోయింది. కేంద్ర నిధులను కూడా వాడుకోలేదు. రైతుల సమస్యలను ఏనాడు పట్టించుకోలేదు. రాక్షస మనసు ఉన్న జగన్ రెడ్డి పాలనలో రైతులతో పాటు రాష్ట్ర ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కేంద్రం ఇచ్చే నిధుల మళ్లిస్తూ వాటికి జగన్ రెడ్డి స్టిక్కర్లు వేసుకుంటున్నాడు. కూటమి అధికారంలోకి వస్తే అమరావతిలో పెట్టుబడులు పెట్టేందుకు చాలా మంది ముందుకు వస్తారు. మహిళాభివృద్ధికి జగన్ రెడ్డి చేసింది ఏమిలేదు. జగన్ రెడ్డి బెదిరింపులతో రాష్ట్రంలో ఉన్నపరిశ్రమలు పారిపోయాయి. కూటమి అధికారంలోకి రాగానే కేంద్ర సహకారంతో పరిశ్రమలు ఏర్పాటవుతాయి. రాక్షసపాలనను తరిమి కొట్టి ప్రజలు కూటమిని ఆదరించాలని యామిని శర్మ పిలుపు ఇచ్చారు.

### సెంట్రల్‌జైలు సిద్ధంగా ఉంది: అజయ్ వర్మ



జనసేన నాయకులు అజయ్ వర్మ మాట్లాడుతూ..చంద్రబాబు వల్లనే రాజధాని నిర్మాణం సాధ్యమని భావించి 2014లో పవన్ కళ్యాణ్ మద్దతు ఇచ్చారన్నారు. చంద్రబాబు ఆ ఆశయాన్ని ముందుకు తీసుకు వెళ్లి 33 వేల ఎకరాలు సేకరించి రాజధాని నిర్మాణం ప్రారంభించారు. రాజధానిగా అమరావతికి మద్దతు తెలుపుతున్నానని, తాను ఇక్కడే ఇల్లు కట్టుకుంటున్నానని అబద్ధాలు చెప్పి అధికారం వచ్చాక మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడి రాష్ట్ర ప్రజలను జగన్‌రెడ్డి మోసం చేశాడు. జగన్ రెడ్డికి అవకాశం ఇస్తే విశాఖలో ప్రమాణ స్వీకారం అంటున్నాడు. జగన్ రెడ్డి ప్రమాణస్వీకారం చేయడానికి సెంట్రల్ జైల్ సిద్ధంగా ఉంది. అక్కడి వెళ్లి ప్రమాణ స్వీకారం చేసుకోవచ్చు. జగన్ రెడ్డి చేసిన అవకతవలు, అన్యాయాలు, దోపిడీని కూటమికి అధికారంలోకి వచ్చిన వెంటనే బయటపెడతాం. రాజధాని అమరావతి నిర్మాణం డబుల్ ఇంజన్ సర్కార్‌తో అత్యంత వేగంగా జరుగుతుంది. అమరావతి నిర్మాణం, రాష్ట్రాభివృద్ధి కోసం కూటమిని గెలిపించాలని ప్రజలకు అజయ్ వర్మ విజ్ఞప్తి చేశారు.

## జనసేనానికి అల్లు అర్జున్ మద్దతు



పిఠాపురం ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు సినీ పరిశ్రమకు చెందిన వారితో పాటు కుటుంబ సభ్యుల మద్దతు పెరుగుతోంది. ఈ క్రమంలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కూడా జనసేనానికి తన మద్దతు ప్రకటించారు. ఎక్స్ (ట్విటర్) వేదికగా పవన్‌కు మద్దతు తెలుపుతూ గురువారం బన్నీ ప్రత్యేకంగా ఓ ట్వీట్ చేశాడు. మీ ఎన్నికల ప్రయాణానికి నా హృదయపూర్వక శుభాకాంక్షలు. ప్రజాసేవ కోసం మీ జీవితాన్ని అంకితం చేయడాన్ని చూసి గర్విస్తున్నాను. ఒక కుటుంబ సభ్యుడిగా నా మద్దతు మీకు ఎప్పుడూ ఉంటుంది. మీరు కోరుకున్నది సాధించాలని ఆకాంక్షిస్తున్నా" అని అల్లు అర్జున్ ట్వీట్ చేశాడు. ఇప్పుడీ ట్వీట్ నెట్టింట వైరల్ అవుతోంది. ఐకాన్ స్టార్ అభిమానులు కూడా పవర్ స్టార్‌కు మద్దతు తెలుపుతున్నారు.

## రూ.8.38 కోట్ల నగదు స్వాధీనం

**- చెవిరెడ్డికి చెందినదిగా సమాచారం**

విజయవాడ: ఎన్నికల సందర్భంగా రాష్ట్ర సరిహద్దుల్లో చేస్తున్న తనిఖీల్లో ఎన్టీఆర్ జిల్లా గరికపాడు చెక్‌పోస్టు వద్ద భారీగా నగదు పట్టుబడింది. లారీలో భారీ మొత్తంలో తరలిస్తున్న నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన మొత్తం రూ.8 కోట్ల 36 లక్షల 78 వేలుగా పోలీసులు నిర్ధారించారు. ఈ ఘటనలో ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇలాఉంటే పోలీసులు ఈ లారీని తనిఖీ చేస్తున్న హడావుడిలోనే వెనుక ఉన్న మరో మూడు లారీలను వైసీపీ నేతలు తప్పించేశారు. పట్టుబడిన డబ్బు ఒంగోలు లోక్‌సభ వైసీపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డికి సంబంధించినదిగా సమాచారం.

## వైసీపీ జెడ్పీటీసీ మిల్లులో

**- 359 మద్యం సీసాలు స్వాధీనం**

పల్నాడు: ఎన్నికల కోసం వైసీపీ నేతలు భారీగా నిల్వ చేసుకున్న మద్యం డంప్‌లు బయటపడుతున్నాయి. పల్నాడు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గం రాజుపాలెం వైసీపీ జడ్పీటీసీ సునీతకు చెందిన మిల్లులో దాచిన మద్యం సీసాలను పోలీసులు గురువారం స్వాధీనం చేసుకున్నారు. రాజుపాలెం మండలంలోని కోటనెమలిపురిలోని సునీతకు చెందిన ముగ్గురాయి మిల్లులో మద్యం సీసాలు దాచినట్లుగా సమాచారం రావటంతో పోలీసులు తనిఖీలు చేసి, 350 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు.

## ఓటర్లకు డబ్బు పంపిణీ

**- వైసీపీ నేత అరెస్ట్**

ప్రొద్దుటూరు: కడప జిల్లా ప్రొద్దుటూరులో వైసీపీ నేతలు విచ్చలవిడిగా ఓటర్లకు డబ్బులు పంపిణీ చేస్తున్నారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఓటుకు రూ.2,500 నుంచి 3 వేల వరకు పంపిణీ చేస్తున్నారు. గురువారం డబ్బులు పంచుతుండగా వైసీపీ ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాదరెడ్డి అనుచరుడు సుదర్శన్‌రెడ్డిని పట్టుకున్న ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం పట్టుకుంది. అతడిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి, రూ.2.9 లక్షలు స్వాధీనం చేసుకున్నారు.

# ఓడిపోయే వైసీపీకి ఓటేసి వృథా చేసుకోవద్దు

**- ముస్లిం సమాజానికి మండలి మాజీ చైర్మన్ షరీఫ్ పిలుపు**

- **కేసుల భయంతో ఐదేళ్లు బీజేపీతో అంటకాగింది జగనే**
- **ఇప్పుడు ఎన్డీఏతో టీడీపీ పొత్తుపై వైసీపీ దుష్ప్రచారం**
- **రాష్ట్ర హితం కోసమే పొత్తు పెట్టుకున్న చంద్రబాబు**
- **జగన్ పార్టీ అబద్ధపు, అసత్య ప్రచారాలను ముస్లింలు నమ్మవద్దు**
- **టీడీపీ పాలనలోనే ముస్లిం సమాజానికి సంక్షేమం, అభివృద్ధి**
- **వైసీపీ ఓటు వేయాలని ముస్లిం మతపెద్దలు మసీదుల్లో చెప్పడం సరికాదు**
- **చంద్రబాబు మరోసారి సీఎం కావడం ఖాయం**



అమరావతి(చైతన్యరథం): ఓడిపోయే వైసీపీకి ఓట్లేసి ముస్లిం సమాజం తమ అమూల్యమైన ఓటును వృథా చేసుకోవద్దని శాసన మండలి మాజీ చైర్మన్ ఎంఏ షరీఫ్ అన్నారు. వైసీపీ నేతల ఒత్తిళ్లకు లొంగి మసీదుల్లో ముస్లిం మత పెద్దలు వైసీపీకి ఓటు వేయాలని చెప్పడం సరైన పద్ధతి కాదన్నారు. వచ్చే ఎన్నికల్లో గెలుపు ఎన్డీఏ కూటమిదేనని, చంద్రబాబు సీఎం కావడం ఖాయమన్నారు. గెలిచే పార్టీకి ముస్లింలను దూరం చేశామన్న అపవాదును ముస్లిం మత పెద్దలు తెచ్చుకోవద్దని హితవు పలికారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో షరీఫ్ గురువారం విలేకరులతో మాట్లాడుతూ వైసీపీకి ఓటమి భయం పట్టుకుందన్నారు. అందుకే అసత్య ప్రచారాలు చేస్తున్నా రు. అబద్ధాలు చెబుతున్నారు. ముస్లింలను మభ్య పెడు తూ, వారి ఓట్లను కొల్లగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. కొంత మంది ముస్లిం పెద్దలు మసీదుల్లో వైసీపీకి ఓటు వేయమని చెప్పడం తొందరపాటు, ఏకపక్ష నిర్ణయం. పవిత్రమైన మసీదుల్లో ఉన్న కమిటీ సభ్యులు వైసీపీ ప్రలోభాలకు లొంగి శుక్రవారం నమాజ్ సమయంలో వైసీపీకి ఓటు వేయాలని చెబుతున్నట్లుగా తెలిసింది. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. రాజకీయ విషయాలు మసీదుల్లో మాట్లడకూడదని షరీఫ్ అన్నారు.

### రిజర్వేషన్లకు ఢోకా లేదు

నేరుగా ఒక పార్టీకి కొమ్ముకాస్తూ వైసీపీకి ఓటు వేయమని ముస్లిం సమాజాన్ని మసీదుల్లో కోరడం ఎలక్షన్ కమిషన్ నిబంధనలకు కూడా విరుద్ధం. ఒకరిపై ఉన్న కోపం మరొకరిపై చూపడం సరికాదు. టీడీపీ మతసామరస్యం కాపాడిన పార్టీ. ముస్లింల సంక్షేమానికి కట్టుబడి ఉన్న పార్టీ. టీడీపీకి ఓటు వేస్తే బీజేపీకి ఓటు వేసినట్లుగా ప్రచారం చేస్తున్నారు. నాలుగు శాతం రిజర్వేషన్ రద్దవుతుందని ప్రచారం చేస్తున్నారు. నాలుగు శాతం రిజర్వేషన్ అనేది రాష్ట్రానికి సంబంధించిన అంశం. సుప్రీంకోర్టు పరిధిలో ఉన్న అంశం. సుప్రీంకోర్టు చర్యలు తీసుకునే వరకు ఎవరు కూడా రిజర్వేషన్‌ను రద్దు చేయడం కుదరదు. అందుకే చంద్రబాబు నాయుడు ముస్లిం సమాజం కోసం సుప్రీంకోర్టులో వాదనలు బలంగా వినిపించడానికి మంచి లాయర్లను పెట్టి నిధులు కేటాయించిన విషయాన్ని ముస్లిం సమాజం మరిచిపోకూడదని షరీఫ్ హితవు పలికారు.

### తొలినుంచీ బీజేపీ తొత్తుగానే జగన్

గతంలో ఎన్డీఏలో భాగస్వామిగా, అధికారంలో ఉన్నప్పుడే 2014 నుండి 2019 వరకు ముస్లింలకు 4% రిజ్వేషన్ నూటికి నూరు శాతం టీడీపీ అమలు చేసింది. ఇప్పుడు కూడా ముస్లింలకు 4% రిజర్వేషన్ యథాతథంగా ఉంటుంది. జగన్ రెడ్డి తన కేసుల కోసం మొదటనుంచీ బీజేపీకి తొత్తుగానే వ్యవహరిస్తున్నాడు. కాశ్మీర్‌లో 370 ఆర్టికల్ రద్దు విషయంలో, త్రిపుల్ తలాక్ చట్టం విషయంలో, సీఏఏ చట్టం చేసేటప్పుడు జగన్ రెడ్డి పార్టీ ఎంపీలందరూ పార్లమెంటులో బీజేపీకి మద్దతు తెలిపిన విషయాన్ని ముస్లిం సమాజం మరిచిపోలేదు. ఎన్ఆర్‌సీ చట్టం పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టలేదు. ఇంకా అది చట్టం కాలేదు. ఒక వేళ చట్టం అయినా ఎన్ఆర్సీ మూలంగా ముస్లిం సమాజానికి పౌరస త్వంలో ఎలాంటి ఇబ్బంది లేకుండా చంద్రబాబు చర్యలు తీసుకుంటారని షరీఫ్ భరోసా ఇచ్చారు.

ఐదేళ్లు బీజేపీతో అంటకాగిన జగన్ రెడ్డి, టీడీపీ నేడు బీజేపీతో పొత్తుపెట్టుకుంటే దానినొక బూచిగా చూపిస్తున్నారు. నేటికీ బీజేపీకి తొత్తుగానే వైసీపీ వ్యవహరిస్తోంది. మంత్రి అంబటి, ప్రభుత్వ సలహాదారు సజ్జల వ్యాఖ్యలే అందుకు నిదర్శనం. బీజేపిని విమర్శించే ధైర్యం జగన్ రెడ్డికి లేదు. బీజేపీకి సపోర్ట్ చేయను, కేంద్రంలో కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తానని జగన్ రెడ్డి చెప్పలగరా? ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు, పవన్‌లను మాత్రమే జగన్ విమర్శిస్తున్నారు. ఎక్కడ కూడా బీజేపీని, ఆ పార్టీ నేతలను విమర్శించే సహసం వైసీపీ చేయడంలేదని షరీఫ్ తప్పుబట్టారు.

### రాష్ట్ర హితం కోసమే పొత్తు

జగన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టాడు. ఉమ్మడి రాష్ట్రం నుంచి గతంలో పాలించిన నాయకులందరూ మూడున్నర లక్షల కోట్లు అప్పులు చేస్తే జగన్‌రెడ్డి ఒక్కడే పది లక్షల కోట్లు అప్పులు చేశాడు. రాష్ట్రంలో నేడు అప్పుల భారం రూ.14 లక్షల కోట్లకు చేరింది. రాష్ట్రంలో అభివృద్ధి లేదు, సంక్షేమం లేదు. ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేవు, పెట్టుబడులు లేవు. రాష్ట్రం పది సంవత్సరాలు వెనుకకు పోయింది. ఇది ముస్లిం సమాజం గమనించాలి. అప్పుల ఊబిలో కూరుకు పోయిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టడానికి, అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్ట్ నిర్మించడానికి, పరిశ్రమలు.. పెట్టుబడులు రాబట్టేందుకు కేంద్ర ప్రభుత్వం సహకారం కోసం మాత్రమే నేడు ఎన్డీఏతో టీడీపీ జతకట్టింది. రాష్ట్ర హితం తప్ప మరో ఉద్దేశం టీడీపీకి లేదు. బీజేపీ సిద్ధాంతాలు, విధానాలు, వారు మాట్లాడే అంశాలతో మాకు సంబంధంలేదు. టీడీపీది లౌకిక విధానం. మతసామరస్యాన్ని కాపాడటం, సమాజంలో ఉన్న పేదలను ధనికులను చేయడం టీడీపీ ధ్యేయం. పేదరికం లేని సమాజాన్ని సృష్టించడమే చంద్రబాబు లక్ష్యం. ముస్లిం మనోభావాలకు విఘాతం కలిగించేవారిని కట్టడి చేసిన చరిత్ర టీడీపీదని షరీఫ్ స్పష్టం చేశారు.

### ఓటును వృథా చేసుకోవద్దు

టీడీపీ పాలనలో 2014 నుండి 19 వరకు 14 ప్రతిష్టాత్మకమైన పథకాలను ముస్లింల సంక్షేమానికి టీడీపీ అమలు చేస్తే.. నేడు వైసీపీ ప్రభుత్వం ఆ పథకాలకు ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా నీరు గార్చింది. ముస్లింలపై దాడులు, హత్యలు, అత్యాచారాలు పెరిగాయి. ముస్లింలను తీవ్ర ఒత్తిడికి గురిచేసి ఆత్మహత్యలు చేసుకునేలా చేశారు. ఇలాంటి దుర్మార్గులైన వైసీపీ నాయకులు చెబుతున్న అబద్ధాలను నమ్మకండి. అధికారం టీడీపీదేనని పలు సర్వేలు స్పష్టంగా చెబుతున్నాయి. ఓడిపోయే వైసీపీకి ఓటేసి ఓటును వృథా చేసుకోవద్దు. ఎలాంటి ఇబ్బందులైనా చంద్రబాబును దాటి ముస్లిం సమాజం పైకి రావు. ఎన్నికల్లో ఒత్తిళ్లకు లొంగకుండా ఓటును వినియో గించుకోవాలి. అబద్ధాలు, అసత్య ప్రచారాలను తరిమి కొట్టి రాబోయే ఎన్నికల్లో ముస్లిం సమాజం మొత్తం టీడీపీకి ఓట్లు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని షరీఫ్ కోరారు.

# జగన్ కోసం పనిచేయాలంటూ మాజీ డీజీ బెదిరింపుల పర్వం

**మళ్లీ జగనే సీఎం... కెరీర్ కోల్పోవద్దు అంటూ ఫోన్లు - రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసిన టీడీపీ నేత బుచ్చిరాం ప్రసాద్**

అమరావతి (చైతన్యరథం): "మేం చెప్పిందేంటి.. మీరు చేస్తున్నదేంటి? మళ్ళీ జగనే సీఎం... కెరీర్ కోల్పోవద్దు. డీజీ ర్యాంకు వారి దుస్థితి చూస్తున్నారుగా.. జగన్‌కు అనుకూలంగా పనిచేయండి. లేదంటే అంతే సంగతులు." ఇది ఇటీవల బదిలీ అయిన ఇంటెలిజెన్స్ మాజీ డీజీ పీ.ఎస్.ఆర్ ఆంజనేయులు బెదిరింపుల పర్వం. తాను చెప్పినట్లు నడుచుకోకపోతే మీకు భవిష్యత్తు ఉండదని జిల్లా ఎస్పీలకు ఫోన్లు చేసి మరీ ఆయన బెదిరింపులకు పాల్పడుతున్నారు. గతంలో సైతం అధికార పార్టీకి అనుకూలంగా పనిచేయడంతో ప్రతిపక్షాల ఫిర్యాదుతో ఆయనపై ఇటీవల ఈసీ బదిలీ వేటు వేసింది. అయినా ఆయన మాత్రం ముఖ్యమంత్రికి వీర భక్తుడిగానే కొనసాగుతూ అధికార పార్టీకి సహకరించాలని రాష్ట్రంలోని జిల్లాస్థాయి ఎస్పీలకు ఫోన్లు చేసి హుకుం జారీ చేయడంతో పోలీసుల ఉన్నతవర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. అక్రమ, అనైతిక కార్యకలాపాలకు పాల్పడుతున్న పి.ఎస్.ఆర్



ఆంజనేయులుపై తగిన చర్యలు తీసుకోవాలని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుచ్చిరాం ప్రసాద్

డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఆయన వినతిపత్రం అందజేశారు. అనంతరం బుచ్చిరాం ప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ... ఎన్నికల విధుల నుంచి ఇటీవలే ఈసీ పీ.ఎస్.ఆర్ ఆంజనేయులను పక్కనబెట్టడంతో విజయవాడలోని ఒక హోటల్‌లో ప్రత్యేక గది తీసుకుని ఉంటూ జగన్‌కు అనుకూలంగా పనిచేయాలని బెదిరించడం దారుణమన్నారు. తన గన్ మెన్లను, అత్యంత సన్నిహితులను దూరంగా ఉంచి... ఒంటరిగా వ్యవహారాలు నడిపిస్తున్నారని, ప్రభుత్వ వాహనాన్ని వదలి ప్రైవేటు వాహనాన్ని ఉపయోగిస్తూ హోటల్ రూమ్ నుంచి ఎప్పుడో అవసరానికి మాత్రమే బయటకు వెళ్తూ పనులు చక్కబెట్టే ప్రయత్నం చేస్తున్నారని బుచ్చిరాం ప్రసాద్ ఆరోపించారు. అధికార పార్టీకి అనుకూలంగా పనిచేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని బుచ్చిరాం ప్రసాద్ తన ఫిర్యాదులో కోరారు.

## విశాఖ- ఐటీ, ఫార్మా, ఫిన్ టెక్ కంపెనీలు

అమరావతిలో గ్రీన్‌ఫీల్డ్ రాజధాని నిర్మించతలపెట్టిన చంద్రబాబు, విశాఖపట్నాన్ని ఆర్థిక రాజధానిగా తీర్చిదిద్దాలనుకున్నారు. విశాఖలో ఐటీ, ఫార్మా పరిశ్రమలను అభివృద్ధి చేయడానికి తగిన చర్యలు తీసుకున్నారు. విశాఖపట్నాన్ని ఫిన్‌టెక్ కేంద్రంగా మార్చాలనుకున్నారు. సన్‌రైజ్ రాష్ట్రంలో సన్‌రైజ్ సిటీగా విశాఖకు ఎనలేని ప్రాధాన్యత ఇచ్చారు, ఇన్వెస్టర్ల సదస్సులను విశాఖలోనే నిర్వహించి పెట్టుబడులకు గమ్యస్థానంగా చాటారు. పలు కంపెనీలు విశాఖ కేంద్రంగా కార్యక్రమాలు మొదలుపెట్టాయి.

వీటన్నిటికంటే ముందు... చంద్రబాబు అధికారంలోకి వచ్చిన కొద్ది నెలలకు, 2014 అక్టోబర్‌లో, విశాఖపట్నాన్ని హుద్‌హుద్ తుపాను అతలాకుతలం చేసింది. శరవేగంతో స్పందించిన చంద్రబాబు యంత్రాంగం యుద్ధప్రాతిపదికన సహాయ చర్యలు చేపట్టింది. ముఖ్యమంత్రి నగరంలో దెబ్బతిన్న మౌలిక సదుపాయాలను పునరుద్ధరించే వరకు అక్కడే ఉన్నారు. విపత్తు సహాయక చర్యలలో ఒక పాఠంగా మిగిలిపోయారు.



## ఆదరణ, బలహీన వర్గాల స్వావలంబన

ఒక మనిషికి ఒక చేప ఇచ్చి ఆరోజుకు తిండి పెట్టేకంటే... అతనికి చేపలు పట్టడం నేర్పిస్తే జీవితాంతం తనను తాను పోషించుకుంటాడన్నది చైనా సూక్తి. వేల సంవత్సరాల క్రితమే సమాజానికి దిశానిర్దేశం చేసిన సూక్తి ఇది. సంక్షేమం అంటే ఆ రోజుకి తిండి పెట్టడమే అనే భ్రమను ఆధునిక భారతదేశంలో... ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చూస్తున్నాం. అయితే అందుకు చంద్రబాబు భిన్నం. ప్రజల్లోని నైపుణ్యాలకు అనుగుణంగా వారికి అవకాశాలు కల్పించడం, నైపుణ్యాలు లేనిచోట వాటిని కల్పించడం చంద్రబాబు విధానం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే చంద్రబాబు బడుగు బలహీనవర్గాల ప్రజలు తమ కాళ్లమీద తాము నిలబడే విధంగా ప్రోత్సహించడానికి 'ఆదరణ' ప్రవేశపెట్టారు. స్వయం ఉపాధికి అవసరమైన పరికరాలను పెద్ద మొత్తంలో పంపిణీ చేశారు. బెస్ట్ అవైలబుల్ స్కూళ్లు, విదేశీ విద్యవంటి పలు పథకాలను ప్రవేశపెట్టారు.

## 'విశాఖ' వైఫల్యం, భూ దోపిడీ, విధ్వంసం

కొత్త రాజధాని అమరావతిని శైశవ దశలోనే సమాధి చేసి వైబ్రంట్ సిటీ విశాఖపై కన్నేశారు జగన్. విశాఖపట్నాన్ని పరిపాలనా రాజధానిని చేస్తానని ఆయన చెప్పి 4 సంవత్సరాల 4 నెలలు దాటింది. అమరావతిని పాక్షికంగా శిథిలం చేయగలిగారుగానీ, రాజధానిని విశాఖకు మార్చలేకపోయారు. ఉత్తరాంధ్ర ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు రాజధానిని మార్చడంలో విఫలమైన జగన్, విశాఖను దోచుకోవడంలో మాత్రం సఫలమయ్యారు. జగన్, ఆయన పాలెగాళ్ళు విశాఖ నగరం, చుట్టుపక్కల కనిపించిన భూములను కబ్జా చేయడం మినహా ఇక్కడ తలపెట్టిన మంచి పనీ లేదు. ఈ విషయంపై స్వయంగా వైసీపీ మంత్రి ఒకరు హెచ్చరించిన సంగతి తెలిసిందే. నిజానికి విజ్ఞులైన విశాఖ ప్రజలకు జగన్ తత్వం ఎప్పుడో అర్థమైంది. 2014లో జగన్ తన తల్లి విజయలక్ష్మిని విశాఖపట్నం లోక్‌సభ స్థానంలో పోటీకి నిలిపినప్పటి నుంచే ఆయన ఉద్దేశాలను అనుమానించారు. ఓడించారు. 2019లో రాష్ట్రవ్యాప్తంగా జనాన్ని మభ్యపెట్టి జగన్ పార్టీ గెలిచినా విశాఖపట్నం ప్రజలు మాత్రం మళ్లీ జెల్ల కొట్టారు. అయినా విశాఖను వదలని జగన్, అధికారంలోకి వచ్చాక అధికారికంగాను, అనధికారికంగానూ దోపిడీ ప్రారంభించారు. ప్రభుత్వ భూములు తాకట్టు పెట్టారు. సొంతానికి ఆక్రమించారు. విశాఖ అంటే మొదట గుర్తొచ్చేది, ఆర్థిక నగరంగా ఎదగడానికి వెన్నెముకగా మారిన స్టీల్ ప్లాంటు. తన కేసుల మాఫీ కోసం ఆ మహా పరిశ్రమను, ఓడరేవులను అన్యాక్రాంతం గావించడానికి జగన్ విశ్వప్రయత్నాలు చేశారు. మొత్తంగా విశాఖ వెన్ను విరిచారు. ఇప్పుడు ఏకంగా అక్కడే తిష్ట వేయడానికి రుషికొండకు గుండుకొట్టి, పర్యావరణ విధ్వంసానికి పాల్పడ్డారు. మొత్తంగా జగన్ మూక విశాఖకు అతిపెద్ద విపత్తులా పరిణమించారు.

## స్వయం ఉపాధి పథకాన్నీ గాలికి

ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి రాష్ట్రంలో సబ్సిడీ రుణ పథకాలన్నిటినీ గాలికి వదిలేశారు. సంక్షేమ శాఖల పరిధిలో వివిధ కార్పొరేషన్ల ద్వారా అందే సాయం మొత్తం నిలిచిపోయింది. సబ్సిడీపై రుణాలు తీసుకొని స్వయం ఉపాధి కల్పించుకునే విధానానికే వ్యతిరేకం అన్నట్టుగా ఆయన పాలనా తీరు ఉంది. ప్రభుత్వ సాయం తీసుకొని స్వయంశక్తితో స్వావలంబన సాధించాలనే ఆత్మగౌరవ మార్గాన్ని మూసివేసి సంక్షేమానికి తప్పుడు భాష్యం చెబుతున్నారు. బలహీనవర్గాలను పరాధీనులుగా మార్చడానికి ప్రయత్నిస్తున్నారు. పేదలు స్వశక్తులైతే తన పెత్తందారీకి ముప్పు అనుకునే జగన్‌రెడ్డి, వారిని నిత్యం పేదరికంలోనే ఉంచాలనుకుంటాడు. అదేరీతిన వ్యవహరించాడు. బడుగు బలహీన వర్గాల ప్రత్యేక సమస్యలు, అవసరాల దృష్ట్యా వారి మేలు కోసం చంద్రబాబు ప్రవేశపెట్టిన వందల సంక్షేమ పథకాలను నిర్దాక్షిణ్యంగా రద్దు చేశారు.



బాబు హయాంలో రూపుదిద్దుకున్న విశాఖ మిలీనియం టవర్స్

## విభజన గాయానికి అభివృద్ధి మందు

### వేగంగా పెరిగిన ఆంధ్ర ఆర్థిక వ్యవస్థ

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో సేవల రంగం వాటా ఎక్కువ. వ్యవసాయ రంగం వాటా క్రమంగా తగ్గింది. దీంతో తలసరి ఆదాయం వేగంగా పెరిగింది. హైదరాబాద్ అభివృద్ధితో సేవల రంగం అధికంగా అక్కడే కేంద్రీకృతమైంది. రాష్ట్ర విభజనతో పన్నుల ఆదాయం సింహభాగం తెలంగాణకే దక్కింది. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయాధారిత రాష్ట్రంగా అవతరించింది. తలసరి ఆదాయం తగ్గింది. తక్కువ ఆదాయం... అధిక ఖర్చు. అప్పులతో ఏర్పాటైన అవశేష ఆంధ్రప్రదేశ్, చంద్రబాబునాయుడు నాయకత్వంలో త్వరగానే గాడినపడింది. అన్ని ప్రాంతాలు, అన్ని రంగాలు సమాంతరంగా అభివృద్ధి కావాలన్న లక్ష్యంతో ప్రణాళికలు రూపొందించారు చంద్రబాబు. ఓవైపు వ్యవసాయ- అనుబంధ రంగాలు, మరోవైపు పారిశ్రామిక కార్యకలాపాలు, సేవలరంగం వేగం పుంజుకోవడంతో రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జీఎస్‌డీపీ)లో భారీ పెరుగుదల నమోదైంది. చంద్రబాబు అధికారం చేపట్టక ముందు 2012-13లో వృద్ధి రేటు 0.32 శాతం కాగా, 2013-14లో 6.96 శాతంగా ఉంది. చంద్రబాబు పాలనా కాలంలో తొలి ఏడాది (2014-15లో) వృద్ధి రేటు 9.20 శాతానికి పెరిగితే, రెండో ఏడాది ఏకంగా 12.16 శాతానికి పెరిగింది. స్థిర ధరలలో అంత వృద్ధి రేటు అసాధారణం. 2016-17లో 8.34 శాతం, 2017-18లో మళ్లీ డబుల్ డిజిట్ గ్రోత్ (10.09 శాతం) నమోదైంది. మొత్తంగా చంద్రబాబు ఐదేళ్ల పాలనలో ఆంధ్రప్రదేశ్ జీఎస్‌డీపీ (స్థిర ధరలలో) 53.91 శాతం పెరిగింది. రెవెన్యూ లోటు, దాన్ని తగిన విధంగా కేంద్రం పూడ్చకపోవడం, ఆదాయం లేకపోవడం, రాష్ట్రానికి ప్రత్యేక కేటగిరి హోదా రాకపోవడం వంటి అననుకూలతల మధ్య కూడా డబుల్ డిజిట్ వృద్ధి సాధించారు చంద్రబాబు. వ్యవసాయం, అనుబంధ రంగాలలో భారీ వృద్ధి రేటు నమోదైంది. ఏ ప్రాంతంలో ఏ రంగంపై కేంద్రీకరించాలో ఆలోచించి.. ఆయా రంగాలపై నిర్దిష్టంగా ప్రణాళికలు రూపొందించుకోవడం, పనులు జరిగేలా పర్యవేక్షించడం, ఫలితాలు వచ్చేవరకు వెంటబడటం చంద్రబాబు చేసినట్టుగా మరెవ్వరూ చేయలేదేమో!

## విభజనకు మించిన విధ్వంస పాలన

### కరోనాకు ముందే పడకేసిన ఆర్థిక వ్యవస్థ

జగన్ ఐదేళ్ల పాలనలో జీఎస్‌డీపీ వృద్ధి రేటు (స్థిర ధరలలో) 31 శాతం మాత్రమే పెరిగింది. ఒక్క ఏడాది కూడా డబుల్ డిజిట్ వృద్ధి రేటు నమోదు కాలేదు. జగన్‌రెడ్డి ప్రభుత్వ గణాంకాల ప్రకారమే 2019-20 నుంచి 2023-24 వరకు గడచిన ఐదేళ్లలో వృద్ధి రేటు (స్థిర ధరలలో) వరుసగా 3.70శాతం, 1.52శాతం, 9.56శాతం, 6.81శాతం, 7.35శాతం నమోదైంది. ఇందులో చివరి 3 సంవత్సరాలవి తుది లెక్కలు కావు. స్థూలంగా... జగన్ ఐదేళ్ల పాలనా కాలానికి సంబంధించి జీఎస్‌డీపీ తుది లెక్కలు వచ్చేసరికి ఐదేళ్ల మొత్తం వృద్ధి 30 శాతానికి లోపే ఉంటుంది. కరోనా సంవత్సరం (2020-21)లో జీఎస్‌డీపీ తిరోగమించి మైనస్ 2.40 శాతంగా ఉంటుందని రెండవ సవరించిన అంచనాల్లో పేర్కొనగా, చివరికి 1.52 శాతం వృద్ధి నమోదైంది. ఇవన్నీ జగన్‌రెడ్డి ప్రభుత్వపు గణాంక విభాగం ఇచ్చిన లెక్కలే. కరోనా సంవత్సరం కూడా నెగెటివ్ గ్రోత్ నమోదు కాలేదంటే... మరి జగన్‌రెడ్డిని ఆపిందెవరు? కరోనాకు ముందు సంవత్సరమే వృద్ధి రేటు 3.7 శాతానికి ఎందుకు పడిపోయింది? కరోనా సంవత్సరపు 'లో-బేస్' తర్వాత కూడా డబుల్ డిజిట్ వృద్ధి రేటు కనిపించకపోవడానికి కారణం ఏమిటి?

ఈ ప్రశ్నలకు సమాధానాలు జగన్ రెడ్డి వద్ద లేవు. రాయలసీమ మొదలు ఉత్తరాంధ్ర వరకు ఆయన చేస్తున్న విధ్వంసాలే ఉన్నాయి. అమరావతిని, పోలవరాన్ని పాడుపెట్టి... పరిశ్రమలను వెళ్లగొట్టి, పెట్టుబడులకు రాష్ట్రాన్ని మరుభూమిగా మార్చడం వల్లనే సాధారణ సంవత్సరాల్లో కూడా వృద్ధి రేటు పతనమైంది. అయితే, ప్రతి ఏటా స్థిర ధరలలోనైతే 11 శాతానికి పైగా, ప్రస్తుత ధరల్లోనైతే 16 నుంచి 18 శాతం వరకున్న వృద్ధిరేటు అంచనాలను ప్రకటిస్తూ ప్రజలను మభ్యపెట్టే పని చేస్తున్నారు. తుది లెక్కలు వచ్చేసరికి... జగన్‌రెడ్డి ప్రభుత్వ ముందస్తు అంచనాలన్నీ గాలి మాటలేనని తేలిపోతోంది. విభజన గాయాల నుంచి కోలుకుంటున్న రాష్ట్రాన్ని విధ్వంస పాలనతో తిరోగమింపజేశాడు జగన్‌రెడ్డి. ఈ వినాశకుడికి వీడ్కోలు పలకకపోతే ఆంధ్రప్రదేశ్ చీకటియుగంలోకి వెళ్తుంది.

## వీధివీధికీ సిమెంట్ రోడ్లు

## రాష్ట్రమంతా ఎల్ఇడి వెలుగులు

చంద్రబాబు పాలనలో అభివృద్ధిని స్పష్టంగా చూపించిన అంశాల్లో రహదారులు ఒకటి. రాష్ట్ర రహదారులు, లింకురోడ్లే కాదు... గ్రామాల్లో చిన్న వీధులు, సందుల్లోనూ సిమెంటు రోడ్లు దర్శనమిచ్చాయి. వాటికితోడు ప్రతి వీధిలోనూ ఎల్ఇడి లైట్లు వెలుగులు నింపాయి. ఎల్ఇడి లైట్లను గృహాలకూ పంపిణీ చేశారు. మౌలిక సదుపాయాల కల్పనకు చంద్రబాబు ఇచ్చే ప్రాధాన్యతవల్ల రోడ్లు, విద్యుత్, రవాణా సదుపాయాలు మెరుగుపడ్డాయి.

## ఆ సిమెంటు రోడ్లే మిగిలాయి

సిమెంటు రోడ్లు దీర్ఘకాలం మన్నికగా ఉంటాయి కాబట్టి చంద్రబాబు హయాంలో నిర్మించిన చెక్కుచెదరలేదు. అవి వినా జగన్‌రెడ్డి హయాంలో నిర్మించినవి అరుదు. కాలక్రమంలో పునరుద్ధరించవలసిన రాష్ట్ర రహదారులు, పంచాయతీరాజ్ రోడ్లను జగన్‌రెడ్డి పట్టించుకోకపోవడంతో అవన్నీ గుంటలమయం అయ్యాయి. రాష్ట్ర రహదారులపై కూడా ప్రయాణం నరకప్రాయంగా మారింది. మౌలిక సదుపాయాలకు జగన్‌రెడ్డి ఏమాత్రం ప్రాధాన్యత ఇవ్వలేదు.



# ఎన్డీయే ప్రభుత్వంతోనే పంచాయతీలకు ఊతం



- కూటమి అధికారంలోకి వస్తే నిధులు, విధులు, అధికారాలు పునరుద్ధరిస్తాం
- విజయనగరంలో వై.వీ.బి రాజేంద్రప్రసాద్ ఎన్నికల ప్రచారం

విజయనగరం (చైతన్యరథం): వచ్చే ఎన్నికల్లో ఎన్డీయే ప్రభుత్వానికి ఓటు వేసి గెలిపించాలని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే స్థానిక సంస్థలకు నిధులు, విధులు, అధికారాలు పునరుద్ధరణ జరుగుతోందని ఏపీ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వై.వీ.బీ రాజేంద్రప్రసాద్ వ్యాఖ్యానించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం విజయనగరం పట్టణంలో ఎన్డీయే బలపరిచిన ఎంపీ అభ్యర్థి కలిశెట్టి అప్పలనాయుడుకు మద్దతుగా విజయనగరం పట్టణంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా వై.వీ.బీ మాట్లాడుతూ... వైసీపీ పాలనలో పంచాయతీరాజ్ వ్యవస్థ పూర్తిగా భ్రష్టు పట్టిందని, స్థానిక ప్రజాప్రతినిధులు ఉత్సవవిగ్రహాలుగా మిగిలిపోయారని అన్నారు. సర్పంచులకు, ఎంపీటీసీలకు, జడ్పీటీసీలకు, కౌన్సిలర్లకు, కార్పొరేటర్లకు గౌరవ వేతనం పెంచుతామని మేనిఫెస్టోలో పొందుపరిచి స్పష్టమైన హామీ ఇచ్చినందుకు ఎన్డీయే కూటమి అభ్యర్థులను గెలిపించడానికి రాజకీయాలకతీతంగా రాష్ట్రంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు కృషి చేయాలని రాజేంద్రప్రసాద్ పిలుపునిచ్చారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఓడిపోతేనే గ్రామ పంచాయతీలకు, మండల పరిషత్లకు, జిల్లా పరిషత్లకు, మున్సిపాలిటీలకు, కార్పొరేషన్లకు మనుగడ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాప్తాడు టీడీపీలో మరింత జోరందుకున్న వలసలు

- ఎన్నికల చివరి రోజుల్లో కూడా ఆగని వలసలు
- ఇది వైసీపీ ఓటమికి సంకేతమన్న పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్

రాప్తాడు (చైతన్యరథం): రాప్తాడు నియోజకవర్గంలో ఎన్నికల వేళ కూడా వైసీపీ నుంచి టీడీపీలోకి వలసలు ఆగడం లేదు. గురువారం రోజు 85కుటుంబాల వారు వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. అనంతపురం క్యాంప్ కార్యాలయంలో పరిటాల సునీత సమక్షంలో చెన్నేకొత్తపల్లి మండలం యర్రంపల్లి, నరసింగరాయునిపల్లి, చిన్నమొగలయిపల్లి, న్యామద్దల గ్రామాలనుంచి 30కుటుంబాల వారు పార్టీలో చేరారు. పరిటాల శ్రీరామ్ సమక్షంలో కనగానపల్లి మండలం దాదులూరు, ఆత్మకూరు మండలం, గొరిదిండ్ల, వి.డి.తండా, సిద్దరాంపురం, బి.యాలేరు, తలుపూరు గ్రామాల నుంచి 45కుటుంబాలవారు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అలాగే పరిటాల సిద్దార్థ సమక్షంలో అనంతపురం రూరల్ మండలం, సిండికేట్ నగర్, కొడిమి గ్రామాల నుంచి 10కుటుంబాలవారు పార్టీ చేరారు. వీరందరికీ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఎన్నికల చివరి రోజుల్లో కూడా వైసీపీ నుంచి టీడీపీలోకి వలసలు ఆగడం లేదన్నారు. ఇది వైసీపీ ఓటమికి సంకేతమన్నారు. ఇంకా ఎవరైనా వైసీపీ నాయకులు పార్టీలోకి రావాలనుకుంటే రావచ్చున్నారు. ఇక మీరు ఎవరికీ భయపడాల్సిన పని లేదన్నారు. మీకు పరిటాల కుటుంబం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు...



## మాలకొండయ్యకు మద్దతు పలికిన స్వతంత్ర అభ్యర్థి

- పోటీనుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటన



చీరాల (చైతన్యరథం): వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా చీరాలలో ఎం.ఎం కొండయ్య ప్రచారం విస్తృతం చేశారు. ప్రజలతో మమేకం అవుతూ ప్రజల కష్టాలను అడిగి తెలుసు కుంటున్నారు. ప్రజల్లో కొండయ్యకు రోజు రోజుకు ఆదరణ పెరగడంతో నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న ప్రగడ కోటయ్య మనమడు పోలిశెట్టి శ్రీనివాసరావు పోటి నుంచి తప్పుకుని కొండయ్యకు మద్దతు ప్రకటించారు. తెలుగుదేశం పార్టీలో చేరి మద్దులూరు మాలకొండయ్య విజయానికి తన వంతు కృషి చేస్తానని మంచి వ్యక్తి అయిన మద్దులూరు మాలకొండయ్యకి తన సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నానని పోలిశెట్టి శ్రీనివాసరావు తెలిపారు.

## గన్నవరం నియోజకవర్గంలో ముగిసిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

- ఏడురోజుల్లో 1,720 ఓట్లకుగాను 1,580 వినియోగం



గన్నవరం (చైతన్యరథం): భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు గన్నవరం నియోజకవర్గం ఎన్నికలకు సంబంధించి ఫెసిలిటేషన్ సెంటర్ అయిన గన్నవరం రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో గురువారం మిగిలిన 162 మందికి సంబంధించిన పోస్టల్ బ్యాలెట్ల ఓట్ల వినియోగంలో 40 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. అత్యంత కట్టుదిట్టమైన భద్రత మధ్య గన్నవరం నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ ఆధ్వర్యంలో పోలింగ్ ప్రశాంతంగా పారదర్శకంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఈ పోలింగ్ ను వివిధ రాజకీయ పార్టీల ఎన్నికల ఏజెంట్లు పరిశీలించారు. రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా తరఫున ఎన్నికల ఏజెంట్‌గా అక్క వెంకట గోపాలకృష్ణారావు, తెలుగుదేశం పార్టీ తరఫున ఎన్నికల ఏజెంటు గూడవల్లి నరసింహారావు, స్వతంత్ర అభ్యర్థి పొట్లూరి శ్రీదేవి తరఫున ఎన్నికల ఏజెంట్ బొప్పన హరికృష్ణ తదితరులు పరిశీలించారు. ఈ పోస్టల్ బ్యాలెట్లకు సంబంధించి ఉంగుటూరు తహసీల్దార్ జె.వి.సుబ్బారావు పర్యవేక్షణలో జరిగింది. పోలింగ్ ముగిసిన అనంతరం రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఈ పోస్టల్ బ్యాలెట్ లను భద్రపరిచారు. మొత్తం 1,702 పోస్టల్ బ్యాలెట్లలో గడిచిన ఏడురోజుల్లో 1,580 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని, రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఒక పోలింగ్ స్టేషన్ లో టిడిపి తరఫున తంగిరాల శ్రీనివాస్, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా తరఫున తుమ్మల ఉదయ్ తదితరులు పోలింగ్ ఏజెంట్లుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ కె.షఫి కుమార్, జి.శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## ఓటు అడిగే అర్హత లోకేష్ మాత్రమే ఉంది

- మంగళగిరిలో పాతర్ల రమేష్ ఎన్నికల ప్రచారం



మంగళగిరి (చైతన్యరథం): నియోజకవర్గంలో ఓటు అడిగే అర్హత ఒక్క లోకేష్ కు మాత్రమే ఉందని టీడీపీ రాష్ట్ర అధికారప్రతినిధి పాతర్ల రమేష్ వ్యాఖ్యానించారు. గురువారం మంగళగిరిలోని ఏపీఎస్పీ బెటాలియన్ ప్రాంతంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి టీడీపీ సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థులకు ఓటు వేయాలని కోరారు. అనంతరం పాతర్ల రమేష్ మాట్లాడుతూ... గత ఎన్నికల్లో లోకేష్ ఇక్కడ ఓటమి చెందినప్పటికి... పట్టుదలతో మరోసారి ఎన్నికల్లో పోటీ చేయబోతున్నారని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి బాగోగులు కోసం కృషి చేస్తున్నారని అన్నారు. గెలిచిన అభ్యర్థులు ప్రజా సమ్యలను గాలికొదిలిస్తే... లోకేష్ మాత్రం నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని అన్నారు.

లోకేష్ అధికారంలోకి వస్తే రాజధాని అమరావతి పనులతో పాటు స్థానికంగా ఐటీ సంస్థలు నెలకొల్పేందుకు చొరవ తీసుకుంటారని అన్నారు. ఐదేళ్ల జగన్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు అనేక ఇక్కట్లపాలయ్యారని, దోచుకోవడం దాచుకోవడమే లక్ష్యంగా వైసీపీ పాలన సాగుతోందన్నారు. ప్రశ్నించిన వారిపై దాడులకు పాల్పడుతూ అరాచకం సృష్టిస్తున్న వైసీపీకి తగిన బుద్ధి చెప్పాలని, రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు నడపడం ఒక్క చంద్రబాబుతోనే సాధ్యమని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థులకు ఓటు వేయాలని పాతర్ల రమేష్ ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు పాల్గొన్నారు.

## జగన్ మెడకు ఉరితాడు కాబోతున్న ఏపీ ల్యాండ్ టైటిలింగ్ చట్టం

- టీడీపీ నేత మొహమ్మద్ నసీర్



గుంటూరు (చైతన్యరథం): జగన్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఏపీ ల్యాండ్ టైటిలింగ్ చట్టం జనం మెడకు ఉరితాడు లాంటిదని, అదే చట్టం జగన్ మెడకు ఉరితాడు కాబోతుందని టీడీపీ నేత మొహమ్మద్ నసీర్ అహ్మద్ వ్యాఖ్యానించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం 11, 14వ డివిజన్‌లోని ఆనందపేట, సంగడిగుంటలో ఆయన ఇంటింటి ప్రచారం చేపట్టారు. స్థానికుల చెప్పిన సమస్యలను సానుకూలంగా వింటూ కూటమి మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా నసీర్ మాట్లాడుతూ... జగన్ తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ చట్టం ద్వారా ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండా పోతుందన్నారు. ల్యాండ్ టైటిలింగ్ చట్టంపై కోర్టులకు కూడా వెళ్లే అవకాశం లేకుండా అత్యంత ప్రమాదకరంగా తయారు చేశారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటే ఈ చట్టాన్ని రద్దు చేయడం జరుగుతోందని నసీర్ తెలిపారు. గుంటూరు తూర్పు నియోజకవర్గాన్ని వైసీపీ ఎమ్మెల్యే ముస్తఫా తన కుటుంబ సభ్యులతో కలిసి గుట్కా, గంజాయికి కేరాఫ్ అడ్రస్ గా మార్చేశారని అన్నారు. నియోజకవర్గంలో గడిచిన ఐదేళ్లలో ఒక్క అభివృద్ధి కార్యక్రమం ముస్తఫా చేపట్టలేదని అన్నారు. సంక్షేమం అభివృద్ధి సమానంగా జరగాలంటే వచ్చే ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అధికారంలోకి రావాలని అన్నారు. మే 13వ తేదిన జరిగే ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని నసీర్ కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## తాళ్ళరేవు మండలంలో దాట్ల సుబ్బరాజుఎన్నికల ప్రచారం

ముమ్మిడివరం (చైతన్యరథం): నియోజకవర్గ పరిధిలోని తాళ్ళరేవు మండలం పెద్ద బొడ్డు వెంకటాయ పాలెం,చిన్న బొడ్డు వెంకటాయ పాలెం గ్రామంలో గురువారం టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి దాట్ల సుబ్బరాజు తన ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి సుబ్బరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం ఆలోచించి అన్ని వర్గాల వారిని ఆదుకునేలా మేనిఫెస్టో రూపొందించడం జరిగిందన్నారు. సూపర్ సిక్స్ పథకాలు పేదల పాలిట వరాలు అని రైతులకు,మహిళలకు,యువతకు మేనిఫెస్టోలో పూర్తి ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి సుబ్బరాజు ఇంటింటా తిరిగి రాబోయే కూటమి ప్రభుత్వం చేపట్టనున్న సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించారు. ముమ్మిడివరం నియోజకవర్గం అభివృద్ధికి వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటును అభ్యర్థించారు.



## గనిగుంటలో ఇంటూరి ఎన్నికల ప్రచారం



కందుకూరు (చైతన్యరథం): మున్సిపాలిటీ పరిధిలోని గనిగుంట గ్రామం లో ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వర రావు పాల్గొన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం బాగుంటుంది. కానీ జగన్ పాలనలో మున్సిపాలిటీ, పంచాయతీలను పట్టించు కోలేదు. రాష్ట్రం నిధులు ఇవ్వక పోగా... కేంద్రం నుంచి వచ్చిన డబ్బులను దారి మళ్లించారు. రాబోయే టీడీపీ, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వంలో స్థానిక సంస్థలకు దండిగా నిధులు ఇచ్చి, అభివృద్ధి చేపడతాం. మీరందరూ ఓట్లు వేసి నన్ను, ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని మంచి మెజారిటీతో గెలిపించమని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గుళ్ళా వెంకటకృష్ణారావు, దామచర్ల శ్రీనివాసులు, కొండమూరి సురేష్, బత్తిన కోటేశ్వరరావు, వడ్డివల్లి నరసింహారావు, కొండమూరి చెంచయ్య, ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల కోసం చింతమనేని ప్రభాకర్ ఎంతో కష్టపడ్డాడు

- ప్రభాకర్ ను బ్రహ్మాండమైన మెజారిటీతో గెలిపించి అసెంబ్లీ టైగర్ గా పంపించాలి
- టీడీపీ, నేత మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరావు



దెందులూరు (చైతన్యరథం): రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరావు అన్నారు. గురువారం నాడు పశ్చిమగోదావరి జిల్లా దెందులూరు నియోజకవర్గం వంగూరులో జరిగిన ఎన్నికల ప్రచారంలో బీజేపీ, జనసేన బలపరచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి చింతమనేని ప్రభాకర్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... త్వరలోనే రాక్షస పాలన నుంచి ప్రజలకు విముక్తి లభించనుందని ఎన్డీయే కూటమి ఆధ్వర్యంలో రామరాజ్యం ప్రజలకు చేరువకానుందని అన్నారు. స్థానికంగా ఉన్న ఎమ్మెల్యే పిచ్చోడు, రాష్ట్రంలో ఉన్న పిచ్చోడు ఇద్దరూ ఇంటికి పోయే సమయం దగ్గర పడిందన్నారు. వైసీపీ పాలన అంతా అవినీతిమయమైందన్నారు. ఇసుక, మట్టి, మద్యం మాటున లక్షల కోట్లు దోచుకున్నారని ధ్వజమెత్తారు. అన్ని వ్యవస్థలను జగన్ భ్రష్టు పట్టించాడన్నారు. పన్నుపోటు, అధిక ధరలు, నిరుద్యోగం, కార్పొరేషన్ల నిర్వీర్యం, విద్యుత్‌చార్జీలు పెంపు, నిత్యావసరాల ధరల పెంపు, పోలవరాన్ని పూర్తి చేయకపోవడం, మూడు రాజధానుల పేరుతో నాటకాలు, పేదవారికి పట్టెడన్నం పెట్టే అన్న క్యాంటీన్లు మూసివేయడం వంటి అరాచక చర్యలతో జగన్మోహన్ రెడ్డి చీకటి పాలనను సాగించాడన్నారు. ముఖ్యంగా ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ గురించి ప్రభుత్వ మోసపూరిత కుట్రను ప్రజలకు అర్థమయ్యేలా వివరించారు. సైకిల్ గుర్తుపై ఓటువేసి చింతమనేనిని ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు.

# కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం తథ్యం

- విశ్వాసం వ్యక్తం చేసిన వంగవీటి రాధాకృష్ణ



జగ్గయ్యపేట (చైతన్యరథం) : వచ్చే ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని వంగవీటి రాధాకృష్ణ విశ్వాసం వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ తాతయ్యకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికార పార్టీకి చెందిన పలువురు టీడీపీలో చేరారు. వారికి వంగవీటి రాధాకృష్ణ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం రాధాకృష్ణ మాట్లాడుతూ... ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా తెలుగుదేశం, జనసేన, బీపేపీ ప్రజా కూటమి అద్భుతమైన మేనిఫెస్టోను రూపొందించిందని అన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ని జగన్ ప్రభుత్వం తీసుకొచ్చిందని, ఈ చట్టంతో పొలాలు, స్థలాలు, ఇళ్లు, ఆస్తులకు సంబంధించిన హక్కులు ఇకపై ప్రజలకు ఉండవని, హక్కు పత్రాలను జగన్ రెడ్డి తన దగ్గర పెట్టుకుని ప్రజల చేతికి జిరాక్స్ కాగితాలు మాత్రమే ఇవ్వడం జరుగుతోందన్నారు. అత్యంత ప్రమాధకరమైన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రద్దు చేస్తామని అన్నారు. సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని లూటీ చేశారని, దోచుకోవడమే లక్ష్యంగా సాగుతున్న వైసీపీ పాలనకు చరమగీతం పాడాలని రాధాకృష్ణ కోరారు. వచ్చే ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని రాధాకృష్ణ కోరారు.

శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు అందిస్తామని తెలిపారు. ఆడబిడ్డ నిధి కింద ప్రతి మహిళకు రూ.1500 చొప్పున అందిస్తామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, అదేవిధంగా డ్వాక్రా సంఘాలకు రూ.10లక్షల వరకు సున్నా వడ్డీ అమలు చేస్తామని తెలిపారు. ప్రతి యువకునికి ఉద్యోగం కల్పించే విధంగా బాధ్యత తీసుకుంటామన్నారు. మెగా డీఎస్సీపై తొలిసంతకం చేస్తామని అదే విధంగా ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు నిరుద్యోగులకు కల్పించడమే కూటమి లక్ష్యమన్నారు. నిరుద్యోగులకు ప్రతినెలా రూ.3వేల భృతి ఇస్తామన్నారు. తొలుత పేద వృద్ధుల కోసం ఎన్టీఆర్ పెన్షన్ అమలు చేస్తే చంద్రబాబు రూ.2వేలకు పెంచారన్నారు. కూటమి ప్రభుత్వం రాగానే రూ.4వేల పింఛన్ అందిస్తామన్నారు. ప్రమాదంలో చనిపోయిన కుటుంబాలకు రూ.10లక్షల బీమా, బీసీ కార్పొరేషన్ ద్వారా 50శాతం సబ్సిడీపై రుణాలు టీడీపీ ఘనత అన్నారు. వేలాది మందికి విదేశీ విద్య అవకాశం కల్పించినది చంద్రబాబు అన్నారు. వచ్చే ఎన్నికల్లో సైకిల్‌గుర్తుకు ఓటువేసి వైసీపీకి జగన్మోహన్ రెడ్డికి ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## రోలుపడిలో కొలికపూడికి ఘన స్వాగతం



తిరువూరు (చైతన్యరథం) : ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కొలికిపూడి శ్రీనివాసరావు కు రోలుపూడి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. పార్టీ శ్రేణులు, మహిళలు పూల వానతో హారతులు ఇచ్చి కేరింతలతో ఆహ్వానించారు. ఎన్నికల ప్రచారం తుది ఘట్టానికి చేరుకోవడంతో కొలికపూడి గ్రామాలను కలియ తిరుగుతూ నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. చంద్రబాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ, సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటికి వివరిస్తూ ప్రచారం కొనసాగిస్తున్నారు. మాజీ సర్పంచ్ కిలారు రమేష్, మాజీ జడ్పిటిసి కిలారు విజయ బిందు ఆధ్వర్యంలో గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా జగన్ రెడ్డి అధికార పగ్గాలు చేపట్టినప్పటి నుంచి రాష్ట్ర అభివృద్ధి కుంటు పడిందన్నారు. చంద్రబాబు హయాంలో దేశంలోనే అగ్రగామి నిలిచిన రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం లో జగన్మోహన్ రెడ్డి పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. జగన్ రెడ్డి అసమర్ధ పాలన వల్ల రాష్ట్ర నుంచి కంపెనీలు వెళ్లిపోయాయని, యువత ఉద్యోగాలు లేక పక్క రాష్ట్రాలకు వలస పోతున్నారని కొలికపూడి విమర్శించారు. ప్రస్తుతం అప్పుల ఊబిలో కూరుకుపోయిన రాష్ట్రాన్ని తిరిగి ప్రగతి పథంలో నడిపించాలంటే చంద్రబాబు నాయుడు లాంటి పాలనాదక్షుడు, సంపద సృష్టికర్త రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా అవసరమని ప్రజలకు తెలిపారు.భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధించాలంటే ఓటర్లు విచక్షణతో ఆలోచించి, ఎన్డీఏ కూటమి అభ్యర్థులు కొలికపూడి శ్రీనివాసరావు, కేశినేని శివనాథ్ (చిన్ని) వంటి సమర్థులైన నాయకులను ప్రజలు ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేశారు. కొలికపూడి ప్రచారంలో యువతి యువకులు, మహిళలు ఉత్సాహంతో రెచ్చిపోయి ఈలలు, కేకలు, డాన్సులు వేయడం ఓటర్లను విశేషంగా ఆకట్టుకుంది.

# బ్రాహ్మణ సమాజం యావత్తు టీడీపీ కూటమిని గెలిపించాలి

- ఏపీ బ్రాహ్మణ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎంబీ.ఎస్ శర్మ



ఏలూరు (చైతన్యరథం): వైసీపీ పాలనలో రాష్ట్రం అన్ని విధాల నాశనమైందని, అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎంబీ.ఎస్ శర్మ అన్నారు. విద్యార్థి, యువత, మహిళలు, రైతులు, కార్మికులు అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. యువత ఉపాధి, ఉద్యోగావకాశాలు లేకుండా మిగిలారని, వైసీపీ అరాచక పాలనతో ఉపాధి లేక కార్మికులు అవస్థలు పడుతున్నారని అన్నారు. అన్ని వర్గాల ప్రజల బ్రతుకులు ఛిద్రమయ్యాయని, జగన్ ప్రభుత్వంలో ఆర్థిక క్రమశిక్షణ లేకుండా సంపద నష్టం జరిగి పెట్టుబడుల కల్పన చేయకుండా రాష్ట్ర ఆర్థిక విధానం దివాలా తీసింది అని అన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక బ్రాహ్మణ కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేశారని దుయ్యబట్టారు. బ్రాహ్మణ సంక్షేమం హిందూ దేవాలయాలు పరిరక్షణ ధ్యేయంగా ఎన్డీయే కూటమి మ్యానిఫెస్టోలో బ్రాహ్మణ సమాజంలో పేదరికం నిర్మూలించవచ్చని తెలిపారు. గత ఐదేళ్లుగా రాష్ట్రంలో మౌలిక సౌకర్యాలు లోపించాయని పారిశ్రామికీకరణ వెనుకంజ వేసిందని చదువుకున్న యువతకు ఉద్యోగాలు కల్పించలేని విధంగా తయారయిందని, రాజధాని నిర్మాణం రోడ్లు వేయడం పరిశ్రమల స్థాపన జరగాలంటే చంద్రబాబు నాయకత్వం అధికారంలోకి రావాలన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఎన్డీయే కూటమిని గెలిపించాలని శర్మ పిలుపునిచ్చారు.

# బాబును మళ్ళీ రప్పిద్దాం.. మన బతుకులు బాగుచేసుకుందాం

- తెలుగు మహిళా రాష్ట్ర అధికార ప్రతినిధి యార్లగడ్డ సుచిత్ర



విజయవాడ (చైతన్యరథం): వచ్చే ఎన్నికల్లో టీడీపీకి ఓటు వేసి బాబు పాలనను మళ్ళీ రప్పిద్దాం... మన బతుకులు బాగుచేసుకుందామని తెలుగుమహిళా రాష్ట్ర అధికార ప్రతినిధి యార్లగడ్డ సుచిత్ర వ్యాఖ్యానించారు. చంద్రబాబు తిరిగి రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రంలోని పేద, మధ్యతరగతి కుటుంబాలు బాగుపడతాయని, కూటమి మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల ద్వారా రాబోయే రోజుల్లో ప్రతి కుటుంబానికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందించడంతో పాటు... మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, కుటుంబంలో ఎంతమందికి చదువుకునే పిల్లలు ఉంటే వారికి సంవత్సరానికి రూ.15,000 చొప్పున ఆర్థిక సహాయం, నిరుద్యోగ యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనతో పాటు నిరుద్యోగ యువతకు ప్రతి నెల రూ.3,000లు నిరుద్యోగ భృతి అందిచనున్నారని తెలిపారు. రైతన్నలకు ఏడాదికి రూ.20 వేల పెట్టుబడి సాయం, 18 సంవత్సరాల నుండి 50 సంవత్సరాల వయస్సు ఉన్న ప్రతి స్త్రీకి నెలకి రూ.1500 రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందించడం జరుగుతోందన్నారు. సామాజిక పింఛన్లు రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచడంతో పాటు వాలంటీర్ల జీతాలు పదివేలకు పెంచుతామన్నారు. ముస్లిం మహిళలకు షాదీ తోఫా కింద రూ. లక్ష ఆర్థిక సాయం ఇలా పెద్దఎత్తున సంక్షేమంతో పాటు అన్ని ప్రాంతాల అభివృద్ధి చేస్తూ రాష్ట్రాన్ని గాడిలో పెట్టే నాయకుడు చంద్రబాబు మాత్రమేనన్నారు. వచ్చే ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని యార్లగడ్డ సుచిత్ర కోరారు. ఈ సమావేశంలో తెలుగు మహిళలు భూక్య సౌజన్య, యద్లపల్లి నలిని తదితరులు పాల్గొన్నారు.

# ఆర్సీబీ నిలిచింది.. పంజాబ్‌కు బైబై!



92
47

ఐపీఎల్-2024 సీజన్‌లో పంజాబ్ కింగ్స్ కథ ముగిసింది. తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు చేతిలో 60 పరుగుల తేడాతో ఓటమిపాలై టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఈ సీజన్‌లో ఎలిమినేట్ అయిన రెండో జట్టుగా ముంబై ఇండియన్స్‌తో జతకట్టింది. మరోవైపు విజయం సాధించిన ఆర్సీబీ ప్లేఆఫ్స్ ఆశలు సజీవంగా ఉంచుకుంది.

ధర్మశాల వేదికగా జరిగిన ఈ డూ ఆర్ డై మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన బెంగళూరు నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్లకు 241 పరుగులు చేసింది. విరాట్ కోహ్లి (92: 47 బంతుల్లో, 7x4, 6x6) సెంచరీ చేజార్చుకున్నాడు. రజత్ పటిదార్ (55: 23 బంతుల్లో, 3x4, 6x6), కామెరూన్ గ్రీన్ (46: 27 బంతుల్లో, 5x4, 1x6) రాణించారు. పంజాబ్ బౌలర్లలో హర్షల్ పటేల్ మూడు (3/38), అరంగేట్ర ప్లేయర్ విద్వాత్ కవెరప్ప (2/36) రెండు వికెట్లతో ఆకట్టుకున్నారు.

అనంతరం పంజాబ్ కింగ్స్ 20 ఓవర్లలో తొమ్మిది వికెట్లు కోల్పోయి 181 పరుగులకు ఆలౌటైంది. రొసో (61: 27 బంతుల్లో, 9x4, 3x6) టాప్ స్కోరర్. ఆర్సీబీ బౌలర్లలో సిరాజ్ (3/43) మూడు వికెట్లు, స్వప్నిల్ సింగ్ (2/28), ఫెర్గూసన్ (2/29), కర్ణ్ శర్మ (2/36) తలో రెండు వికెట్లు తీశారు. అయితే భారీ ఛేదనకు దిగిన పంజాబ్‌కు ఆదిలోనే షాక్ తగిలింది. ప్రభ్‌సిమ్రాన్ సింగ్ (6: 4 బంతుల్లో, 1x6)ను స్వప్నిల్ తొలి ఓవర్‌లోనే పెవిలియన్‌కు చేర్చాడు.

కానీ వన్‌డౌన్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన రొసో ఇన్నింగ్స్ స్వరూపం మార్చాడు. బెయిర్‌స్టో (27: 16 బంతుల్లో, 4x4, 1x6)తో కలిసి స్కోరుబోర్డు పరుగులు పెట్టించాడు. 4.1 ఓవర్లలో 50 స్కోరు మార్క్‌ను అందుకున్న పంజాబ్ పవర్‌ప్లేలో 75 పరుగులు సాధించింది. ఆరో ఓవర్‌లో బెయిర్‌స్టో ఔటైనప్పటికీ రొసో బౌండరీల మోత మోగించాడు. ఈ క్రమంలో 21 బంతుల్లో అర్ధశతకం బాదాడు. అయితే ప్రమాదకరంగా మారుతున్న రొసోను కర్ణ్ శర్మ ఔట్ చేశాడు.

10 ఓవర్లకు పంజాబ్ 114/3తో ఛేదనలో గట్టి పోటీనిచ్చింది. కానీ ఆ తర్వాత ఆర్సీబీ బౌలర్లు క్రమం తప్పకుండా వికెట్లు తీస్తూ పంజాబ్‌పై ఒత్తిడి పెంచారు. 125/3తో ఉన్న పంజాబ్ 56 పరుగుల వ్యవధిలోనే చివరి ఏడు వికెట్లు కోల్పోయింది. శశాంక్ సింగ్ (37: 19 బంతుల్లో, 4x4, 2x6), సామ్ కరన్ (22: 16 బంతుల్లో, 2x4) పరుగులు చేశారు.

**వరుణుడి రాకతో అంతరాయం**

అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఆర్సీబీకి కూడా శుభారంభం లభించలేదు. డుప్లెసిస్ (9: 7 బంతుల్లో, 2x4), విల్ జాక్స్ (12:7 బంతుల్లో, 1x4, 1x6) నిరాశపరిచారు. కానీ ఈ దశలో బ్యాటింగ్‌కు వచ్చిన రజత్ పటిదార్‌తో కలిసి కోహ్లి ఇన్నింగ్స్ చక్కదిద్దాడు. ఆది నుంచే దూకుడుగా ఆడిన పటిదార్ 21 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించాడు. అయితే 10 ఓవర్లకు బెంగళూరు 119/3తో ఉన్నప్పుడు వరుణుడి రాకతో మ్యాచ్‌కు అంతరాయం కలిగింది. కాసేపటికే వర్షం తగ్గుముఖం పట్టడంతో మ్యాచ్‌ను తిరిగి ప్రారంభించారు.

రజత్ పటీదార్ ఔటైన అనంతరం కామెరూన్ గ్రీన్‌తో కలిసి కోహ్లి బౌండరీల మోత మోగించాడు. ఈ క్రమంలో 32 బంతుల్లో అర్ధశతకం సాధించాడు. ఆ తర్వాత కోహ్లి మరింత చెలరేగాడు. సొగసైన బౌండరీలు, కళ్లు చెదిరే సిక్సర్లతో అలరించాడు. అయితే శతకం దిశగా సాగుతున్న కోహ్లి అర్షదీప్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. భారీ షాట్‌కు యత్నించి 92 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద రొసో చేతికి చిక్కాడు. ఆఖర్లో దినేశ్ కార్తీక్ (18: 7 బంతుల్లో, 1x4, 1x6) బ్యాటు ఝుళిపించాడు. ఆర్సీబీ ఆఖరి అయిదు ఓవర్లలో 77 పరుగులు చేసింది. అయితే చివరి ఓవర్ వేసిన హర్షల్ పటేల్ కేవలం మూడు పరుగులే ఇచ్చి మూడు వికెట్లు పడగొట్టాడు.







## 'మహేంద్రగిరి వారాహి'లో బ్రహ్మానందం!

రాజశ్యామల బ్యానర్‌పై తెరకెక్కుతున్న ప్రొడక్షన్ నెంబరు- 2 చిత్రం 'మహేంద్రగిరి వారాహి'. ఈ చిత్ర గ్లిమ్స్ ను ఇటీవల ప్రముఖ దర్శకుడు క్రిష్ విడుదల చేశారు. అలాగే గ్లిమ్స్ ఆసక్తికరంగా ఉందని తన ట్విట్టర్ ఖాతాలో టాలెంటెడ్ యాక్టర్ విశ్వక్ సేన్ పోస్ట్ చేశారు. గ్లిమ్స్ కు విశేష స్పందన లభించింది.

లేటెస్ట్ గా మహేంద్రగిరి వారాహి సినిమాలో విలక్షణ నటుడు, హాస్య బ్రహ్మ బ్రహ్మానందం నటిస్తున్నట్లు చిత్ర దర్శకుడు సంతోష్ జాగర్లపూడి, నిర్మాత కాలిపు మధు వెల్లడించారు. మహేంద్రగిరి వారాహి స్క్రిప్ట్ అద్భుతంగా నచ్చి బ్రహ్మానందం ఈ సినిమా చేయబోతున్నారని, త్వర లో మొదలుకాబోయే షెడ్యూల్‌లో బ్రహ్మానందం పాల్గొనబోతున్నారని చిత్ర దర్శకులు సంతోష్ జాగర్లపూడి తెలిపారు.

మహేంద్రగిరిలో కొలువుదీరిన వారాహి అమ్మవారి ఆలయం చుట్టూ తిరిగే కథాంశాన్ని ఆధారంగా చేసుకుని ఈ సినిమాను రూపొందిస్తున్నామని చిత్ర నిర్మాత కాలిపు మధు తెలిపారు. రాజశ్యామల ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ సినిమాకు అనూప్ రూబెన్స్ సంగీతం అందిస్తున్నారు.

## 31న 'భజే వాయు వేగం'

భజే వాయు వేగం నిర్మాతలు తమ సినిమా విడుదల తేదీని నిర్ణయించారు. కార్తికేయ నటించిన ఈ చిత్రం మే 31న థియేటర్లలోకి రానుంది. చిత్ర నిర్మాణ బ్యానర్ UV కాన్సెప్ట్స్ వారి సోషల్ మీడియా పేజీలో పోస్ట్ చేసింది, "చివరి షోడౌన్ కోసం పిచ్ సిద్ధంగా ఉంది. భజే వాయు వేగం మే 31న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. క్రేజీ రైడ్ కోసం సిద్ధంగా ఉండండి.

ప్రశాంత్ రెడ్డి భజే వాయు వేగం చిత్రానికి రచయిత మరియు దర్శకుడు. ఈ చిత్రం యొక్క సహాయక తారాగణంలో ఐశ్వర్య మీనన్, రవిశంకర్, రాహుల్ దయాకిరణ్, శరత్ లోహిత్స్వా, తనికెళ్ల భరణి వంటి నటులు ఉన్నారు. రాధన్ సంగీత దర్శకుడిగా సంతకం చేయగా, ఆర్‌డి రాజశేఖర్ సినిమాటోగ్రాఫర్.

ఏప్రిల్ 20న మేకర్స్ తమ సినిమా అధికారిక టీజర్‌ను ఆవిష్కరించారు. భజే వాయు వేగం ఒక ప్రొఫెషనల్ రేసర్ (కార్తికేయ) యొక్క కథను చెబుతానని హామీ ఇచ్చారు. రాబోయే థ్రిల్లర్-డ్రామాలో ఐశ్వర్యా మీనన్ కూడా నటించింది.

## 'ప్రేమించొద్దు' సెన్సార్ పూర్తి..

శిరిన్ శ్రీరామ్ కేఫ్ బ్యానర్‌పై అనురూప్ రెడ్డి, దేవా మలిశెట్టి, సారిక, మానస ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'ప్రేమించొద్దు'. శిరిన్ శ్రీరామ్ దర్శక నిర్మాణంలో ఈ సినిమా రూపొందుతోంది. బస్తీ నేపథ్యంలో సాగే యూత్‌ఫుల్ ప్రేమ కథాంశమిది. ఈ సినిమా సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుని విడుదలకు సిద్ధమైంది. పాన్ ఇండియా చిత్రంగా 5 భాషల్లో తెరకెక్కిన ఈ చిత్ర తెలుగు వెర్షన్‌ని జూన్ 7న విడుదల చేయబోతున్నట్లుగా మేకర్స్ అధికారికంగా ప్రకటించారు.

ఈ సందర్భంగా చిత్ర దర్శక నిర్మాత శిరిన్ శ్రీరామ్ మాట్లాడుతూ.. యువతలో చాలా మంది నిజమైన ప్రేమకు, ఆకర్షణకు తేడా తెలియకుండా తప్పటడుగులు వేస్తున్నారు. ఇది వారి జీవితాలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతోందనే కోణంలో 'ప్రేమించొద్దు' అనే శీర్షికతో ఈ సినిమాను తెరకెక్కించాం. ఇది పాన్ ఇండియాలో రిలీజ్ అవుతోన్న వాస్తవ సంఘటనల ఆధారంగా తీసిన చిత్రం. అందరికీ కనెక్ట్ అయ్యే కథాంశంతో వస్తోన్న సినిమా కావటంతో సినిమాను జూన్ 7న విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నాం. అలాగే తెలుగులో విడుదల చేసిన తర్వాత తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో రిలీజ్ చేయటానికి ప్లాన్ చేస్తున్నాం. అన్నివర్గాల ప్రేక్షకులను అలరించే కంటెంట్ ఇందులో ఉంటుందని అన్నారు.



## మరోసారి వాయిదా పడ్డ 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి'



టాలీవుడ్ యంగ్ హీరో, మాస్ కా దాస్ విశ్వక్ సేన్ ప్రధాన పాత్రలో, డైరెక్టర్ కృష్ణ చైతన్య దర్శకత్వంలో తెరకెక్కుతున్న యాక్షన్ ఎంటర్టైనర్ గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి. ఈ చిత్రం గతేడాది థియేటర్ల లోకి రావాల్సి ఉండగా, వాయిదా పడింది. మే 17న రిలీజ్ చేస్తున్నట్లు ఇదివరకు ప్రకటించిన సంగతి తెలిసిందే. తాజాగా మరోసారి వాయిదా వేస్తూ మేకర్స్ సరికొత్త ప్రకటన చేశారు. ఈ చిత్రంను మే 31, 2024న వరల్డ్ వైడ్‌గా థియేటర్లలో రిలీజ్ చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఇదే విషయాన్ని వెల్లడించడానికి సరికొత్త పోస్టర్‌ను విడుదల చేసారు. పోస్టర్ ఆడియెన్స్ ను విశేషంగా ఆకట్టుకుంటుంది. ఇప్పటికే ఈ సినిమా నుండి రిలీజైన ప్రచార చిత్రాలకి ప్రేక్షకుల నుండి మంచి రెస్పాన్స్ వచ్చింది. నేహా శెట్టి హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రాన్ని సితార ఎంటర్టైన్మెంట్స్ మరియు ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్ లపై నిర్మిస్తున్నారు. అంజలి కీలక పాత్రలో నటిస్తుండగా, యువన్ శంకర్ రాజా సంగీతాన్ని అందిస్తున్నారు.

చైతన్యరథం

## తెల్లకాగితంపై సంతకం తీసుకొని...

# రేప్ కేస్ పెట్టించారు

### - సందేశ్‌ఖాలీ కేసులో కీలక మలుపు



**కోల్‌కతా:** లోక్‌సభ ఎన్నికల వేళ పశ్చిమ బెంగాల్‌లో సందేశ్‌ఖాలీ ఆందోళనల వ్యవహారం రాజకీయంగా తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఇదంతా భాజపా కుట్రేనని ఇటీవల తృణమూల్ కాంగ్రెస్ సంచలన ఆరోపణలు చేసింది. ఇప్పుడు ఈ వ్యవహారం మరో మలుపు తిరిగింది. తమపై అకృత్యాలకు పాల్పడ్డారంటూ టీఎంసీ నేతలపై ఫిర్యాదు చేసిన ముగ్గురు మహిళల్లో ఒకరు తాజాగా తన ఫిర్యాదును వెనక్కి తీసుకున్నారు. తాను ఎలాంటి వేధింపులకు గురికాలేదని, స్థానిక భాజపా కార్యకర్తలు తనతో బలవంతంగా తెల్ల కాగితంపై సంతకం చేయించారని ఆరోపించారు. "భాజపా మహిళా మోర్చా విభాగానికి చెందిన కొందరు నేతలు, ఇతర కార్యకర్తలు ఆ మధ్య మా ఇంటికి వచ్చారు. పీఎంఏవైలో పేరును చేర్చుతామంటూ తెల్లకాగితంపై నా సంతకం తీసుకున్నారు. ఆ తర్వాత పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్లి టీఎంసీ నేతలపై లైంగిక వేధింపుల ఫిర్యాదు చేయించారు. నేనెప్పుడూ రాత్రివేళ ఆ పార్టీ ఆఫీసుకు వెళ్లలేదు. నాపై ఎలాంటి అకృత్యాలు జరగలేదు" అని ఆ మహిళ పేర్కొన్నారు. తన వల్ల తప్పు జరిగిందని తెలుసుకుని ఇప్పుడు కేసును వెనక్కి తీసుకున్నానని చెప్పారు. ఈ విషయం తెలిసి కొందరు భాజపా నేతలు తనను బెదిరిస్తున్నారని, తనకు రక్షణ కల్పించాలని కోరుతూ పోలీసులకు మరో ఫిర్యాదు చేశారు. ఆ మహిళ ఆరోపణలను భాజపా నాయకులు ఖండిస్తున్నారు. ఇదిలా ఉండగా... సందేశ్‌ఖాలీ ఘటన భాజపా కుట్ర అని ఆరోపించిన టీఎంసీ... ఇటీవల స్టింగ్ ఆపరేషన్‌కు సంబంధించిన వీడియోను సామాజిక మాధ్యమాల్లో విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంలో పశ్చిమ బెంగాల్ అసెంబ్లీలో విపక్ష నేత సువేందు అధికారి ఉన్నట్లు భాజపా మండల శాఖ అధ్యక్షుడు గంగాధర్ వ్యాఖ్యానించడం ఈ వీడియోలో కనిపించింది. షాజహాన్ షేక్ సహా ముగ్గురు తృణమూల్ నేతలపై అత్యాచార ఆరోపణలు చేసేలా స్థానిక మహిళలను ప్రేరేపించాలని సువేందు తనకు సూచించినట్లు అతడు ఆ వీడియోలో చెప్పారు. ఈ నేపథ్యంలో సందేశ్‌ఖాలీ వ్యవహారంపై టీఎంసీ కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించనుంది. వీడియో ఆధారంగా భాజపా నేత సువేందు, ఇతరులపై ఫిర్యాదు చేస్తామని టీఎంసీ వర్గాలు గురువారం వెల్లడించాయి. ఈ మేరకు ఈసీకి లేఖ రాస్తామని తెలిపాయి. అయితే, ఈ వీడియోను భాజపా నేతలు ఖండిస్తున్నారు. అది మార్ఫింగ్ వీడియో అని, కృత్రిమ మేధ (ఏఐ)తో తన స్వరాన్ని రూపొందించి, అందులో పెట్టారని భాజపా మండల శాఖ అధ్యక్షుడు గంగాధర్ ఆరోపించారు. దీనిపై సీబీఐకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## చిరంజీవికి పద్మ విభూషణ్ అవార్డు ప్రధానం



**ఢిల్లీ:** నాలుగు దశాబ్దాల సినీ ప్రస్థానంలో కోట్లాది అభిమానులను సొంతం చేసుకున్న నటుడు మెగాస్టార్ చిరంజీవి. సినీ పరిశ్రమకు ఆయన చేసిన కృషికి గుర్తింపుగా దేశంలో రెండో అత్యున్నతమైన పద్మ విభూషణ్ పురస్కారాన్ని కేంద్రం ప్రకటించిన విషయం తెలిసిందే. గురువారం రాష్ట్రపతి భవన్‌లో జరిగిన పద్మ అవార్డుల ప్రదానోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా చిరంజీవి పద్మవిభూషణ్ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమానికి రామ్‌చరణ్, ఉపాసనతో పాటు కుటుంబ సభ్యులు హాజరయ్యారు. గతంలో కేంద్ర ప్రభుత్వం ఆయన్ను పద్మభూషణ్ అవార్డుతో సత్కరించిన సంగతి తెలిసిందే. భారత గణతంత్ర దినోత్సవం వేళ దేశంలోని పలు రంగాలకు చెందిన ప్రముఖులకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 'పద్మ' అవార్డుల ప్రదానోత్సవం రెండో విడత కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో చిరంజీవితో పాటు ప్రఖ్యాత నృత్య కారిణి, సీనియర్ నటీమణి వైజయంతిమాల బాలి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా పద్మ విభూషణ్ పురస్కారం అందుకోగా... సుప్రీం కోర్టు తొలి మహిళా జడ్జి దివంగత ఎం.ఫాతిమా బీవీ, హొర్ముస్జీ ఎన్. కామా పద్మభూషణ్ అవార్డులను అందుకున్నారు. ఈ ఏడాది మొత్తం 188 'పద్మ' పురస్కారాలను ప్రకటించగా... వీటిలో 5 పద్మవిభూషణ్, 17 పద్మభూషణ్, 110 పద్మశ్రీ పురస్కారాలు ఉన్నాయి.

ఏప్రిల్ 28న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడుతో పాటు సగం మందికి పురస్కారాలు ప్రదానం చేసిన రాష్ట్రపతి... మిగతా వారికి గురువారం సాయంత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప రాష్ట్రపతి జగ్దీప్ ధన్‌ఖడ్, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్‌తో పాటు పలువురు ప్రముఖులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కేజ్రీవాల్‌పై మొదటి ఛార్జ్‌షీట్ దాఖలు చేయనున్న ఈడీ



**ఢిల్లీ:** ఢిల్లీ మద్యం పాలసీకి సంబంధించి మనీలాండరింగ్ కేసులో అరెస్టై తీహార్ జైల్లో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ పై ఛార్జ్‌షీట్ దాఖలు చేసేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు సిద్ధమయ్యారు. ఈ మేరకు కేజ్రీవాల్‌పై తొలి ఛార్జ్‌షీట్ రూపొందిస్తున్నట్లు సంబంధిత వర్గాలు గురువారం వెల్లడించాయి. ఈ కేసులో కేజ్రీవాల్‌ను తొలిసారి నిందితుడిగా పేర్కొననున్నట్లు తెలిపాయి. ఈ కుంభకోణంలో కేజ్రీ 'కీలక సూత్రధారు'గా పేర్కొంటూ రూపొందించిన ఛార్జ్‌షీట్‌ను ఈడీ అధికారులు శుక్రవారం కోర్టులో సమర్పించనున్నట్లు సదరు వర్గాలు వెల్లడించాయి.

మరోవైపు ఈ కేసులో సీఎం అరవింద్ కేజ్రీవాల్ దాఖలు చేసిన మధ్యంతర బెయిల్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు శుక్రవారం తీర్పు వెలువరించనుంది. లోక్‌సభ ఎన్నికల్లో ప్రచారం చేసేందుకు వీలుగా ఢిల్లీ సీఎం మధ్యంతర బెయిల్‌ను కోరారు. దీనిపై మే 7న విచారణ జరిపిన జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనం కేజ్రీవాల్ మధ్యంతర బెయిల్‌పై తీర్పును రిజర్వ్ చేసింది. ఆయన తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ, ఈడీ తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్‌వీ రాజు వాదనలు వినిపించారు. ఇరువర్గాల వాదనలు విన్న కోర్టు తీర్పును రిజర్వ్‌లో పెట్టింది. ఇక సుప్రీం తీర్పురోజే కేజ్రీవాల్‌పై ఈడీ తొలి ఛార్జ్‌షీట్ దాఖలు చేసేందుకు సిద్ధమవడం గమనార్హం. కాగా, ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరవింద్ కేజ్రీవాల్‌ను ఈడీ అధికారులు ఈ ఏడాది మార్చి 21న అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయన తీహార్ జైల్లో ఉన్నారు.

## బాణాసంచా ఫ్యాక్టరీలో పేలుడు....

### - ఏడుగురు కార్మికులు మృతి

**శివకాశీ:** విరుదునగర్ జిల్లా శివకాశీ సమీపంలోని చెంగమాలపట్టిలో బాణాసంచా ఫ్యాక్టరీలో పేలుడు చోటు చేసుకున్నది. ఈ ఘటనలో ఏడుగురు మృతి చెందారు. మృతుల్లో ఐదుగురు మహిళలు ఉన్నారు. ప్రమాదంలో పది మంది వరకు గాయపడ్డారు. బాణాసంచా ఫ్యాక్టరీ పేలుడులో గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. బాణాసంచా ఫ్యాక్టరీలో పేలుడు సంభవించడంతో ఏడు గదులు ధ్వంసమయ్యాయి.అయితే, ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు. అగ్నిమాపక సిబ్బంది గదుల్లో చిక్కుకుపోయిన వారిని కాపాడేందుకు ప్రయత్నిస్తున్నారు. అయితే, ఇటీవల చెంగమలపట్టిలోని బాణాసంచా కర్మాగారంలో తరచూ అగ్ని ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. దాంతో అందులో చిక్కుకుపోయిన కార్మికులను రక్షించడం అగ్నిమాపక శాఖ, పోలీసులకు సవాల్‌గా మారుతున్నది. ప్రమాదం ఘటనపై శివకాశి ఈస్ట్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కాంగ్రెస్ మేనిపెస్టోపై బీజేపీ అసత్య ప్రచారాలు: ప్రియాంకా గాంధీ




**రాయ్‌బరేలీ:** తమ పార్టీ మేనిపెస్టోపై భాజపా అసత్య ప్రచారాలు చేస్తోందని కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ప్రియాంకా గాంధీ ఆరోపించారు. ఈ క్రమంలో ప్రధానమంత్రి కూడా పదవీ గౌరవాన్ని మరిచిపోయి మాట్లాడుతున్నారని అన్నారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని రాయ్‌బరేలీ నుంచి పోటీ చేస్తున్న రాహుల్‌కు మద్దతుగా అక్కడ ప్రచారం నిర్వహించిన ప్రియాంక... వాస్తవ సమస్యల నుంచి ప్రజల దృష్టి మరలించేందుకు భాజపా నేతలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని విమర్శించారు. "ఎన్నికల సమయంలో పెట్టే టీవీ చర్చల్లో పాల్గొనే భాజపా నేతలు వాస్తవ సమస్యలను పక్కనపెట్టి మతపరమైన అంశాలను లేవనెత్తుతారు. మీ సంపదను కాంగ్రెస్ లాక్కుంటుందని చెబుతారు. ఎక్స్‌-రే మిషిన్లను తీసుకువచ్చి తనిఖీలు చేస్తారని, మీ నగదును తీసుకుపోతారని ప్రచారం చేస్తున్నారు. అత్యున్నత పదవిలో ఉన్న ప్రధాని మోదీ కూడా అదేవిధంగా వ్యవహరిస్తున్నారు. మనసుకి ఏది తోస్తే అది మాట్లాడుతున్నారు. అసలు ప్రశ్నలు లేవనెత్తనీయరు. ఎందుకంటే, గత పదేళ్లలో మోదీ ప్రభుత్వం చేసింది ఏమీ లేదు' అని ప్రియాంకాగాంధీ ఆరోపించారు. ఏటా 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని, నల్లధనం వెనక్కి తెస్తామని, అందులోనుంచి ప్రజల ఖాతాల్లో రూ.15 లక్షల చొప్పున వేస్తామని చెప్పిన మాటలు ఏమయ్యాయని ప్రశ్నించారు. 'పేద ప్రజల కోసం ఏ ఒక్క పథకమూ లేదని... అన్ని విధానాలు బిలియనీర్ల కోసమే కేంద్రప్రభుత్వం రూపొందిస్తోందని ప్రియాంకాగాంధీ ఆరోపించారు. విపక్షాల కూటమి 'ఇండియా' అధికారంలోకి వస్తే రైతు రుణాల మాఫీ కోసం ఓ కమిషన్‌ను ఏర్పాటుచేస్తామన్నారు. అంతేకాకుండా వ్యవసాయ ఉత్పత్తులను జీఎస్టీ నుంచి మినహాయిస్తామని అన్నారు.

## కోటాలో మరో విద్యార్థి అదృశ్యం




**కోటా:** విద్యార్థుల వరుస ఆత్మహత్యలతో వార్తల్లో నిలుస్తోన్న రాజస్థాన్ లోని కోటాలో మరో ఘటన చోటుచేసుకుంది. పోటీ పరీక్షలకు సిద్ధం అవుతోన్న ఓ విద్యార్థి అదృశ్యమయ్యాడు. దానికి ముందు పంపిన సందేశంతో అతడి తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం... ఆ విద్యార్థి పేరు రాజేంద్ర మీనా. అతడిది రాజస్థాన్‌లోని బమన్‌వాస్ ప్రాంతం. రాజేంద్ర నుంచి వచ్చిన సందేశం ఆధారంగా అతడి తండ్రి జగ్‌దీశ్ మీనా పోలీసులకు ఫిర్యాదు చేశారు. "నేను ఇంటికి రాను... వెళ్లిపోతున్నాను. 'పైచదువులు చదవాలని లేదు. నావద్ద రూ.8వేలు ఉన్నాయి. ఐదు సంవత్సరాల వరకు తిరిగిరాను. నా ఫోన్ అమ్మేస్తాను. నేను ఎలాంటి తప్పుడు నిర్ణయాలు తీసుకోను. నా గురించి బాధపడొద్దని అమ్మకు చెప్పండి. నా దగ్గర మీ అందరి ఫోన్ నంబర్లు ఉన్నాయి. ఏడాదికి ఒకసారి తప్పకుండా ఫోన్ చేస్తాను" అని తన ఫోన్ నుంచి కుటుంబానికి మెసేజ్ చేశాడు. మే ఆరు నుంచి అతడు కనిపించడం లేదని, ఆరోజు మధ్యాహ్నం తన హాస్టల్ వదిలివెళ్లిపోయాడని జగ్‌దీశ్ తెలిపారు. ప్రస్తుతం ఆ విద్యార్థి కోసం గాలిస్తున్నారు. అతడు నీట్ కోచింగ్ కోసం కోటా వచ్చాడని పోలీసులు తెలిపారు. గత ఆదివారం దేశవ్యాప్తంగా ఆ ప్రవేశ పరీక్ష జరిగిన సంగతి తెలిసిందే. వివిధ పోటీ పరీక్షల కోచింగ్ సెంటర్లకు ప్రసిద్ధి చెందిన 'కోటా'లో.. ఇతర రాష్ట్రాల నుంచి ఎంతో మంది విద్యార్థులు వచ్చి శిక్షణ పొందుతారు. గత కొంతకాలంగా ఇక్కడ విద్యార్థుల వరుస ఆత్మహత్యలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. ఈ క్రమంలోనే కేంద్రం ఇటీవల పలు మార్గదర్శకాలు జారీ చేసింది. విద్యార్థులపై ఒత్తిడి తగ్గించేలా శిక్షణ ఇవ్వాలని సూచించింది. అటు విద్యార్థుల మరణాలను నియంత్రించేందుకు భవనాల చుట్టూ ఇనుప వలలు, గదుల లోపల స్ప్రింగ్ ఫ్యాన్లను అమర్చినా... ఈ తరహా ఘటనలు ఆగకపోవడం ఆందోళన రేకెత్తిస్తోంది.


బాబు ష్యూరిటీ...
భవిష్యత్తుకు గ్యారెంటీ
యువగళం పథకం
JOBS
5 ఏళ్లలో 20 లక్షల
ఉద్యోగాలు
ఉద్యోగం వచ్చే వరకు నెలకు
రూ.3,000 భృతి
#APWantsBabuBack